ఆంధ్రసచిత్ర
వార
పత్రిక



28-8-70
40 పై


మెత్తని మృదువైన లేప్రాయపు
ముఖవర్చస్సును ఇస్తుంది
పాండ్స్ వానిషింగ్ క్రీమ్
ఆశ్చర్యమా ? పాండ్స్ వానిషింగ్ క్రీమ్‌లో వుండే ప్రత్యేక హ్యూమెక్టెంట్ వల్ల మీ చర్మానికి సహజంగా వుండే తేమను వుంచడమేగాక దుమ్ము వాతావరణము నుండికూడ రక్షిస్తుంది. సమంగా మ్యాట్ ఫినిష్‌కు పాండ్స్ వానిషింగ్ క్రీమ్ ఒకటీ ప్రత్యేకంగా వాడవచ్చు లేక గంటలకొద్దీ మీ సింగారం చెక్కు చెదరకుండా పునాది పౌడర్‌గా కూడా వుపయోగించవచ్చు.
4 సైజులలో లభ్యమయ్యే వానిషింగ్ క్రీమ్ ఇదొక్కటే—
ఎకానమీ—లార్జి—మీడియమ్—స్మాల్
POND'S
VANISHING CREAM
GREASELESS FOUNDATION
పాండ్స్ వానిషింగ్ క్రీమ్ – విశిష్టమైన పౌడర్ పునాది

NAS 479



మర్ఫీ
మినీబాయ్ ట్రాన్సిస్టర్లు
...లండన్‌కు
ప్రయాణమైనాయి
మా ఇంగ్లీషు అభిమానులు గూడా
మా ప్రేమకులోనైయారు.
అద్భుతం!
FOR EXPORT

ఉత్తరాలు

క థ లు

ఈవారం ఆంధ్రపత్రికలో ప్రచురించిన కథలలో మాకు నచ్చినది 'నలుపు—తెలుపు' కథ. అందులో మన దేశపు లోటుపాట్లను, ప్రస్తుత పరిస్థితులను, దాన్ని రూపుమాపే విధానాలను చక్కగా సమకూర్చారు. ఇలాంటి విజ్ఞానదాయక కథలు, విజ్ఞానదాయకమైన రచనలు కోకొల్లలుగా వెలువడితే, వస్తే మన దేశం బాగుపడుతుందని ఆశిస్తున్నాము.

శ్రీమతి నిమ్మ, జి. వి. సరళాదేవి [పుత్తూరు]

దీపావళి కథల పోటీ

కాలానుసరించి మనమూ మారాలి మరి! అవి మారోవారు నిరూపిస్తున్నారు మీరు మీ 1970దీపావళి కథల పోటీ నిర్వహిస్తున్న తీరు చూస్తుంటే. ఏ మాట కా మాటే చెప్పుకోవాలి. ఇది [మన] లాటరీ యుగం అనే చెప్పుకోవాలి. కథల పోటీలో కూడా మీరు యుగ ధర్మాన్ని పాటిస్తున్నందుకు పాఠకులు, రచయిత[్రు]లు హర్షిస్తారనే ఆశిద్దాం. ఎందువల్లనంటే ఉత్తమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన కథలుగా కొన్ని కథలను పత్రికల వారు నిర్ణయించినప్పటికీ, ఆ నిర్ణయము పాఠకులకు సబబుగా తోచక పోవచ్చు. అందువల్ల ఈ కొత్త రకం పోటీ ఆదర్శవంతంగా స్వీకరించి ఇతరులు కూడా ఆచరణలో పెట్టడం అభిలషణీయమేమో!

రసాల మూర్తి [పూనా]


* ప్రచురణకి ఎన్నిక అయిన పది కథల వరుసని నిర్ణయించేందుకు మాత్రమే 'లాటరీ' పద్ధతిని అనుసరిస్తున్నాము. [సం.]

న్యూ ఢి ల్లీ లే ఖ

7—8—70 సంచిక— ఉత్తరాల శీర్షికలో '[శ్రీకృష్ణ]' న్యూఢిల్లీ లేఖను విమర్శిస్తూ వసంత్ కుమార్‌గారు, రమణగారు వ్రాసిన ఉత్తరములు చదివాను. వారిద్దరూ శ్రీకృష్ణగారి న్యూఢిల్లీ లేఖను సరిగా అర్థం చేసుకోలేదేమో అనిపిస్తుంది. లేదా వారిద్దరూ 'శ్రీకృష్ణ' న్యూఢిల్లీ లేఖను చదువుట లేదేమో అనిపిస్తున్నది.

షి మహబూబ్‌గారు కసాయివారుగా పుట్టారని శ్రీకృష్ణ వ్రాయలేదే! ఆయన 'కసాయివారిని చేర్చారు' అని వ్రాశారా అంటే కుల ప్రసక్తిని తీసుకవచ్చారనా అర్థం? రైళ్లలో ఆడవారిపై జరిగిన అత్యాచార ఉదంతమును చూడండి. అది చేసిన వారిపై చర్య తీసుకోకుండా ఎవరు అడ్డు తగిలారో మనకు అర్థమయ్యేటట్లుగా శ్రీకృష్ణ వ్రాశారు. అలాగే బాబూ జగజీవన్‌రామ్‌గారు రైల్వే మంత్రిగా ఉన్నప్పుడు ఎంతోమంది అర్హతలేనివారిని రైల్వేలలో చేర్చినందువల్ల శిక్షణ దెబ్బతిన్నదని వ్రాశారు. అంటే దాని అర్థం 'తక్కువ' వర్ణాల వారిని రైల్వేలలో చేర్చవద్దనికాదు, ఆయన చెప్పినది 'అర్హత చూడమని' మొదటి పాయింట్! రెండవది మన నాయకులకు తమ తమ కులాంవారిపై ఎంత 'అపేక్ష' ఉన్నదో మనకు తెల్పడం.

మనం మన నాయకులను విమర్శించాలి. పొగడ నక్కరలేదు. ఏమంటే మన నాయకులలో ప్రజాక్షేమంకోసం పాటుపడే వారి సంఖ్య చాల తక్కువ. తమ తమ కులాల వారిని అభిమానించడం తప్పు కాదు. కాని వారు తమ స్వలాభం కోరి, తమ కులమును అభిమానిస్తున్నారు. అర్హతనుబట్టి ఏ కులంవారయినా ఉద్యోగస్థులుగా నియమింపబడ వచ్చును. కాని అర్హత లేనివారిని అందలం ఎక్కిస్తే, దేశం యొక్క ఆర్థిక స్థితి బాగా దెబ్బ తింటుంది. శ్రీ పూనాచాగారు రైల్వే మంత్రిగా ఉన్నప్పుడు కూడ శ్రీ కృష్ణ ఆయనను విమర్శించవలసివచ్చి



"చదువులోనూ ఆటలోనూ
ఆమె నేర్పు గలది!"
కాని, కొన్నాళ్లకు ముందు ఆమెకు ఎంతో నీరసంగా వుండేది. నేను ఆమెను డాక్టరికి చూపించాను.
డాక్టరు ఇలా అన్నారు: "అదనపు శక్తి కోసం మీ అమ్మాయికి రోజూ హార్లిక్స్ ఇవ్వండి."
హార్లిక్స్ త్రాగటం వల్ల ఇప్పుడు ఆమె ఉత్సాహంతో ఉప్పొంగి పోతున్నది!
హార్లిక్స్ ఆమెకు శక్తి ఉత్సాహములను యిచ్చింది!
పెరిగే పిల్లలకు చురుకుగా వుండుటకు కావలసిన అదనపు శక్తిని యిచ్చుటలో హార్లిక్స్ సహాయపడుతుంది. డాక్టర్లు పిల్లలకు హార్లిక్స్‌ను సిఫార్సు చేస్తారు, ఎందుకంటే అది వారికి దృఢత్వాన్ని, బలాన్ని యిస్తుంది. మీ అమ్మాయికి కూడ హార్లిక్స్ అవసరము!
Horlicks
THE IDEAL FOOD DRINK FOR ALL AGES
గోధుమ పిండి మరియు మాల్టెడ్
బార్లీల పోషకవంతమైన సారముతో
తయారు చేయబడినది
హార్లిక్స్ అదనపు శక్తిని కలిగించును!
(HL 7573 A)

విమర్శించనే విమర్శించారు. కుల మత వ్యవస్థ ఉండ కూడదని, స్టేజిపై సల్పుని, ఉపన్యాసా లిస్తూ, వెనకాల తప్పుడు పనులు చేసే నాయకులను జర్న లిస్టుగా 'శ్రీకృష్ణ' విమర్శిస్తూ ప్రజలు తెలిసికొనే టట్లు చేస్తున్నారు.

ఇకపోతే రమణగారు' పార్లమెంటులో దాఖలు చేసిన వివరాల ప్రకారం దొడ్డిదార్ని కాక, అర తను బట్టే మాత్రమే ఉద్యోగస్థులు నియమింపబడ్డారని తెలుస్తున్నవని వ్రాశారు. పార్లమెంటులో అలా కాక దొడ్డిదార్ని నియమింపబడ్డారని తెలియజేస్తే ఆ ప్రభుత్వం నిలబడనిద్దా?

జగజీవన్‌రామ్ గారు 'ఇన్‌కమ్‌టాక్సు' కట్ట నప్పుడు మర్చిపోయారని ఒక్క మాటతో ప్రధాని ఆయనను పార్లమెంటు సభ్యుల దాడినుండి రక్షిం చారు. ఒక బాధ్యతగల మంత్రి 'మర్చిపోయారు' అంటే ప్రజానీకం నమ్ముతుందా? అదేవిధంగా ఉద్యోగస్థుల నియామకం సరిగ్గా జరుగకపోయినా, ప్రభుత్వం సరిగ్గానే జరిగినదని ఏదో ఒక విధంగా పార్లమెంటు సభ్యులను నమ్మింపజూస్తుంది. షెడ్యూలు కులాలవారి హక్కులే కాదు ఎవరి హక్కులు ఈ దేశంలో రక్షించబడుతున్నాయని? ఎంత మెరిట్‌వున్నా ఏ మంత్రిగారి రికమెండేషనో లేకపోతే ఉద్యోగం లభించడం కష్టమయి పోతోంది. కనుక శ్రీ కృష్ణగారి విమర్శన సహేతుకముగానే ఉన్నది. ఆయన 'విమ్న' జాతులపైన కాని, మైనా రిటీ వర్గాలమీదగాని ద్వేషభావంతో విమర్శించ లేదు. ఆయన మన నాయకులందరిలోని తప్పులను వివేకంతోనే విమర్శిస్తున్నారు. కనుక మిత్రులు వసంత్‌కుమార్, రమణగారలు ఈ విషయమును అర్థం చేసుకుంటారని ఆశిస్తాను.

సి. కృష్ణ, హిందూపురం]

* * *

ఉత్తరాలు

7—8—70 వ సంచికలోని యం. వి. రమణ గారి ఉత్తరము 'శ్రీకృష్ణ'గారి న్యూఢిల్లీలేఖను సరిగ అర్థము చేసుకోనట్లుగా ఉంది. అరతలేని షెడ్యూలు కులాలవారిని రైల్వేలలోకి తీసుకుంటము వల్ల ప్రమాదాలు ఎక్కువ వారి వలన జరిగినాయని అన్నారు. కాని అరతలేని వారంటే షెడ్యూలు కులాల వారు కాదు.

ప్రభుత్వం షెడ్యూలు కులాలు, అగ్ర కులాలు అనే తేడా ఏర్పరచ పోతే అరత ఉన్న వాళ్లకి ఉద్యో గాలు ఇవ్వకూడదా నిష్పక్షపాతము వ్యవహరిస్తే ఎవరికి బాధ కలగదు.

రామిరెడ్డి సీతారెడ్డి, బాపూరు]

వ్యాపాలు

అధికారం చేతిలో వుందని, ఇష్టం వచ్చినట్లు విద్యా విధానాన్ని మార్పు చేసే మన ప్రభుత్వ, విశ్వ విద్యాలయ అధికారులని చూసుంటే సామాన్య మానవుడికి వుండే యోచనా శక్తి, బుద్ధి కుశాగ్రత కూడ వీరికి లేదేమో అనిపిస్తుంది. డిగ్రీ స్థాయిలో ఏ భాషనూ కూడ నిర్బంధం చేయరాదన్న ఆంధ్ర విశ్వవిద్యాలయ అధికారుల ప్రతిపాదన అమలు జరి గినవాడు, ఎందరో ఉపాధ్యాయులకు ఉపాధి పోవ డమేగాక, మన భావి విద్యార్థులు అనతి కాలంలోనే తమ మాతృ భాష ఏమిటో తెలియని స్థితి రాగలరు. ఆంధ్ర దేశంలోనే, ఆంధ్ర విశ్వ విద్యాలయంలోనే ఆంధ్ర భాషకు స్థానం ఉండదు, క్షేమంగా లేదా?

—వి. ఎస్. వి. ఎల్. నరసింహాచారి, మైసూరు]

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 28—8—'70

(శ్రీసాధారణనామ సం॥ శ్రావణ మా॥ బహుళ పాడ్యమి)

సంపుటము : 63 సంచిక : 50

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1

పోస్టుద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక

ముఖచిత్ర రచన : శ్రీ గెనిషెట్టి


కమ్యూనిస్టుల స్వప్నం
పార్టీ విధానాలు
రైతు
ప్రజలకు సేవచేస్తే నష్టం లేదు
మందుల కంపెనీవారు
దేశ పటంలో తప్పొప్పుల
గురించిన మొదటి ఉత్తరం
అందింది స్వరణ్ సింగ్ జీ,
ఆ ఉత్తరానికి సరైన
గుర్తింపు ఇస్తాం.
చెత్త బుట్ట
చరణ్ సింగ్
యు.పి.లో పరిస్థితి
పాత కాంగ్రెస్

మధ్యంతర ఎన్నికలకి అవకాశాలు

'పిల్‌గ్రిమ్స్ ప్రోగ్రెస్' అనే ఇంగ్లీషు పుస్తకంలో 'మిస్టర్ ఫేసింగ్ బోత్ వేస్' అనే పెద్ద మనిషి ఒకాయన ఉంటాడు. [ఇరువయిపులా ముఖం తిప్పి ఉన్నవాడు అని అనువాదం చెయ్యవచ్చునా?—అ.]

ప్రధానమంత్రి ఇప్పుడు దేశీయాంగ వ్యవహారాల మంత్రి కూడా. ఆమె ఇటీవల కొందరు అమెరికన్ విద్యార్థుల[క్రైస్తవుల]తో అన్నారు—భూమి ఆక్రమణ ఉద్యమం ప్రజాస్వామ్యానికీ, రాజ్యాంగానికీ విరుద్ధం అని. ఇది మేడమ్ గాంధిగారు ఒక వయిపు తిప్పిన ముఖం.

మరొక వయిపు ఆమె తిప్పిన ముఖం దానికి పూర్తిగా వ్యతిరేకం. అది కమ్యూనిస్టు శృగాలం శ్రీ ఎస్. ఏ. డాంగే వయిపు తిప్పిన నవ్వు ముఖం. ఈ 'ప్రజాస్వామ్య, రాజ్యాంగ విరుద్ధమయిన ఉద్యమాన్ని ప్రారంభించినది శ్రీ డాంగేగారే. ఈ నాయకుడితో మేడమ్ గాంధిగారు ఏమి చెప్పారో మనకి తెలియదు. ఇదంతా చాలా తేలికగా పరిష్కారం చెయ్య తగిన సమస్య—భూమి ఆక్రమణ ఉద్యమం మేడమ్ గాంధిగారి మద్దతుతో జరుగుతోందా లేదా? ఆమె మద్దతుతో జరుగుతున్నట్లయితే సరేసరి. లేకపోతే ఆమె శ్రీ డాంగేని చట్టాన్ని ఉల్లంఘించవద్దని స్పష్టంగా చెప్పి ఉండాలి. ఆమె అలాగ చెయ్యలేదు. చెయ్యలేదు సరికదా ఈ ఉద్యమాన్ని సినిమాగా తీసి చూపించారు. ఈ చూపించటాన్ని శ్రీ సత్యనారాయణసిన్హా పార్లమెంటులో సమర్థించారు కూడా. ఇంకొక విధంగా చెప్పాలంటే అమెరికన్ విద్యార్థి బృందంతో మేడమ్ గాంధి చెప్పినమాట నిజంకాదు. ఉద్యమానికి ఆమె మద్దతు ఉంది.

సోషలిస్టుల ధోరణి

సోషలిస్టులు కూడా కమ్యూనిస్టుల పంబరంలో పాల్గొంటున్నారు. శ్రీ జార్జి ఫెర్నాండెస్ ఒక ప్రకటన చేశారు. తమ పార్టీ భూమి ఆక్రమణ ఉద్యమాన్ని పట్నాలకి కూడా తీసుకుపోతుందని అన్నారు. పట్నాలలో కాళీగా ఇంటున్న ఇళ్లని ఆక్రమించగలమని ఆయన అన్నారు.

ఒక పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన లక్ష్యమంది 'ప్లాట్‌ఫారమ్ వాసుల' దుస్థితిని అందరికీ తెలిసేట్లు చెయ్యటమే తమ ధ్యేయం అన్నారు. ఒక్క కలకత్తాలోనే 10 లక్షల మంది సరయిన నివాసం లేకుండా జీవిస్తున్నారన్నారు.

శ్రీ ఫెర్నాండెస్ మర్యాదస్థుడయిన మధ్యవర్తిలాగ ప్రవర్తించటం మొదలుపెట్టారు. పార్లమెంటులో కమ్యూనిస్టులని వ్యతిరేకించే ఉపాయం ఒకటి ఉదయిస్తున్నప్పుడు. కమ్యూనిస్టులులేని 'మిత్ర మండలి' తమకి ఇష్టం ఉండదు. అన్నారు. కమ్యూనిస్టులు ఆయనకి గురుతుల్యులు. కమ్యూనిస్టు పత్రిక 'న్యూ ఏజ' ఇలా రాసింది—

''ఈమధ్య జార్జి ఫెర్నాండెస్ ఎంతో హడావుడిగా ఉన్నాడు. ప్రస్తుతం ఆయన వ్యవస్థా కాంగ్రెసుకి కల ప్రచారకులలో అగ్రగణ్యుడు. ఒకటే ప్రయాణాలు చేస్తున్నాడు.

''కాబినెట్ సవరణల తర్వాత చవాన్‌తో చర్చలు జరిపారు. దేశీయాంగ వ్యవహారాలశాఖనుంచి ఆర్థిక శాఖకి బదిలీ అవటం చవాన్‌కి ఇష్టం లేదని ఫెర్నాండెస్‌కి తెలుసు.

''ఈ చర్చల సారాంశాన్ని తమ జాతీయ సంఘానికి చెప్పాడు ఇటీవలే ఫెర్నాండెస్. చవాన్ తల్లి డిల్లీపోయి ఉన్నాడనీ ఎప్పటికయినా ఇందిరాగాంధికి గుణపాఠం ఒకటి నేర్పకుండా ఉండకపోడనీ ఫెర్నాండెస్ అన్నాడు.

''ప్రధానమంత్రి మహారాష్ట్ర పార్లమెంటు సభ్యులలో కొందరిని తమ వయిపుకి తిప్పుకున్నారనీ, అయినా తమకి ఇతర ప్రదేశాలలో స్నేహితులు ఉన్నారనీ చవాన్ సం. సో. పా. నాయకుడికి చెప్పాడుట.

ఫెర్నాండెస్ ప్రకటన

''ఇటీవలే ఫెర్నాండెస్ చేసిన ఒక ఆశ్చర్యకరమయిన ప్రకటన పత్రికా పాఠకులకి జ్ఞాపకం రావచ్చు. మరొక ప్రధానమంత్రిని తాము కుర్చీ పెట్టినట్లు ఫెర్నాండెస్ మాట్లాడారు. తమకు దృష్టిలో ఉన్న ఈ వ్యక్తి ఇందిరాగాంధి సహాధ్యాయులలో ఒకరు అని ఫెర్నాండెస్ బుకాయించాడు. ఆర్థికమంత్రితో కబుర్లు చెప్పగానే ఈ ప్రకటన చేశాడు.

పూనానుంచి శ్రీ ఎస్. జి. గోరే [ప్ర. సో. పా. అధ్యక్షులు] భూమి ఆక్రమణ ఉద్యమం పల్లెప్రాంతాలకి పరిమితమయి ఉండదు అని హెచ్చరించారు.

ఈ కొత్త పెంగుమి నగరాలలో ఉండే ధనికులు అణచలేరన్నారు. చాలాకాలంగా తమ కుట్రలలో సమానత్వంకోరేవారిని మోసం చెయ్యటానికి ప్రయత్నిస్తున్నారనీ, ప్రభుత్వం వారికి సాయపడుతూ వచ్చిందనీ కూడా అన్నారు.

''బొంబాయిలోని కట్టడాలని ఆక్రమించి అక్కడ 'కమ్యూన్'లని నెలకొల్పాలని మాకు ఉంది. ప్లాట్‌ఫారమ్‌లమీదా, గుడిసెలలోనూ ఉండే గతి ఏ శిశువుకీ పట్టకూడదు.''

'నేనూ ఉన్నా'నంటూ బాటూ జయప్రకాశ్ నారాయణ్ రంగంమీదకి వరికారు. టుర్కీ అనే గ్రామంలో 54 ఎకరాల ప్రభుత్వం భూమిని 99 మందికి పంచారు. ఆయన ఇటీవలే. అంతే అయితే ఈ సందర్భంలో అన్న మాటలు ఆయన ఒకనాటి సహాధ్యాయులకి నచ్చవు. అదనంగా ఉన్న భూమినికాని, చట్ట విరుద్ధంగా ఉపయోగింపబడుతున్న భూమినికాని బలవంతంగా తీసుకుంటే పేదవారికే హానికరం కాగలదని ఆయన అన్నారు. ఇష్టపడి ఇచ్చిన భూమిని, గ్రామ దానాన్ని, శాసన ప్రకారం ఇవ్వబడిన భూదానాన్ని మాత్రమే స్వీకరించాలని ఆయన అన్నారు.

నారాయణ్ ఉద్బోధ

హింసాత్మకమయిన పద్ధతులని వదులుకోవలసిందని శ్రీ నారాయణ్ భూమి ఆక్రమణ ఉద్యమ నాయకులని కోరారు.

ఈ భూమి ఆక్రమణ ఉద్యమం మూలంగా డాంగే వర్గంవారికీ, వారితోటే మేడమ్ ఇందిరాగాంధిని రక్షించే ద్రా. ము. క. వారికీ మధ్య పేచీలు వచ్చాయి. ఎందరో భూమి ఆక్రమణదారులని ద్రా. ము. క. అరెస్టు చేసింది.

ఈ పేచీలతో కుస్తీ మధ్యంతర ఎన్నికలకి నాంది. ఈ ఏడాది చివరి ప్రాంతంలో ఎన్నికలకి పోటీ చెయ్యటానికి మేడమ్ గాంధిగారు నిశ్చయించుకున్నారు.

ఈ విషయమంతా ఆమె, శ్రీ గిరి కొన్ని చర్చలు జరిపారు. ఎన్నికల తర్వాత ఏమిటి? అన్న విషయం గురించి కూడా వారు చర్చలు జరిపారు.

రాష్ట్రపతి పరిపాలన

తమ పార్టీ కావలసిన మెజారిటీతో తిరిగిరాదని మేడమ్ గాంధి గారికి తెలుసు. రెండు గత్యంతరాలు ఉన్నాయి. ఒకటి, కమ్యూనిస్టులతో కలిసి ఐక్య సంఘటన నడపటం. రెండు, రాష్ట్రపతి పరిపాలన. మొదటిమార్గం అవలంబిస్తే మేడమ్ గాంధి కమ్యూనిస్టుల చేతులలో ఆటబొమ్మ అయిపోవచ్చు. రెండవ మార్గం గురించి శ్రీ గిరి కలలు కంటున్నారు. ఆయన అప్పుడు ఎందరితోనో అయిన అన్నారు కూడా, ఇందువలనా భారతదేశానికి లభించని ప్రజాస్వామ్యాన్ని తాము ప్రసాదించగలమని.

ఒక చిన్న పరిస్థితిని ఊహిద్దాము—ఒకవేళ కేంద్ర మంత్రివర్గానికి పార్లమెంటుకి విశ్వాసం లేకపోతుందనుకుందాము. లేదా కేంద్ర మంత్రివర్గంతో పేచీలు అధికం అయి పార్లమెంటు

విశ్వాసం విన్నగిల్లిపోతోందనుకుందాము. అప్పుడు మంత్రివర్గంతో రాష్ట్రపతి సంబంధ బాంధవ్యాల సంగతి ఏమిటి?

తాము రాజీనామా ఇచ్చే బదులు మంత్రివర్గం వారు రాష్ట్రపతితో పార్లమెంటుని రద్దు చెయ్యమని చెప్పినట్లయితే ఆయన ఈ సూచనని పాటించాలా?

అలాగే ప్రధానమంత్రికీ కొందరు మంత్రులకీ పేచీలువచ్చి ఆ మంత్రులని ఉద్యోగంనుంచి తీసివెయ్యమని ప్రధానమంత్రి చెప్తే రాష్ట్రపతి వారి మాట వినాలా వద్దా?

రాష్ట్రపతి కర్తవ్యం?

ఇంకా చెప్పాలంటే, ఒక మంత్రి నాయకత్వం కింద మంత్రివర్గంలో అధిక సంఖ్యాకులు ప్రధానమంత్రికి ఎదురు తిరిగితే రాష్ట్రపతి మంత్రివర్గాన్నంతటినీ రాజీనామా చెయ్యమని అడగాలా? ఈ ప్రశ్నలకి సమాధానాలు ఇవ్వగలిగింది రాష్ట్రపతికాదు పార్లమెంటు, అధికారంలో వున్న పార్టీ అని కొందరు అనవచ్చు. కాని, ఒక్కొక్క సమయంలో రాష్ట్రపతి నడవడివల్ల పరిస్థితిపూర్తిగా తలకిందులు కావచ్చు. రాష్ట్రపతి రాజకీయాలలో ఆశలుకల వాడయితే సమయానుకూలంగా ప్రవర్తించి మంత్రివర్గాల ఏర్పాటు, రద్దు చెయ్యటంలో కలుగ జేసుకొనవచ్చు.

ఇది పెద్ద సమస్య. రాష్ట్రపతి రాజకీయాలలో ఆశలు పెంచుకున్న వాడయితే ఏమిటి, అని. సంవత్సరంలో జరిగిన సంఘటనలు శ్రీ గిరిగారికి రాజకీయాలలో ఆశలు ఉన్నాయని తెలిపాయి. శ్రీ గిరి, మేడమ్ గాంధి వీ రిద్దరి ఆశలూ కాంగ్రెసు పార్టీని చీల్చివేసి, భారతదేశం నిలకడనే నాశనంచేసివేశాయి. వ్యాఢల్లీలో ప్రస్తుతం ఈ ఆశలు కలవారి ఉపాయాల సృష్టి జరుగుతోంది.

*   *   *

"పేదరికం బహిష్కరణ" ఉద్యమంలో ప్రధాన పాత్ర వహించిన పెద్ద మనుష్యులని గురించి కొంత చెప్పాలి.

విదేశీ వ్యాపార శాఖమంత్రి కాగానే శ్రీ దినేష్ సింగ్ తమ గదిని బాగు చేయించుకున్నారు.

దీని కర్చు రెండున్నర లక్షల రూపాయలు మాత్రమే.

ఒక ఇంపాలా కారు కొనటం కూడా జరిగింది దీనివల్ల బీద—గొప్ప వారి మధ్య తేడా బాగా తగ్గిపోయి ఉండాలి...

కొత్తశాఖ – కొత్తగది

ఇప్పుడు రాజా దినేష్‌సింగ్ పారిశ్రామికాభివృద్ధి అమాత్యులు, కొత్త శాఖలో వారి గదిమీద ఏప్పి కర్చు జరుగుతోందో తెలియదు. మార్పులుమాత్రం జరుగుతున్నాయి.

ఈ శాఖ శ్రీయుతులు మొరార్జీ దేశాయి, ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్, లాల్‌బహదూర్‌శాస్త్రి—ల కింద ఉండేవి. అక్కడి గదులలో మార్పులు కావాలని వారు అనుకోలేదు. ఒక్క రాజా సాహెబ్ మాత్రమే దుర్వాసనగా ఉందన్నారు.

ఈ ఆఫీసు గదుల మార్పు మొదలుపెట్టిన వారు గాంధి తత్వవాదులు లాలా గుల్జారిలాల్‌నందా గారు. శ్రీ ఎస్. కె. డే. కూడా 'మార్పు' వాదానికి చెందిన వారే.

ఉత్తర, దక్షిణ బ్లాకులలో అమాత్యవర్యుల గదులమీద జరుగుతున్న ఖర్చు ఎటువంటిదో కళ్ళారా చూసి తెలుసుకొనవచ్చు వాటిని చుట్టి వచ్చే ప్రతి పత్రికా విలేఖరి. ఈ మార్పులన్నీ పేదరికం వెళ్ళగొట్టడానికి జరిగేవే.

దరిద్రాన్ని బహిష్కరించేవారు కంట్రాక్టర్ల పాలిటి కామధేనువులు. ●

మందారవతి ఆఖ్యాయిక



అనువాదం
తిరుమల రామచంద్ర

క్షేమేంద్రుని బృహత్కథామంజరి కథలు —

కణ్వముని సుందరసేనుని కథ ఇలా చెప్పడం ప్రారంభించాడు:

నిషధదేశంలో అలక అనే పట్టణం వుంది. ఆ పట్టణంలోని పురవధువుల ముఖ చంద్రులవల్ల పట్టపగలే వెన్నెలలు కాస్తాయి. పట్టణంలోని సౌధాలమీది తెల్లటి పతాకాల వరుసవల్ల ఆకాశగంగ ఆకాశంలో చాలదూరం వ్యాపించినట్టు కనిపిస్తుంది.

ఆ నగరాన్ని మహాసేనుడనే రాజు ఏలే వాడు. అతడు చాలా శక్తిమంతుడు. మహాసేనుడయిన కుమారస్వామి వంటివాడు కావడంవల్ల ఇంద్రుడు కూడా అతనిని శంకించేవాడు. అతని పరాక్రమం శత్రువుల వనితల చేతులు చేసి ఎర్రనయిన చెక్కిళ్లలోను, కన్నీటితో ఎర్రనయిన కనులలోను స్థిరపడిపోయింది. అతని తెల్లని కీర్తికాంతులు ప్రపంచమంతటా వ్యాపించడంవల్ల చంద్ర తిలకం ధరించిన రాత్రి ఏదో, గౌరీపిత అయిన హిమాలయ మేదో, ధూర్జటి ఎవరో గుర్తుపట్టడం కష్టమయింది.

అతనికి గుణపాలుడనే మంత్రి ఉండే వాడు. అతడు మహాసేనుని లక్ష్మికి ధర్మ మణి; సర్వశాస్త్ర విదుడు, సౌజన్య వినయ భూషితుడు. రాణిపేరు శశిప్రభ; ఇంద్రుడికి ఇంద్రాణి వంటిది. ఆమె రాజుకు సౌభాగ్య వసంతోద్యానం వంటిది.

వారిద్దరికీ సుందరసేనుడనే పుత్రుడు కలిగాడు. అతడు శరీరధారి అయిన

మన్మథునిలాగను, కాంతికి విలాస గృహం గాను వుండేవాడు. అతనికి నలుగురు మంత్రులు, సుందరమయిన కటకాలు (కోటలు, కడియాలు) కలవారు, లక్ష్మీ పరిష్వంగ సాధువు అయిన నాలుగు బాహువుల వంటివారు వుండేవారు.

ఒకమారు పట్టణంలో ఒకయాత్ర (జాతర) జరిగింది. సుందరసేనుడు తన మిత్రులతోపాటు యాత్రోత్సవం చూడ టానికి వెళ్ళాడు. మిత్రుల ప్రోత్సాహంతో అతను దేవబ్రాహ్మణులను మణికాంచన వస్త్రాలతో పూజించి, దానాలు ఎన్నో చేసి ఉత్సవంలో తిరిగాడు. రాజకుమారుడు బాగా అలంకరించుకొన్నాడు. ఏనుగుల గుంపులో మత్తగజంలాగ, మేఘమాల నుంచి విడివడిన చంద్రునిలాగ కనిపించాడు. తొడలకు గోరోచన పుప్పొడి పూసుకున్నాడు. అది చూడగా, కైటభాసురునితో చిర కాలం పోరాడడంవల్ల అతనిరక్తం తొడ లకు అంటుకున్న హరిలాగ అనిపించాడు. సిరిసిరిలా మంచుపోసినట్లుగ వున్న ముత్యాల దండ మెడలో వేసుకొన్నాడు. అది చూడగా, గంగనెత్తిన పారుతున్న స్ఫటికాచల శేఖరమా అనిపించాడు. అతని రెండు బాహువులు శౌర్యమనే ఏను గును కట్టివేసే రెండు గుదియల్లాగ, జయతోరణ స్తంభాలలాగ, ప్రతాపమనే మందిరానికి రెండు కంబాలలాగ అందం చిందాయి. అతడు మరకత కుండలాలు ధరించాడు. ఆ కుండలాల పచ్చని కాంతి తలమీదివరకు వ్యాపించి, పాముపడగలతో ఒప్పారే శివుడా అని అనిపించాడు. విశాల మయిన రొమ్ము, ఎద్దు మూపువంటి మూపులు, ఉన్నతమయిన ఆకారం, కమ లాలవంటి కన్నులు — ఇలాటి సుందరు డయిన సుందరసేనునిచూచి పౌరకాంతలు మన్మథాకులలు అయ్యారు. వివిధచేష్టలు చేశారు. ఆవలింతలు, మొదలయిన విలా సాలు చేశారు. ఆ వేడుక ఆ మహిళలకు పర్వదినం.

రాజకుమారుడు, కామినీ నయనోత్సవం పట్టినాడు, ఆ వుత్సవంచూచి, పట్ట ణానికి తిరిగివచ్చి, మరునటిదినం తన మిత్రులతోపాటు వేటకు బయలుదేరాడు. దారిలో కాత్యాయని అనే ప్రౌఢతాపసి అతనిని అకస్మాత్తుగా చూచింది. ఆమెకు ఆశ్చర్యోత్క్రాంత భావాలు కలిగాయి: ఇలాటి ఆశ్చర్యాలుకూడా ప్రపంచంలో వుంటాయా అని అనుకొంది. అతనిని ఎదుటచూచి విస్మయంలో కన్నులు రెప్పపాటులేకుండా స్తంభించి పోయాయి. చిత్రంతో గీచి నట్టు నిలబడిపోయింది. అతనిని ఆశీర్వ దించి అభినందించి పోవాలనుకుంది. కాని, అతను అనేక సేవకులు చుట్టుముట్టి వుండడంవల్ల, వారిపైనే దృష్టివుం డడంవల్ల ఆమెను చూడలేక పోయాడు. దానితో అతడు గర్విష్ఠి అని ఆమె అను కొని బిగ్గరగా ఇలా అన్నది :—

'ఆహా! రూపమత్తుడు, మదాకులుడు అయిన ఈ రాజకుమారుడు హంసద్వీప రాజకుమార్తె మందారవతిని పొందితే, ఏమవు తాడో ఏమో! నాకు అర్థం కావడం లేదు.'

తాపసి కాత్యాయని ఇలా గర్వంతో బరు వెక్కిన మాటలకు ఆశ్చర్యపడి, రాజ కుమారునికి తెలియజేశారు.

రాజపుత్రుడు ఆమెను వెంటనే పిలి పించి వినయంతో వంగి, నమస్కరించి, 'తాపసీ మీరు చెప్పినది ఏమిటి?' అని ప్రశ్నించాడు. అతడు ఎన్నిసార్లు అడి గినా ఆమె మొదట అన్నమాటలే పలికింది. తర్వాత రాజకుమారు, 'ఆమెను స్నాన భోజన సమ్మానాలతో గౌరవించండి' అని తన మంత్రికి ఉత్తరువుచేసి వేటకు వెళ్ళిపోయాడు.

వేటనుంచి తిరిగివచ్చిన పిదప రాజ కుమారుడు మళ్ళీ తాపసిని దర్శించి, మంత్రి మిత్ర పరివారానికి సెలవిచ్చి, ఏకాంతంలో మళ్ళీ అదేప్రశ్న వేశాడు. తాపసి ఇలా అన్నది.

'హంసద్వీపాన్ని మందరదేవుడనే రాజు ఏలుతున్నాడు. అతడు రాజులనే సాగరానికి మందరం వంటివాడు. అతనికి చక్కని కన్నులుగల మందారవతి అనే కుమార్తె వుంది. సృష్టికర్త మనస్సు ఆమెను సృష్టించి అమ్మయ్య అని ఒక్కమారు నిట్టూర్చి విశ్రమించినట్లు నాకు తోస్తుంది. సృష్టికర్త ప్రతినెలా చంద్రులను సృష్టించే అలవాటును, ఆమె ముఖం ఒరవడిగా పెట్టుకొని కొన సాగిస్తూ, గొప్పగా అనుకుంటాడని నా అభిప్రాయం. ఆమె ముఖంతో చంద్రుడు పోటీపడడమే సిగ్గుచేటయి నప్పుడు పద్మాలసంగతి ఇక చెప్పనక్కర లేదు. ఆమె ముఖానికి పోలిక అద్దం లోని ఆమె ముఖం ప్రతిబింబం మాత్రమే. ఆమె లోకంలో సౌందర్యానికి నివాసం, చూపులను పట్టి లాగేటటువంటిది. కావ లిస్తే ఈ చిత్రంలోని ఆమె ఆకారం చూడు. ఆమె సౌందర్యానికి ముగ్ధురాలనై నేనే ఆమె బొమ్మ గీచాను. కంటికి అమృత మూర్తి అయిన ఇలాంటి మూర్తి ఎక్కడ ఎందుకు లభిస్తుంది?'

తాపసి ఇలా అని ఆసంగతి తెలుసు కొందామనే ఆసక్తితో వువ్విళ్ళూరే రాజ పుత్రునికి ఆ చిత్రం ఇచ్చింది. చిత్రం లోని మందారవతిని చూచి రాజపుత్రుడు కూడా చిత్రంలో బొమ్మలాగ అయిపో యాడు. నిజంగానే మందారవతి తన ఎదుట నిలబడిందని భ్రమించాడు. ఆశ్చర్య సంతోషాలు ముంచుకొనిరాగా ఇలా అన్నాడు.

'ఆహా, మందారవతి కాంతి నదిలాగ నాకు కనిపిస్తున్నది. నాచూపులు మన్మథ భారంతో, ఆనందపు బరువుతో ఈకాంతి తరంగిణి పాలిండ్లనే గట్టుమీద విహ రిస్తున్నాయి, ఆగట్టు ముత్యాల దండ లతో పెట్టడంతో ఉజ్జ్వలంగావుంది. కను బొమలనే తరగలతో, కాంతిని కురిపించే ముఖాన్నిపుణికి, లావణ్యామృతపు సుళ్ళతో తిరిగిపోయే నాభీహ్రదంలో మునకలువేస్తు న్నాయి.'

ఈ విధంగా రాజకుమారుడు వర్ణించి సకల దేహవ్యాపారాలకు నేత్రత్వమే ముఖ్య మన్నట్టు యోగిలాగ వెంటనే కన్నులు మూసుకొని నిర్వికల్పుడయ్యాడు. ఒళ్ళు గగుర్పాటు చెందింది, చెమట బిందువులు ముఖాన్ని అలంకరించాయి.

అలాటి స్థితిలో రాజకుమారుణ్ని చూచి అతని మంత్రులు ఆశ్చర్యంతో తాపసితో ఇలా విన్నవించారు: — 'ఆర్యే, చిత్రంలో వున్నట్టి రాజకుమారిని పోలిన సుందరి ఎవరికి తెలుసు? నీవు పోలికలు తెలుపడంలో చాల గట్టిదానివని అంటు న్నావు కదా! మా రాజపుత్రుని బొమ్మ గీచి చూపండి.'

తాపసి వారిమాటలకు ఒప్పుకొని రాజపుత్రుని బొమ్మ గీచింది. అతని సౌందర్యం అద్దంలో ఏమాత్రం భేదం

...బృహత్కథామంజరి

లేకుండా అంకితం అయినట్టు ఆ చిత్రం కనిపించింది. మంత్రులు రాజపుత్రునితో సమానమయిన ప్రతికృతిని చిత్రంలో చూచి, సంతోషంతో కన్నులు విప్పుకొని బలేబలే అని ప్రశంసించారు.

తాపసి కాత్యాయని వెళ్ళిపోయింది. రాజపుత్రునికి అరతి, మన్మథవికార తాపాలు చేతులుమీదుగా వచ్చినట్టు వచ్చాయి. నిట్టూర్పులతో పెదవి ఎర్రబడి పోయింది. రాజపుత్రి ధ్యానంతో చూపు పిమితమ... పోయింది. చెక్కిళ్ళు తెల్లబారాయి. తాపం భరించలేక అరటాకు పక్కమీద పడుకున్నాడు.

మహాసేనునికి తనకుమారుని కామజ్వరం కుమారుని మిత్రులవల్ల తెలిసింది; తాపసి చెప్పిన మందారవతి వృత్తాంతమూ తెలిసింది. సౌందర్యానికి దిక్కులలో ప్రఖ్యాతిగన్న కుమార్తెకు తన కుమారుడు సుందరసేనునికి తగినదని ఇవ్వవలసిందని కోరుతూ, హంసద్వీపాధిపతి వద్దకు దూతను పంపాడు.

దూత హంసద్వీపం చేరి రాజుకు సుందరసేనుని చిత్రఫలకం చూపించాడు. రాజు ఆ చిత్రఫలకాన్ని తన కుమార్తె మందారవతికి అందజేశాడు. అలకా పట్టణానికి వెళ్ళడానికి తన దూతను ఆజ్ఞాపించాడు.

మందారవతి ప్రతిమాగతుడయిన రాజకుమారుణ్ని చూచింది. మన్మథుడు కొత్తగా మనస్సులో జన్మించాడు. అతని సౌందర్యకథలే వింటూ, అతనిని గురించే ధ్యానిస్తూ, అతనిని గురించే పలవిస్తూ, తాపం భరించలేక పోయింది.

మందరదేవుడు తన కుమార్తెముఖకాంతి చూచాడు. హృదయంలోని తాపం గ్రహించాడు. పరిణయోత్సవంలో ఆలస్యం సహించడం ఆమెకు కష్టమయిందని గ్రహించాడు. కనుక ఉభయుల వివాహం జరుగడం మంచిదేనని నమ్మాడు. వందమంది దాసిలతో పాటు పడవ ఎక్కించి, మహాసేనుని పట్టణానికి పంపాడు. పడవను రత్నాలతోను, ధనాభరణాలతోను నింపాడు.

మందారవతి పడవనెక్కి ... బయలుదేరింది. పడవ తరగలతో సుళ్ళతో భయంకరమయిన సముద్ర మధ్యభాగం చేరింది. ఆ సమయానికి కారుమబ్బులనే రాక్షసుడు గర్జిస్తూ పైకివచ్చాడు. అతనికి మెరసిపోయే మెరపులనేవే పచ్చని కళ్ళు. చీకటిచెట్ల గుంపులాగ నల్లగా వున్నాడు. ఆ మేఘాలకుతోడు పెద్ద గాలులు వీచాయి. సముద్రం కైలాస శిఖరాలవంటి తరగలతో నాట్యం చేయసాగింది. ఆ కల్పాంత సంరంభ గంభీరమయిన ఝంఝామారుతంతో రాజపుత్రి పడవ ఊగిసలాడి పోయింది. నావికులు ఎంత శ్రమపడినా ప్రయోజనం లేక పోయింది.

భవితవ్యతే (విధే) ఇదేమి అనాహూతమనే ఆశ్చర్య సంభ్రమాలతో చేతనా మోహ విమూఢ విప్లవమయిన తరగలనే చేతులతో ఆమెను సముద్రపు ఒడ్డు చేర్చింది. చాలసేపటికి ఆమెకు స్పృహ వచ్చింది...చుట్టూ చూచింది. ఒంటరిది. కన్నులు చకచకలుకాగా, భయం, దుఃఖం, సందేహం, అపాయశంక ఇవన్నీ ఏకకాలంలోనే ఆమెను ముంచివేశాయి.

ఎత్తైన తాటితోపులతో నల్లనయిన జలనిధి నిర్జన తీరంలో ఆ బాల జంట బాసిన చక్రవాక పక్షిలాగ పెద్దగా విలపిస్తూ, తిరిగింది. గుత్తులవంటి పాలిండ్లపై కాటుక కంటినీరు దొర్లుతుండగా, ఆమె శరీరం చుట్టూ తుమ్మెదల వరుసలు మూగినట్టనిపించింది. ఆమె తన కలువ కళ్ళతో రెప్ప వేయకుండా పది దిక్కులూ చూచింది. శూన్యమయిన ఆ దిక్కులుచూచి, బెదరిన లేడిపిల్లవలె వెంటనే మొర యెత్తింది. 'హా తండ్రీ హా ప్రియతమా! ఎక్కడ ఏ వనులలో

[illegible]
అని వాళ్ళుగూడ కలిసి పాడేవిధంగా చేస్తోంది.

ఇలా వుండగా మతంగుడనే మునిపుంగవుడు అక్కడికి వచ్చాడు. ఆయన ఆశ్రమం సముద్ర తీరంలోనే వుంది. అతడు అక్కడికి స్నానానికి వచ్చాడు. అతనివెంట యమున అనే అతని కుమార్తె కూడా వచ్చింది. ఏమస్సుతో ఎండిపోయిన ముఖం, నిట్టూర్పులతో వాడిపోయిన పెదవులు—ఈ ఆకారంలోవున్న మందారవతిని చూచి, ఆ కరుణాసింధువు సమాధాన పరుస్తూ ఇలా అన్నాడు :—

'పుత్రీ, ఊరటచెందు. భయపడకు. శోకవిక్కలవు కావద్దు. సుందరి ఈ దేశంలో ఆపదలు చాలకాలం వుండవు.'

తర్వాత ఆతడు దయతో ఆమె దుఃఖానికి కారణ మేమిటని ప్రశ్నించాడు. ఆ ముని ఊరడించడమనే అమృతంతో మళ్ళీ ప్రాణం పోసినట్లయి ఆమె ఇలా తన స్థితిని వివరించింది :—

'హా భగవన్, నేను హంస ద్వీపాధిపతి కుమార్తెను. హంసభాగ్యను. సముద్ర మార్గంగా నా తండ్రి నన్ను సుందర సేనుని వద్దకు పంపాడు. త్వరలో మా యిద్దరికీ వివాహం జరుగనున్నది. కాని, నా దౌర్భాగ్యంవల్ల నా పడవ పగిలింది ప్రభూ! ఎంత కఠిన హృదయుడను! నను ద్రపునీరు నన్ను తీరానికి తోసివేశాయి. ఎలాగో బదికాను. విషభాధంతి పుత్రుడు సుందరసేనుణ్ని మందభాగ్యురాలను చేరలేక పోయాను. శ్రీమంతుడయిన సుందరసేనుడు దేవతలకు తగిన వరుడు.'

నీరునిండిన కన్నులతో మందారవతి చెబుతున్న మాటలను మతంగముని విని, ఆమెను ఊరడించి, తన కుమార్తెతో పాటు తన ఆశ్రమానికి పిలుచుకొని వెళ్ళాడు. 'పుత్రీ, త్వరలో నీకు ఇష్ట సమాగమం జరుగుతుంది. ఇక్కడ కొంత కాలం వుండు.' అని ఆ మతంగముని ఆదేశించాడు. ఆమె అతని ఆజ్ఞమేరకు ఆశ్రమంలో కొంతకాలం నివసించింది.

(ఇంకా వుంది)

ఆకాశవాణి కబుర్లు

నాటకాల నీరసం

ఆకాశవాణిలో మన నాటకాలు ఎందుకు నీరసంగా వుంటున్నాయి? ఈ తీగ లాగితే ట్రాన్స్‌మిటరంతా కదులుతుంది!

తెలుగులో నాటకాలు లేవు. అవి రాసే రచయితలూ లేరు. కావాలంటే ఆకాశవాణిని అడిగి చూడండి. అవును, అందుకే కదా—అన్ని స్టేషనులమంచి ఒకే నాటకాన్ని పదే పదే ప్రసారం చెయ్యవలసి వస్తున్నది—అని సమాధాన మిస్తారు.

సదుద్దేశం

వారు అమాయకులు అనుకుంటే పొరపాటు. సింగిల్ బ్యాండ్ ట్రాన్సిస్టర్లు తప్పితే ఆంధ్ర ప్రజలకి మరే రేడియోలూ వుండవని ఆకాశవాణి అంచనా. వారు ప్రసారంచేసే నాటకాలు ప్రతి ఆంధ్రుడూ 'తప్పనిసరిగా' వినాలని అన్ని కేంద్రాల నుంచి ఒకే నాటకాన్ని ఘనంగా ప్రసారం చేస్తూ వుంటారు.

నాటక ప్రమాణం

దేశం నలుమూలలా ఇన్ని నాటక పరిషత్తులు జరుగుతున్నాయని, వాటిలో కొన్నిటిని ప్రజలు ఉత్తమంగా ఎన్నుకుంటున్నారని ఎప్పుడూ వార్తలు చదువుతుంటాం. మరి, మనకి నాటకాలు లేవని, రచయితలు లేరని అంటారేమిటి? అని అనుకోవచ్చు. నిజమే. కాని, ఆకాశవాణికి ఈ వార్తలమీద, ప్రజలు ఉత్తమంగా నిర్ణయించిన ఆ నాటకాలమీద అట్టే నమ్మకం వుండదు. ఆకాశవాణి నాటకాలే ఉత్తమ నాటకాలకి ప్రమాణాలు!

వ్యయ ప్రయాసలు

ఆంధ్ర దేశంలోవున్న నాటక రచయితల్ని, నాటకాల్ని తెలుసుకోవడానికి చాలాకాలం పడుతుంది. వ్యయ ప్రయాసలతో కూడినపని. అందుచేత ఆకాశవాణి పదిలపరుచుకున్న లిస్టునే తిరగేస్తుంది. అందులో రచయితలంతా నాటక రచయితలుగా పేరు తెచ్చుకున్న వాళ్ళా—నాటకాలు రాయడానికి తీరికలేని వాళ్ళూ అయివుంటారు. వారిచేత నాటకాలు రాయించడానికి ఆకాశవాణి పడే శ్రమ అంతా యింతా కాదు'

నేషనల్ జేషన్

ఆకాశవాణిలో నాటకాలు తయారు చేస్తున్నవారికి గాని, నాటకాలు వేస్తున్న వారికిగాని నాటకాలమీద అభిరుచి లేదని చెప్పలేం. ఆకాశవాణి నాటక కార్యక్రమాలు జాతీయం చెయ్యబడి వుంటాయి. ఆ సూత్రాలను దాటితే జనసామాన్యంలో కలిసిపోతున్నట్టు లెక్క. అప్పుడు ఈ నేషనలైజేషన్‌కి గుర్తింపు వుండదు!



ప్రయోజనాత్మక పథకం

ఆకాశవాణి ఏం చేసినా ప్రయోజనాత్మకంగా వుంటుంది. జాతి సమైక్యతలాగే భాషా సమైక్యతని చాటడానికి జాతీయ నాటక కార్యక్రమాలు (నేషనలైజుడ్ డ్రామాస్ కాదు) అనే పేరుమీద డబ్బింగు నాటకాలు (డబ్బింగు సినిమాలు ప్రసారం చెయ్యరు!) ప్రసారం చేస్తున్నారు. ప్రాంతీయంగా ఇలాంటి ప్రోగ్రాములుంటేగాని 'హిందీ భారతి' లక్ష్యం నెరవేరదు మరి. అందులో వాణిజ్య ప్రకటనలు వివకపోతే ఉత్పత్తి తగ్గిపోతుంది. ఆదాయం (ఆకాశవాణితో సహా) పడిపోతుంది. మన వారికి ముందు చూపెక్కువ!

ఆకాశవాణి

ఒక వారం విపరీతం

ఫాలాక్షుడు

అత్యాశ - కూతురిపై హత్యా ప్రయత్నం

తన పిత్రార్జితమైన ఆస్తిని తానొక్కడే అనుభవించాలని, చివరికి తన కూతురుకు కూడా చెందకూడదని దురాశ చెందిన ఓ ఆసామీ తన కూతుర్ని చివాలున నూతిలో తోసేసి, 'అమ్మాయి, నూతిలో పడింది'' అని భార్యకు తెలియజేశాడట. చుట్టుపక్కల వారి సహాయంతో ఆ పిల్లను బయటకు తీసి, బెంగుళూరు విక్టోరియా ఆసుపత్రిలో చేర్పించాక, అతని భార్య యిది తన భర్త చేసిన హత్యా ప్రయత్నమేనని పోలీసులకు తెలియచేసిందట. వాళ్ళొచ్చి అతన్ని అరెస్టు చేశారట. ఇది మానూర్‌లో జరిగింది.

వృద్ధురాలి హత్య

బెంగళూరు శంకరపురంలో ఒక యింటిలో గత పిడేళ్ళుగా వంటరిగా వుంటున్న 67 ఏళ్ళ వృద్ధు



రాలిని మొన్న నాలుగో తేదీ మిట్ట మధ్యాహ్నం పడక గదిలో దారుణంగా హత్యచేసి ఆవిడ వంటిమీది, తదితర నగలు [15 వేల రూపాయల కిమ్మత్తు] ఎత్తుకు పారిపోయారెవరో! పని మనిషి వచ్చి పిలుస్తే తలుపు తెరవలేదని ఆ పనిమనిషి నలుగుర్ని కేకేస్తే యీ విషయం బయటకి వచ్చిందట— ధనమూల మిదం...

ఆత్మహత్యా ప్రయత్నం!

ఢిల్లీ వృత్యగభవన్ వద్ద వున్న ఓ పైకిలుపు కొంగించిన నేరం మీద హర్‌చరన్ అనే అతన్ని ఖైదులో పెడితే, అతను తన అరలో తల నేలకేసి బాదుకుని, ఆత్మహత్య చేసుకోడానికి ప్రయత్నించాడు. బాగా పగిలి, ప్రమాద స్థితిలో ఆసుపత్రిలో చేర్చి, ఆత్మహత్యా ప్రయత్న నేరం అతని మీద మోపారు పోలీసులు—తస్మాత్ జాగ్రత్త!

మొదటి భార్య నూతిలో దూకి చనిపోయి, రెండో భార్య పుట్టింటి కెళ్ళిపోయి, మూడో భార్యకు సంతాన యోగమే లేకపోవడం వల్ల ఉత్తంకర్రై అనే వూళ్ళో రామగవుండర్ అనే ఆయన మూడో భార్య పూవమ్మ చెల్లెలో మీద నాలుగో వివాహం చేసుకున్నాడట. నాలుగో భార్య చిన్నకణ్ణుకు ఆడపిల్ల పుట్టిందట గాని, సవతుల మధ్య వైరం నానాటికి ఎక్కువైపోడం వల్ల చిన్నకణ్ణు తన 2న్నర ఏళ్ళ పిల్లను తీసుకుని పుట్టింటికి వెళ్ళిపోయి, అక్కడ పంచాయితీ పెద్దల ద్వారా భర్త నుంచి విడాకులు కోరిందట. విడాకుల అనుమతికి భర్త కూడా వుండాలని వారనడం వల్ల తన తల్లిని తీసుకుని, భర్తను పిలవడానికి బయలుదేరిందట. రామగవుండర్ మధ్య దారిలో ఎదురై విషయం విని, విచారించి, నివారించి తన భార్యను తనతో కాపురానికి పంపమని అత్తగారిని ప్రాధేయపడుతూ గమ్మున ఆమె కాళ్ళ మీద పడ్డాడట కూడా. ఆ అదును చూసుకున్న అత్తగారల్లుణ్ణి యీడ్చి కాలితో తన్నిందట. తన్ను తిన్న రామగవుండర్ ఆవేశంతో పక్కనున్న తన బావమరది చేతిలో కొడవలి తీసుకుని, అత్తగారినీ, మరదినీ, భార్యనూ యిదేచ్ఛగా నరికేశాడట. ఆనక యింటికి వచ్చి తనూ ఆత్మహత్య చేసుకోవాలని పీక తెగ్గోసుకుని, ఆ బాధ భరించలేక వెర్రికేకలు పెట్టాడట. అతని భార్య మాత్రం చనిపోయిందనీ, అతనూ, అత్తగారూ, మరదీ ఆసుపత్రిలో వున్నారనీ వార్త!

హఠాత్ పరిణామం

కోయంబత్తూరుకు 16 మైళ్ళ దూరంలో వున్న అనుమాన్‌పల్లి అనే గ్రామంలో ఓ 45 ఏళ్ళాయనకు వున్నట్టుండి మతి చలించడంతో చేతి కందిన పో ఆయుధాన్ని తీసుకుని ముగ్గురు ఆడవారిని, ఇద్దరు మగవారిని దారుణంగా చంపి, అంతతో ఆగక ఇంకో ఆరుగుర్ని తీవ్రంగా గాయపరచాడట. చూస్తూన్న గ్రామవాసులు ధైర్యం చేసుకుని అతన్ని పట్టుకున్నారట—మతి సరిగ్గా వున్నా, లేకపోయినా కూడా హత్య లేనా!

హరిజనులపై అఘాయిత్యం

నాలుగో తారీఖున రాత్రి గస్తీ తిరుగుతున్న ఓ హెడ్‌కాన్‌స్టేబుల్, మరో ముగ్గురు కాన్‌స్టేబుల్స్ కలిసి, [బెంగళూరు] శ్రీరామాపురంలో రోడ్డు మీద తగువులాడుకుంటున్న ఆరుగురు హరిజనులను పట్టుకుని, చిత్తుగా కొట్టి లాకప్‌లో అకారణంగా పడేసి హింసించారట. ఈ సందర్భంగా వారి బంధువు లీ విషయాన్ని పోలీసు అధికారులకు తెలియజేస్తే డిప్యూటీ కమిషనర్ విషయాన్ని పరిశీలించి, పదరు నలుగురు పోలీసులను పనినుంచి తొలగించారట— పోలీసుల దౌర్జన్యాలకిది మాటక్కాటో, విరుగుడో.... టేజుమాక్!

అభినవ శివభక్తుడు

3 వ తేదీ సోమవారం రాత్రి ఎనిమిది గంటల వేళ కల్లడిమేడు అనే గ్రామంలోవున్న ఓ శివాలయానికి 20 ఏళ్ళ వేలప్పన్ అనే అతను పూజాద్రవ్యాలతో వచ్చి, యథావిధి పూజ చేసి, ఆనక తనతో తెచ్చుకున్న పటుకాకత్తితో తన ఎడమచేయి మణికట్టు దగ్గర స్వయంగా నరికేసుకుని, ఆ రక్తంతో ఈశ్వరునికి అభిషేకించేసి, తూలుతూ యింటికి వచ్చి పడిపోయాడట. ఆసుపత్రిలో చేర్చిన యితన్ని అదేమంటే, 'నా ఇష్టదైవానికి నాయిష్టం వచ్చినట్టు పూజ చేసుకున్నాను.' అంతే అన్నాడట. ఇతను నాగర్ యిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. 'ఏమో బాబూ వాడికి 16 ఏళ్ళ వయస్సునుంచీ శివభక్తి చాలా ఎక్కువ— అయినా యిలాంటి పని చేస్తాడని నే మాత్రం అనుకోలేదు' అందట అతని తల్లి.



విధి - విధాన్ వీధి

మైసూరు రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖ ఆఫీసులో ఓ ఉద్యోగానికి ఇంటర్వ్యూకు చెంగల్పట్టు నుంచి బెంగుళూరుకు వచ్చిన 20 ఏళ్ళ ఎతిరాజ అనే అతన్ని విధాన్ వీధిలో ఓ లారీ గుద్దిందట. ఆ దెబ్బకు అతను అక్కడే చనిపోయాడట. మరణం దాగి వున్న విధాన్ వీధికి విధి అతన్ని చెంగల్పట్టు నుంచి లాక్కొని వచ్చింది.

తప్పిపోయిన కుక్క

వాషింగ్టన్ అనే చోట ఓ ఆమె తన కుక్క ఓ వారం రోజుల్నుంచీ కనబడ్డంలేదని పోలీసు రిపోర్టు ఇస్తే ఆ విషయం రాసి చేసిన అధికారి 'ఏ కుక్కైనా మాకేదీ దేనికీ కనబడదు. దేనికి బాధ లేదు—బికాజ్...



వెస్ట్ జర్మనీ సంబరం వంటి వచ్చిన యాత్రికుల్లో ఎవరో వారు చివర వారి కుక్కను భోంచేశారు. ఆ కుక్క చర్మం, వాలు తదితర అవయవ భాగాలు మాత్రం ... అన్నారట. వార్నీ...కుక్క భోజన ప్రియా...అయితే ఇక్కడి వారకుక్కల్ని వాళ్ళు విడిచిపెట్టారు.. ఛాన్స్ అవ్........!

* * *

నెల్లూరుకు చెందిన అన్నామలై అనే ఆయన తన మూడో భార్య మొదటి పెద్ద భార్యకు పుట్టిన 28 ఏళ్ళ కొడుకును, రెండో భార్యను పనిగాని చూడటం లేదని, కనుకొని తిప్పగా తన తండ్రి వద్ద ... గురించి వాదన చేశాడట. అది అన్నామలై సమ్మతించ లేదట. సమయం కోసం కాచుకొని, ఒకరాత్రి అన్నామలై పొలంలోకి వెళ్ళిన సమయం చూసి అతని ఇంటికి వెళ్ళి తన తండ్రి మూడో భార్య కొడుకు ఎనిమిది నెలల పసికందును తన్నుకొంచి, పీక నులిపి, నూతిలో పారేశాడట. ఇలాటిక వట్టి మూర్ఖ శిక్ష విధించింది. ●

శ్రీ కృష్ణాష్టమి

మనకు ప్రతి సంవత్సరమూ వచ్చే జయంత్యుత్సవాలలో శ్రీకృష్ణజయంతి ముఖ్యమైనది. ఇది శ్రావణ బహుళ అష్టమీ తిథినాడు వస్తుంది. అష్టమి నాడు శ్రీకృష్ణుడు జన్మించినందున ఈ జయంతికి శ్రీకృష్ణాష్టమి అనే పేరు వచ్చింది. దీనికి జన్మాష్టమి అని కూడా మరొక పేరు ఉంది.

శ్రీకృష్ణుడు శ్రావణ బహుళ అష్టమి నాడు రోహిణీ నక్షత్రయుక్త సమయంలో జనించాడు. కొందరు తిథికి ప్రాధాన్య మియ్యగా, కొందరు నక్షత్రానికి ప్రాధాన్య మిస్తారు. నక్షత్రమూ, తిథీ — ఈ రెండూ ఒక్కనాడే రావడం అరుదుగా ఉంటుంది. అద్వైతులు మున్నగువారు శ్రావణ బహుళాష్టమినాడే ఈ పండుగ జరుపుకుంటారు. ఆ దినం రోహిణీ నక్షత్రం లేనిపక్షంలో విశిష్టాద్వైతులు భాద్రపద మాసంలో — రోహిణీ నక్షత్రం వచ్చిన అష్టమినాడు జరుపుకుంటారు. నక్షత్ర ప్రధానంగా వుండేదానికే శ్రీజయంతి అనే పేరు ప్రసిద్ధంగా ఉన్నది. ఇలా రెండు రకాలుగా జరుపుకోడానికి ప్రమాణం వున్నది.

'శ్రావణే బహుళే పక్షే
కృష్ణ జన్మాష్టమీ వ్రతం
న కరోతి నరో యస్తు
భవతి క్రూర రాక్షసః.
శ్రావణే వా నభస్యే వా
రోహిణీ సహితాష్టమీ,
యదా కృష్ణా నరైర్లబ్ధా
సా జయంతీతి కీర్తితా,
శ్రావణే నభవేద్యోగో
నభస్యే తు భవేత్ ధ్రువమ్.'

శ్రావణ బహుళంలో కృష్ణుడు జన్మించిన అష్టమీ తిథినాడు వ్రతం చేసుకొని మనుష్యుడు క్రూర రాక్షసుడై పుడతాడనీ, శ్రావణంలోగాని భాద్రపదంలోగాని రోహిణీ నక్షత్రంతో కూడిన అష్టమి — కృష్ణాష్టమి శ్రీజయంతి అని చెప్పబడుతుందనీ, ఒకవేళ శ్రావణ మాసంలో (బహుళ) అష్టమినాడు రోహిణీ నక్షత్రం వుండక పోతే, భాద్రపదంలోనయినా ఉండి తీరు తుందనీ పలు శ్లోకాలు [illegible]

'జయంతి' అనే మాటకు 'రాత్రి' అనే అర్థం వున్నదట! శ్రీకృష్ణుడు జన్మించినది కూడా రాత్రి సమయంలోనే! దాన్ని బట్టి మొదట్లో కృష్ణ జన్మదినానికి 'జయంతి' అనే పేరు వచ్చినదనీ, ఆ తర్వాత క్రమంగా అది జన్మదిన పరంగా వాడుక పడిపోయినదని ఊహించడానికి అవకాశం ఉన్నది.

అవతార పురుషులలో శ్రీకృష్ణుడు సర్వోత్తముడు. ఉపనిషత్సారమైన భగవద్గీతను లోకానికి ప్రసాదించిన బ్రహ్మవిద్యానేత. కౌరవ పాండవుల సమైక్యానికి అపారమైన కృషి చేసిన రాజనీతిజ్ఞుడు. దుష్టులైన రాజులను శిక్షించి లోక శాంతిని నెలకొల్పిన జగదుద్ధారకుడు. కంసాది మహావీరులను సంహరించిన గొప్ప బలశాలి. జన్మించినది మొదలుకొని తన మహత్తును ప్రకటిస్తూ అందర్నీ ఆశ్చర్యమగ్నులను చేస్తూ వుండిన అమానుష శక్తి సంపన్నుడు. అట్టి మహాపురుషుని జన్మకోసం తహ తహ లాడుతున్న ప్రజ —తల్లి దేవకీదేవి అతనిని ప్రసవించే వరకూ నిద్రాహారాలు మాని వుండడం సహజమే! అందువల్లనే అట్టి మహాపురుషుల జన్మదినం వచ్చినప్పుడు ఉపవాసం ఉండడం భారతీయులకు పరిపాటి అయినది.

ఆనాడు ఉదయాన్నే లేచి స్నానాదులు నెరవేర్చుకుని నిత్యం జరుపుకునే పూజ మున్నగునవి జరుపుకుంటారు. పగలంతా ఉపవాసం ఉండి సాయంకాలం వివిధాలైన భక్ష్యాలను తయారు చేసి, పాలు, వెన్న సిద్ధం చేసుకుని, కృష్ణ విగ్రహానికి పూజ చేసి, భక్ష్యాలూ, పాలు, వెన్నలూ నివేదించి ఫలహారం చేస్తారు. మర్నాడు ఉదయాన్నే స్నానాదులు ముగించుకుని పారణ చేస్తారు. అష్టమినాడు రాత్రి పూజానంతరం శ్రీకృష్ణుని జన్మ కథను చెప్పుకుంటారు. ఈ విధంగా ఈ పండుగను జరుపుకుంటారు. దక్షిణ భారతదేశం లోని అన్ని ప్రాంతాలవారూ దీన్ని ముఖ్యమైన పర్వంగా పరిగణిస్తారు.

కృష్ణాష్టమినాడు చంద్రుడికి అర్ఘ్యం [illegible] చంద్రబింబాన్ని తయారుచేసి పూజించాలని, ఆలాగున పూజించి అర్ఘ్య ప్రదానం చేస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని భవిష్యోత్తర పురాణం చెపుతున్నది.

'క్షీరోదార్ణవ సంభూత
అగ్నిహోత్ర సముద్భవ,
గృహాణార్ఘ్యం శశాంకేదం
రోహిణ్యా సహితో మమ.
జ్యోత్స్నాపతే నమస్తుభ్యం
జ్యోతిషాం పతయే నమః,
నమస్తే రోహిణీకాంత
అర్ఘ్యం నః ప్రతిగృహ్యతామ్.'

అని ధ్యానిస్తూ అర్ఘ్యం ఇవ్వవలెనని ఉన్నది.

'పాల సముద్రంలో పుట్టినవాడా! అగ్నిహోత్రంనుంచి ఉద్భవించినవాడా! ఓ శశాంకుడా! రోహిణితో కూడినవాడవై నేనిస్తూవున్న ఈ అర్ఘ్యాన్ని తీసుకో. నక్షత్రాలకు భర్తవూ, జ్యోత్స్నావంతుడవూ అయిన నీకిదే నమస్కారం! రోహిణీకాంతుడవైన నీకిదే నమస్కారం. మేమిస్తూవున్న ఈ అర్ఘ్యాన్ని స్వీకరింతువుగాక!' అని వీటి అభిప్రాయం.

ఈరీతిగా ప్రార్థనచేసి, చంద్రుడికి అర్ఘ్యం యిచ్చిన తర్వాతనే శ్రీకృష్ణుని పూజాధికం జరిగించవలసి ఉన్నది. దీన్ని బట్టి చూడగా మొదట్లో కృష్ణాష్టమి సకలాభీష్టాలూ నెరవేర్చేదీ జ్యోతిశాస్త్రజ్ఞులు నిర్ణయించినదీ అయిన జయంతీ రాత్రిగానే పరిగణింపబడి, క్రమంగా కృష్ణ జన్మకథ ప్రధానంగా వెలసివుండ వచ్చునని ఊహించడానికి అవకాశం ఉన్నది.

ఋగ్వేదంలో 'రాధా, కృష్ణ, రోహిణి, అర్జున—' మొదలైన పదాలు కానవస్తున్నవి. అవి ఆకాశంలో కలిగే సన్నివేశాలను తెలుపుతున్నవని తర్వాత తర్వాత పురాణాలలోని వ్యక్తుల పేర్లతో సంబంధం కల్పింపబడినదనీ, కొందరు వైదిక వాఙ్మయ పరిశోధకుల అభిప్రాయం.

ఏమయినా కృష్ణుని చరిత్రం పరమ పవిత్రమైనది అని తెలియని భారతీయులు ఉండరు.

— ఖు. వేం, శ.

ప్రశ్నావళి

...కె. రామలక్ష్మి...

కళ్యాణశ్రీ, కోవెలకుంట్ల

రచయిత ఆరుద్రగారి పై మీ అభిప్రాయం ?

బాధ్యతగల రచయిత.

దైవచిత్త ఏకాగ్రతలో మునిగితే, ఈ ప్రశ్నలు రాసిఉండరు !

కె వి ఆర్, బరంపురం

భగ్న ప్రేమికులకు మీరిచ్చే సలహా ఏమిటి మేడమ్?

చుట్టూ వున్నవారి ప్రాణాలు తోడక—ఏకాంతంలో ఏడవమని!

జ్వాలాశ్రీ, కర్నూలు

రామలక్ష్మిగారూ, ఈ మధ్య మీ జవాబులమీదకన్న మీ శ్రీవారి గెడ్డంమీద పత్రికలకు మోజు పెరిగిందేమిటో మరి ?

మావారి గెడ్డం కూడా అందంగా షాజహాన్ గెడ్డంలా పెరగడమే అందు క్కారణం—నాయనా!

జె వి. ఆర్, కాకినాడ

రహస్యాలెందుకు అందరికీ తెలిసి పోతాయండీ?

రహస్యం దాచలేని వారికే రహస్యాలంటే కుతూహలం ఎక్కువనా ఉండడంవల్ల వెంకట్రావు గారూ.

కె ఆర్. బి, కాజూరు

మీ పనులలో ఒకటైన జడ వేసుకోవడం తగ్గింది కదా ? ఆ టైములో ఏమి చేయుదురు ?

విశ్రాంతి తీసుకుంటాను!!

ఎస్. వి. ఆర్, కొల్లాపూరు

మీరు జీవితంలో ఏం నేర్చుకున్నారు ?

నేర్చుకుంటూ ఉండడమేగాని, నేర్చేసుకున్నా నన్నది జీవితంలో కుదరదు. జీవితంలో ప్రతి రోజూ ఏదో ఒక కొత్త పాఠం నేర్పుతుంది....ఇదంతా కలిసే అనుభవంకింద జమ కడతారు పెద్దలు.

రమణీ ప్రియదూతిక తెచ్చియిచ్చు కప్పురపు విడిం గైకొననిదే కవిత్వం చెప్ప నన్నాడు పెద్దన. మరి మీరు రచనలు చేసేటప్పుడు?

ఆ రోజులు వేరు సార్, ఇప్పుడు అదేం కుదరదు— పెద్దన గారికి కూడా.... నేనా? నా కాగితాలకి అడ్డంగా అమ్మా పిల్లి పడుకుంటుంది. నేను కలం తెరిచేసరికి ఫోను మ్రోగుతుంది. అది రాంగ్‌నంబరని తోచినా తియ్యక తప్పదు కదా?...ఒక పక్క 'బుంపు' కాగితాలో కర్చీఫులో నమిలేస్తూంటుంది. దాని నోట్లోంచి వాటిని పీకాలి. ఇలా అష్టావధానంతో కొంచెం పెందరాడే రాయడానికి కూర్చుంటానా? నేను లేచానని తెలిసి— అంతా త్వరగా లేస్తారు— దాంతో శతావధానం ప్రారంభం అవుతుంది!

వి. ఎస్. పిఠాపురం

మనియార్డరు ఫారాలు ఇంగ్లీషు హిందీ అరవం మొదలైన భాషలలోవుండి తెలుగులో లేకపోవడానికి కారణం.

మన ప్రభుత్వానికి పట్టింపు లేకపోవడమే...

మీరు ఇంట్లో మాట్లాడే భాష 80% ఇంగ్లీషు అన్నారు కదా మద్రాసు మహానగరం మీకు ఫారిన్‌లాగ కన్పిస్తూందా?

చిత్తం లేదు చిట్టితల్లి — 80% ఇంగ్లీషు మాట్లాడేస్తే ఫారినయిపోతుందా ? ... ఇంకా ఇంగ్లీషు మాట్లాడితే గొప్ప అనుకునేవాళ్ళ మీ వైపుల ఉన్నారు? ఇక్కడ మా కది అలవాటు అంతే.

కె ఎం, తుని

మీరూ అందరు ఆడవారిలాగా అన్నీ సేకరించి దాస్తూ ఉంటారా ?

మహరాజులాగా, ఏడేళ్ళు ఉంచుతే ఏదైనా పని కొస్తుందని నమ్మేవాళ్ళలో ఒకతెనే.అందుకే కొన్నాళ్ళు పోతే యింట్లో మనుషులకి స్థలం ఉండదని బెంగ పడు తున్నారు మా వారు!

కె. ఎస్. ఆర్, తుని

నాకు ప్రశ్న వేయాలని ఉంది, కాని చక్కని ప్రశ్న ఏదీ తట్టడం లేదు. ఏం చెయ్యమంటారు?

ఓ పని చేయండి. బరంపురం కన్య అనే రామారావు గారికి వ్రాయండి— ఎలాంటి ప్రశ్నలు ఉపయోగం? ఏవి అర్థంలేనివి? అన్నీ వారు కూలంకషంగా పరిశీలించగలవారు!

కె. టి. సి హెచ్, బొబ్బిలి


నట జీవితం వలె నిజజీవితం ఉంటే—


మనని మనమే సెన్సారు చేసుకోవాలి తాతాచారిగారూ.

పి. ఎస్. ఎం, గుంతకల్లు

ఆత్మహత్యా నేరం మీద అరెస్టు చేస్తారు. చావడానికి కూడా స్వాతంత్ర్యం లేని దేశం.

చావడానికే స్వతంత్రం లేదు. ఛస్తూ బతికేయమంటారు... మన దేశం ఎంతో మెరుగు సార్, కనీసం చావడం నేరం చేసి బ్రతికిస్తూంది— కొన్ని దేశాల్లో నోరిప్పి మాట్లాడ్డం కూడా నేరం!... అందుకే అవకతవకల ప్రజాస్వామ్యమే మెరుగు— క్రమబద్ధమైన నియంతృత్వ పార్టీల పరిపాలన కంటే. ●





యలమంచిలి ఝాన్సీలక్ష్మి

జరిగిన కథ

అనూరాధ తల్లి అన్నపూర్ణమ్మ. తమ్ముడు రాజు. అన్నపూర్ణమ్మ కన్నబిడ్డల చదువుకోసం ఎంతో కష్టపడుతూవుంటుంది. ఒకనాడు అనూరాధ డాన్సు చూచి బహుమతినీయడానికి ఆగంతుకుడుగా వచ్చి డా. హరికృష్ణ పరిచయమవుతాడు. ఇంతలో మద్రాసులో ఒక నాటక సమాజం వారి పిలుపుతో నాట్యప్రదర్శన ఇవ్వటానికి మద్రాసు బయలుదేరుతుంది. స్టేషనులో హరికృష్ణ కలుసుకుని మద్రాసుకు ఆమెను తీసుకెళ్తాడు. హరికృష్ణ ఆమెని ఆకర్షించాడు. శారద గురించి తెలుసుకోవాలని ఆమెకి ఆసక్తి కలిగింది. శారదకీ తనకీ వున్న సంబంధాన్ని ఉత్తరం ద్వారా ఆమెకి తెలియపర్చాడు హరికృష్ణ. దానితో శారద అనూరాధకి మరింత సన్నిహితురాలవుతుంది. హరికృష్ణకి రేయింబవళ్లు పరిచర్యలు చేస్తున్న అనూరాధపై అయినవాళ్లు అభాండాలు వేస్తారు.

7

ఆరోజునే అనూరాధ పరీక్షా ఫలితాలు ప్రకటించబడ్డాయి. శారద 'ఫోను'లోనే 'కంగ్రాచ్యులేషన్స్' తెలిపింది ఆమె ఫస్టుక్లాసులో ప్యాసయినందుకు. తరువాత ఆఖరి సంవత్సరం బి. యస్. సి మద్రాసులోనే చదవమన్నది.

'ఉహూ! ఇక చదవలేనక్కా! బాధ్యతలు పెంచుకుంటూపోతే హృదయం విశ్రాంతిలేక నలిగిపోతుంది.' అని స్పష్టంగా తన వుద్దేశ్యాన్ని తెలియజేసింది.

హరికృష్ణతో అన్నదా రోజున—

'మీ హరికృష్ణగారి అనూరాధ బి. యస్. సి. రెండో సంవత్సరం ఫస్టుక్లాసులో ప్యాసయింది. ఏం బహుమతి యిస్తారు మరి?' హరికృష్ణ తల ఎత్తి ఆమెవంక చూశాడో క్షణంసేపు.

'హరికృష్ణ ఏమిటీ వ్రాసుకున్నాడు తన డైరీలో! ఆ!......

'ఆమె నా ఆరాధ్య దేవత — అందుకే నా జీవితాన్నే కానుకగా అర్పించుకుంటాను' వ్రాశావా? ఎంత చక్కగా వ్రాశాడో! ఇపుడు నేను మాత్రం నీకేమి యివ్వలేను రాధా! నీ నుంచే స్వీకరించుతానేదైనా, నేనేం చేసినా నన్ను క్షమించు. దూరంగా పారిపోవద్దు నానుంచి ఎంత పెద్ద అపరాధంజేసినా—' అతనిలో గతస్మృతులు తీలగా కదులుతున్నాయి.

ఈమధ్య హరికృష్ణ అంటే మీరేనని అనూరాధ నవ్వుజెప్పిన మీదట ఎంతోసేపు ఏదో ఆలోచించుకుంటూ నిశ్శబ్దంలో విలీనమై పోతున్నాడు. అనూరాధ మాట్లాడినపుడు 'వే నెక్కడో యిలాంటి స్వరమే విన్నాను రాధా! అపుడు...ఆ... అహ...కాదు ... గుర్తుకు రావడంలేదు' అంటున్నాడు కొన్నిసార్లు. అతని ప్రవర్తనలోని మార్పులన్నింటినీ శారదకు తెలియజేసింది అనూరాధ.

'మళ్లీ ఎప్పటిమనిషి కాగలరేమో!' అన్నది ఆశాభావంతో.

'లేదమ్మా! అది అంత సులభసాధ్యం గాదు. అమెరికాలోవున్న ఆయన స్నేహితుడికి వ్రాసి కనుక్కున్నాను. ఆపరేషను అవసరమంటున్నాడాయన.' శారద చెప్పలేక చెప్పింది.

'కానీ...' అర్ధోక్తిలో ఆగిపోయింది శారద కావాలనే.

'నాకు తెలుసు అక్కా! ఎవరికోసం. ఆయనను మళ్లీ మామూలు మనిషిగా మలచాలంటావు నువ్వు! ఆపరేషను ప్రమాదకరమైనదని తోస్తోంది నీమాటలు వింటూంటే. కానీ నీ చెల్లెలుగా మనస్సు విప్పి చెబుతున్నాను—' ఓక్షణం ఆగిందామె—

'ఈ మనస్సున ఏమూలనో ఓ భావన బయలుదేరిందో మధురక్షణాన. ఆ చిన్ని భావనే నా జీవితాన విచిత్రమైన మలుపుల్ని అల్లుతోంది. ఎన్ని అపార్థాలూ, అభాండాలూ వచ్చి నెత్తిన పడినా ఆయన నుంచి దూరంగా జరిగి సుఖాన్నందుకోలేనన్పించుతోంది. అందుకే—అక్కా! నాకోసం తిరిగి మనిషిగా మార్చమని అడుగుతున్నాను.'

శారద తృప్తిగా నిశ్వసించింది. అనూరాధ కనులలో కనులుంచి అనురాగ పూర్ణస్వరంతో అన్నది—

'నీ మనస్సున అనురాగం మధువు లొలికించుతోంది అనూ! బావ నిజంగా అదృష్టవంతుడు. వెన్నెలకన్నా చల్లని మనస్సునే అందుకుంటున్నాడు. వచ్చే నెలలో ఆపరేషన్ చేయిద్దామని వుంది. మరి నువ్వేమంటావ్?'

'అంతవరకూ ఆ కరుణావిభవుడైన మధుసూదనుణ్ణే ప్రార్థించు కుంటానక్కా! ఇకనైనా డాక్టరుగారి జీవితాన మల్లెలు విరియాలని నవ్వులు పండాలనీ వెన్నెల నిండాలనీ—'

'అమ్మ దొంగా! ఎంత ఆశ! అందులో నీకూ సగభాగం వుందనా! అంత అందమైన కోరిక కోరుకున్నావు!' పరిహాస మాడిందామె.

ఆ మృదువైన పరిహాసోక్తి అనూరాధ హృదయాన ఆనందాన్ని చిందులు వేయించింది. మధురానుభూతు లెన్నింటినో సృజించింది మనస్సున.

* * *

రాజా, అన్నపూర్ణమ్మగారు వచ్చారా నాడు. క్రింద ఖాళీగావున్న రెండుగదుల్లో వుందామని నిశ్చయించుకున్నారు. అనూరాధ రాజాను కాలేజీలో జాయిన్ చేయాలని నిశ్చయించుకుంది. తల్లితో తన మనసున దాగివున్న మధుర రహస్యాన్ని చెప్పివేసిందా మరునాడే—

'అమ్మా! హరికృష్ణగారి జీవితం నామూలాన ఆనందాన్ని నింపుకుంటుందని తెలుసుకున్నాను. నిర్మలమైన అంతరంగం ఆయనది. అందుకే యిన్ని అభాండాలనుకూడా సహించి నీ కూతురిగా ఆయనకు తోడుగా నిలిచి నడిచిపోవాలని అనుకుంటున్నానమ్మా! అందుకు నీనుంచి తప్పకుండా ఆశీస్సులు లభించుతాయనే నమ్ముతున్నాను.'

'నాకు తెలుసు! కన్నా! మంచితనానికి నా తల్లి మనస్సు మందిరమేనని. ఈసంధ్యా సమయాన అంతకన్నా ఆనందం నాకేముంటుందమ్మా!' ఆ అనురాగమయి అంతరంగం ఆనందంతో నిండిపోయింది.

'చూడమ్మా! ఒక మాట! రేపో మాపో డాక్టరుగారి అత్తయ్య వస్తుంది. ఆవిడ నీ యీ [illegible] లవే వస్తోంది. ఆ అనుమానభారం నా హృదయాన నిండివున్న నిర్ణయానికి అడ్డానా అల్లలేదు. కానీ నీ మాతృ హృదయం బాధపడ[illegible]. అందుకు నన్ను [illegible]. ఆ [illegible] నాకోసం నవ్వుతూ వుండాలమ్మా!' అన్నది అనూరాధ.

బరువుగా నిశ్వసించిందా మాతృమూర్తి సమాధానంగా.



శారద, అన్నపూర్ణమ్మగారు వచ్చారని తెలియగానే చూడవచ్చింది. ఆమె శారదను చూడగానే ఆప్యాయత విరిసేట్టు నవ్వింది వాత్సల్యంగా రమ్మని ఆహ్వానించుతూ. శారద ఆమెను 'అమ్మా' అనే సంబోధించుతోంది.

'అమ్మా! అనూరాధపైన కొండంత బరువు వుంచవలసి వచ్చింది. ఎప్పుడో నీతో చెప్పాలనుకున్నాను. కానీ అనూ మనస్సున ఏ వూహలు వూయలలూగుతున్నాయో తెలియనేలేదిన్నాళ్ళ! అందుకే ఆలస్యం జరిగింది. క్షమించగల అమ్మవనే అంత భారాన్ని నీ అంగీకారాన్ని అందుకోకుండానే చెల్లాయిపైన వుంచాను.' అన్నది శారద.

'పిచ్చి తల్లీ! ఏ అక్క, చెల్లెలి జీవితాన మల్లెలు విరిసి, వెన్నెల నిండాలని కోరుకోదు?! అందులో కోరరానిదేముందమ్మా! నీ లాంటి అక్క 'అనూ'కి దొరికినందుకా మాధవుడికి వేల నమస్కారాలు చేస్తున్నాను. పిచ్చి వూహలతో, అపోహలతో అనురాగాన్ని దూరం చేసికోకూడదు. అనూరాధ నా కూతురే గాదమ్మా! నీ చెల్లెలని కూడా గుర్తుంచుకో.' ఆప్యాయత వెల్లివిరిసిందా మాతృమూర్తి కంఠాన.

ఆ సమాధానం శారద కనుల విందుగా ఆమెయెడల గౌరవాన్ని పెంచింది. అనూరాధతో మాట్లాడి వెళ్తానంటూ లోనికి వెళ్ళిందామె. అనూరాధ నో లావుపాటి

ఆరాధన

పుస్తకాన్ని ముందువేసుకుని కుస్తీ పడుతోంది కూడికలతో. శారద రాకను గమనించనేలేదామె. వంగి చూపింది శారద.

అంతే! ఆమె ప్రాణవులా స్తంభించి పోయింది. ఎంతో పెద్ద కమల ముందు నక్షత్రాల్లా మెరుస్తూన్న అంకెలే కన్పించుతున్నాయి. ఎప్పటికో ఆశ్చర్యాన్నుంచి తేరుకుని అన్నది—

'అనూ! ఇదా నువ్వు ఇన్నాళ్ళనుంచీ వ్రాస్తూన్న చిత్రగుప్తుని చిట్టా! నేనేం వ్రాస్తుందా అని అనుమానించుతూనే వున్నా నెప్పటినుంచో. ఈ లెక్కలు ఎవరికి ఎపుడు చూపించుతావో కొంచెం చెప్పమ్మా! జీవనసర్వస్వాన్నీ నీ చేతుల్లో వుంచిన మనిషి నిన్ను పైసాతోసహా ఏం చేశావని నిలబెట్టి ప్రశ్నించుతాడని అనుకుంటున్నావన్నమాట! అంతేనా?'

'అక్కా! కోపం వద్దు. నా మాట విన్న తరువాత తప్పు వుందని భావించితే శిక్షించు. ఆ హక్కు నీ కెప్పుడూ వుంది. ఇది లోకం, అయిన పిచ్చి మనిషి! నీరజ మనుషుల్లో లెక్కగాదు. అందుకే ఆస్తికోసం ఆశించి ఆ డాక్టర్ని పెళ్ళాడింది అనగలదీ గుడ్డిలోకం. అదీగాక అమ్మా, రాజా యిక్కడే వుంటున్నారు. ఆ అపోహకు వాళ్ళ స్థితికి బలాన్ని అందించుతుంది. అందుకే ఎపుడు, ఏందుకు ఎంత ఖర్చుపెట్టేనదీ వివరంగా వ్రాస్తున్నాను. తప్పేనంటావా? అక్కా?!'

'అనూ! నిజంగా నాకెంతో ఆనందంగా వుందమ్మా! నా కింత అపురూపమైన, అనురాగమయి, చెల్లెలిగా లభించుతుందని కలలో కూడా అనుకోలేదు. బావ నిజంగా ధన్యుడౌతాడు నీ సహచర్యంతో.' ప్రశంసించింది శారద.

'ఇదిగో! అనూ! మన వంశంలోకి రేపే ఆ తారాజువ్వ దిగుతోంది. అంటే అర్థం తెలియడంలేదు గదూ! తారాజువ్వ అంటే శకుంతలమ్మగారు. బావ మేనత్తగారన్నమాట. నెల్లూరినుంచి వచ్చిన స్నేహితురాలికి కన్పించి చెప్పిందట. ఈ యింటిని స్వర్గంగా మార్చివేస్తుందట ఆ మహా యిల్లాలు' వ్యంగ్యం స్ఫురించిందా మాటల్లో.


'అనూరాధపై మరో గాలివాన. రాళ్ళతోసహా యుద్ధానికి తయారై వస్తోందన్న మాట! సరే! రానివ్వు! గెలుపు ఎవరిదో చూద్దువుగాని.' పెదవులపై మందహాసరేఖ మెరుపులా మెరిసింది.

శారద వెళ్ళిపోయిన తరువాత ఆలోచనలు చుట్టుముట్టాయి అనూరాధను. ఏ క్షణాన హరికృష్ణ ఆ అనురాగమయి జీవితాన అడుగుపెట్టాడోగానీ అప్పటినుంచీ ప్రశాంతత పారిపోయింది నిశ్శబ్దంగా. అంత బాధనూ ఏ మధురమూర్తికోసం ఆమె మనఃస్ఫూర్తిగా భరించుతూందో ఆతడు పిచ్చితో మరోలోకంలో విహరించుతున్నాడు.

మనస్సువిప్పి చెప్పనీయడు. చెప్పినదెంత మధురమైనదైనా చెవిని వేసుకోడు. కనులలో కమలుంచి 'రాధా! నువ్వెవరివి? నాకేమౌతావు?' అంటాడోసారి అనురాగంకోసం పరితపించుతూ.

ఆమె పెదవులనుంచి అక్షరం రాలోతుంది. 'అను! నాకు తెలుసులే! నువ్వు నువ్వే! నేను నేనే! అంతే! నేనూ + నువ్వూ = నవ్వులు + పువ్వులు అయితే బావుంటుందిగదూ! అయినా అలా ఎందుకు జరుగుతుంది. నువ్వు నాతోనే వుంటావని నమ్మకం లేదుగా!' అంటాడు.

ఆమె మనస్సున కదలుతూన్న తీయని వూహలు చెల్లాచెదరై పోతాయి ఆ దోరణితో. బరువుగా నిట్టూర్చి సంభాషణ



మరోసారైతేను మళ్ళీ వస్తుంది!

* * *

అనూరాధ కాఫీ 'కప్'తో హరికృష్ణ గదిలో అడుగు పెట్టబోతూండగా పెద్దగా రోదన వినిపించింది నాకిట్ల—

'అయ్యో! రామా! నా బంగారు తండ్రికి ఎంతగతి పట్టిందే! పండులా వుండేవాడమ్మా! ఈ నాయనారి పిచ్చి ఎక్కడ ముంచింది? భగవంతుడా రోరలా వుండేవాడివి తండ్రీ! అయ్యో! అయ్యో! ఎంత చిక్కిపోయాడు నాబాబు! ఈ మాట విన్నదగ్గరనుంచీ ముద్ద మింగుడు పడలేదంటే నమ్మ! చిక్కి శల్యమైపోతున్నాను నాయనా! ఎప్పుడూ నీమీదే బెంగ! నువ్వే కళ్ళల్లో మెదులుతున్నావు! నా చిట్టితండ్రిని యీ పాపిష్టి కళ్ళతో ఎప్పుడు చూస్తానా అని ఆరాటపడి పోయాననుకో! నాయనా!' అంటూ ఆ మహాకాయం లోనికివచ్చి బుడిబుడి దీర్ఘాలు తీస్తూ కళ్ళు వత్తుకుంటూ, అటూ ఇటూ చూసి మరింత పెద్దగా అరుస్తూ హరికృష్ణకి వూపిరి సలపనీయకుండా అతనిని గుండెల కదుముకుంది.

ఆవిడే 'శకుంతలమ్మ!' అని గ్రహించింది అనూరాధ.

'ఏదమ్మా! కాఫీయేనా? ఇలా ఇయ్యి తల్లీ! ప్రాణం కడబడుతోంది. ప్రొద్దుటనుంచి పచ్చిగంగ ముట్టుకోలేదంటే నమ్మ! ఎప్పుడు వచ్చి నా తండ్రి హరిని చూస్తానా అన్న ఆరాటంతో వచ్చి పోయాననుకో—' అనూరాధ చేతిలోనుంచి గ్లాసు తానే అందుకుని గడగడా సగంలా రెండు గుక్కల్లో గ్లాసుడు కాఫీని పూర్తి చేసింది.

'అమ్మా! ప్రొద్దున నా బాబు బుద్ధిగా తిన్నావురా! స్వీట్స్ రెండు కవుళాలన్నా కూడా తిన్నావురా!' అన్నది చిట్టి అమ్మ కొంగులాగుతూ.

ఆరేళ్ళ ఆ పాప సిగ్గాన్ని బయట పెట్టినా నిదానంగానే సాగిపోతోం దామె సంభాషణం.

ఆవిడ మహా ... మనుష్యులైనా కన్పించడంలేదు. రోడ్డురోలులో మూడో వంతు లావుగా, పొట్టిగా, చిన్నకళ్ళతో చూడగానే ఎంత గంభీరత ప్రదర్శించుకున్న కనుమరుగైనా శతపుట్టి స్వాప్నం దాని ఆకారం.

మాటలు పెద్దగా, వెడంగా వున్న పళ్ళ మధ్యనుంచి పోటులాంటి చిన్నగుహలో నలిగిపోలేక తటాలున బయటకు దూకుతున్నాయి 'బ్రతుకు జీవుడా!' అన్నట్టు.

కట్టుకున్న పట్టుచీర ఆమెహోదాను నలువైపులకూ ఆడంబరంగా చాటుతోంది పెద్ద జరీ అంచుతో, పూలతో. కాని ఆ వసుపురంగు చీర అందమే పోయిందా మహాకాయం చుట్టూరా ప్రదక్షిణం చేయగానే.

వచ్చినప్పటినుంచీ ఎవరూ కోరకుండా, ఆయాసం అనంతైనా లేకుండా అవిరామంగా సానుభూతిని వర్షంలా కురిపించుతూనే వుందా మహాతల్లి.

హరికృష్ణ ఆమెనంక శిల్పమయిపోయినట్టు చూస్తూండి పోయాడు.

అనూరాధ మళ్ళీ వంటగదిలో తన పనిలో లీనమైపోయింది. అన్నపూర్ణమ్మగారు వంట చేసుకుంటూ భాగవతాన్ని వింటోంది. రాజాకు ఎంతగా ప్రయత్నించినా సవ్యాగతం లేదు.

ఓపిక వున్నంతవరకు వాగ్ధారని అవిచ్ఛిన్నంగా ప్రవహింపజేసి, అలసిపోయాననుకున్నదేమో, అనూరాధ దగ్గరకు వెళ్ళి కూర్చుంది.

హరికృష్ణ గురించి మళ్ళీ ప్రశ్నించనే లేదామె. అనూరాధగురించి ఆరా తీయడం ఆరంభించింది ప్రఖ్యాత అపరాధ పరిశోధక శిఖామణిలా. అన్నపూర్ణమ్మగారు అక్కడే వుండడం బావుండలేదన్నది.

మీకు కొత్తవాళ్ళని చూస్తే బిడియమా?

మీకు కొత్తవాళ్ళతో కలిసి తిరగటం చేతకాదేమో — మీరు సంఘంలో అందరితో సమానంగా తిరగలేరని భయపడుతున్నారేమో! అంటే బిడియం మిమ్మల్ని లోబరుచుకుంటోందన్నమాట.

'కొత్తవాళ్ళతో పిచ్చాపాటీ అసలే చేతకాదు నాకు. మాట్లాడకుండా ఉంటే ఏ చిక్కూ ఉండదు, ఎవరూ నన్ను పట్టించుకోవట్లు తక్కువగా చూడలేరు. నా వయస్సు 30— నా సొంత కుటుంబంవారికే నేను దూరం అయిపోయాను. నేను ఎవరినీ ప్రేమించలేదు, ఏ అమ్మాయినీ వరించలేదు. ఎప్పుడయినా విచారంగా ఉంటే ఇంట్లో కూచుండిపోతాను, అంతే...' అంటాడు ఒకతను.

కొందరికి అంత బిడియం ఎందుకు వస్తుంది? ఒక అబ్బాయికి నత్తి ఉండవచ్చు; ఒక అమ్మాయి మొహం తొందరగా రంగులో మారిపోతూ ఉండవచ్చు. ఇద్దరికీ అవతలి 'జాతి' వారిని కలవటానికి సిగ్గు. క్రమంగా వారు ఒంటరివాళ్ళయిపోతారు. వీలయినంత దాకా తమ సొంత ప్రపంచంలోకి వెళ్ళి దాక్కుంటారు. తమకంటే అందరూ తెలివిగలవాళ్ళు, బాగా అలంకరించు కుంటారు, సభ్యత తెలిసిన వాళ్ళు అని బాధపడుతూ ఉంటారు.

ఈ న్యూనతాభావంవల్ల వాళ్ళు అవతలివాళ్ళమీద వీలయినంత దాకా ఆధారపడకుండా ఉందామని ప్రయత్నిస్తారు. దీనివల్ల వారి అహంభావం పెరుగుతుంది.

మరి దీనికంతా 'చికిత్స' ఏమిటి? బిడియంవల్ల న్యూనతాభావం, న్యూనతాభావంవల్ల మనమంటే మనకే హాని కలగవచ్చు. ముందు చెయ్యవలసింది తక్కినవాళ్ళతో కలవటం. వీలయినంతమందితో స్నేహం చెయ్యటం. ఇవి రెండూ బిడియానికి మంచి మందులు!

సమాజంలో తిరిగినకొద్దీ అవతలి వాళ్ళలోటుళ్ళు కనిపించి న్యూనతాభావం తగ్గవచ్చు. ఇదీ మంచి మందే...

—జాన్ న్యూకోర్డు (పా.వ.కే.)

'మా హాంకీ నీకూ బాంధవ్యం లేదుకనుక నువ్విలా ఈయింట్లో వుండడం నాకే మాత్రమూ నచ్చలేదంది. హరికృష్ణకు యిక నయం కాదని తేల్చివేసింది. కొంత సేపు సానుభూతి ప్రదర్శించి' మరికొంత సేపు 'ఆస్తిని గురించి 'ఏమైపోతుందో' నని 'బెంగగా వుంది' అన్నది.

అనూరాధ ఆ వుపన్యాస సారాంశాన్ని అర్థం చేసికొంది. కానీ పెదవి మాత్రం కదుపనే లేదంత సేపు. నిస్సంకోచంగా తనను గురించి అంతగా విమర్శలను కురిపించు తున్న ఆ పక్కకేసి చూడనైనా చూడ లేదామె. కాఫీ తయారుచేసి హరికియిచ్చి వచ్చి తనపనిలో లీనమైపోయింది.

వంట పూర్తికాగానే భోజనం వడ్డించ మని ఆదేశించింది శకుంతలమ్మగారు.

'వంకాయ వేపుడు బావుందమ్మడూ! కాకరకాయపులుసు ఎంత కమ్మగావుందీ! అబ్బ! మా వంటవాడూ వున్నాడు! ఎందుకూ! తగలెయ్యనా? అన్నికూరల్లో కారం తప్ప మరోటి వెయ్యడనుకో!

ఆరాధన

వానెల మాయింట్లోవుండి కాస్త వాడి కూడా నేర్పుతల్లీ! వచ్చి నీకడుపున వుడ తాను.' అన్నదామె. ఆ చివరిమాట తనను అవమానించడానికేనని గ్రహించి అనూరాధ ఆమెవైపుచూసి తలవంచుకుని అన్నది సౌమ్యంగా—

'అమ్మకు ఒకరి యింటికి వెళ్ళి నవ్వించుకోవడం నచ్చదండీ!'

శకుంతలమ్మ నిర్ఘాంత పోయింవా వ్యంగోక్తి వినగానే. సమాధానంకోసం వెతు క్కుంటూండి పోయింది.

మధ్యాహ్నం కాగానే నడుంవాల్చి గురక పెట్ట సాగిందామె. అనూరాధ, హరి కృష్ణకు భోజనంవడ్డించి తానుకూడా తిన్నతర్వాత పేపరుచూస్తూ కూర్చుంది. హరికృష్ణకూడా నిదురబోతున్నాడు.

'అమ్మాయ్! కాస్త ఆ 'ఫ్లాస్కు' అందుకోమ్మా! కాఫీ లేకపోతే నా ప్రాణం నిలవదు!' అంటూ లేచింది శకుంతలమ్మగారు.

'అది అయ్యగారి కాఫీ! అమ్మగారూ! మీ క్కావలితే రాధమ్మ నడగండి!' అన్నాడు నౌకరు జోగులు.

'మధ్యలో రాధమ్మగారి పెత్తనే మేమిట్రా! బోడిపెత్తనం! హరి నా మేనల్లుడు. ఈ యింట్లో సర్వాధికారాలు నావే! ఎవరడ్డు వస్తారు నాకు!' యుద్ధం ఆరంభమైంది.

పేపరుమీదినుంచి దృష్టి మరల్చనే లేదు అనూరాధ. ఆమె అలా మౌనంగా వున్నందు కెంతో ఆగ్రహం ఆవేశించింది శకుంతలమ్మగారికి. అందుకే లేచి వెళ్ళి ఫ్లాస్కులోవున్న కాఫీ అంతా వంచుకుని తాగివేసింది.

అనూరాధ కూర్చున్న చోటునుంచి కదలనే లేదప్పటికీ. తాను చేసిన పనికి ఎదురుగా బాణాలు విసరబడతాయని వూహించిందామె. కానీ అప్పుడు మరింత నిశ్శబ్దత ఆవరించింది వాతావరణాన్ని. అనూరాధ, పేపరు మడిచి టేబిల్పైన వుంచి, పడకకుర్చీలో వెనక్కువాలి కళ్ళు మూసుకొంది.

శకుంతలమ్మగారు ముఖం కడుక్కొని చీర మార్చుకుని, కాస్త పడుకోమ్మా అని చెప్పి ఎక్కడికో బయల్దేరింది.

హరికృష్ణ గదిలోకి వెళ్తూండగా అన్నది అనూరాధ.


'ఆయన నిద్రబోతున్నారు. మధ్యలో మెలకువ వస్తే ఎదుటవున్నవాళ్ళని చిత్ర వధ జేస్తారు.'

'ఇదిగో అమ్మాయ్! ఏమిటి? నీ వుద్దేశ్యం అసలు? నే నెవరిననుకుంటు న్నావ్? శకుంతలమ్మని! హరికి మేనత్తని. ఆ! అత్తయ్య నెలా గౌరవిం చాలో మా హరి కెవరూ చెప్పనక్కరలేదు తల్లీ!' వెటకారంగా అన్నదామె.

అనూరాధ మౌనం వహించిందాపైన. విజయగర్వంతో లోన అడుగు పెట్టింది శకుంతలమ్మ.

అదివరకా గృహాన ఏన్నోసార్లు తిరిగిన దవడంవలన ఆమెకే వస్తువు ఎక్కడ వుండేదీ తెలుసు. అలమారు తెరిచి ఏదో వెతుకుతూండగా తాళంచెవులగుత్తి ఆమె చేయితగిలి క్రింద బడింది. వంగి తీసిక్కో

మీ కంపెనీ కత్తెర్లు ఇదివరకటంత బాగా పని చెయ్యడం లేదుసార్! పదును ఇంకా బాగా ఉండాలి!



తోసిందామె.

'ఇదిగో! మహాతల్లీ! నిన్నెవరు ఆహ్వానించారీ స్వర్గంలోకి? రాక్షసులకీ యింటిలో ప్రవేశం నిషేధించబడిందని తెలియదూ? ఏమిటలా చూస్తున్నావ్? మింగేస్తావా? ఏదీ! ఆ నోరు తెరువు! అవును. ఇద్దర్నీ మింగివేస్తాననుకుంటానే సుమా యానంగా. అల్‌రైట్! వెళ్ళు! ఊఁ! ముందు యిక్కడనుంచి వెళ్ళిపో! వెళ్ళవా!' సిరాబుడ్డి అందుకున్నాడు నిద్రనుంచి లేచిన హరికృష్ణ.

'అరే! నేను నాయనా! మీ అత్తయ్యను! శకుంతలమ్మ అత్తయ్యను!' బంధుత్వాన్ని గుర్తుకు తెస్తోందామె.

'అందుకే ఈ శిక్ష! మరి యిన్నాళ్ళూ ఎక్కడ దాక్కున్నారో! అత్తగారు! చూడు! అత్తయ్యా! ఈ యింక్‌ఫిల్లర్ ఎంత అందంగా నర్తించుతుందో!' ఆ డాక్టరు యింకు ఫిల్లర్ తీసికొని ఆమె ముఖంమీదికి సిరా చిమ్మసాగాడు. ఆమె తప్పించుకోవాలని ఏవైపుకు వెళ్ళినా అతడు వదలనే లేదు. పూర్తిగా ఆమెముఖం సిరాతో తడిసి నల్లగా, వికృతంగా, అసహ్యం పుట్టించేటట్లు తయారైంది.

'గుడ్! వండర్‌ఫుల్! మై డియర్ అత్తగారూ! ఎంత అందంగా వున్నారో! అద్దం చూశారా! ఆహా! రంభ! ఊర్వశి! తిలోత్తమ! రాధా! వో పారిజాతా! మన యింట్లో వో అప్సరస ప్రత్యక్షమైంది! చూడు!' హరికృష్ణ విరగబడి నవ్వుతున్నాడు ఆమె ఆకారాన్ని చూసి.

ఆ నవ్వు విన్పించి అనూరాధ లేచి వచ్చింది. ఆమె పెద్దగొడవ జరుగుతుందని ముందే హెచ్చరించింది. అందుకే వెంటనే లేచివచ్చింది. శకుంతలమ్మగారిని చూడగానే అనూరాధకూడా నవ్వాగలేదు.

అనూరాధను చూడగానే గభాలున ఆ గదిలోనుంచి విసవిసా నడిచి వెళ్ళిపోయిందామె. సిగ్గుతో కుంచించుకు పోయింది.

ముఖాన్ని శుభ్రంగా కడుక్కొని వచ్చింది. హరికృష్ణ యింకా నవ్వుతూనే వున్నాడు అనూరాధ ప్రశ్నించింది గంభీరంగా—

'ఎందుకలా చేశారు? పెద్దవాళ్ళ మీద సిరా పోయవచ్చా!'

'మరి నేను వెళ్ళిపొమ్మంటే ఎందుకు వెళ్ళలేదు! అత్తయ్యట! నా నెత్తిమీదికి ఎక్కి కూర్చుంటుందట!' అతని ఫిర్యాదులో యదార్థం వుందని గ్రహించింది.

అలమారు తెరిచి చూసిందామె. తాళపుచెవుల గుత్తి లేదు. బీరువాతీసి డబ్బు తీసికోవలసిందని తెలుసుకుంది అనూరాధ. ఆయింటిలో ఆమె ఏనాడు కాలు పెట్టినా మళ్ళీ వెళ్ళేవరకూ హరికృష్ణ యిష్టాయిష్టాలు గమనించకుండానే డబ్బు తీసికొని ఖర్చు పెడుతుందని నౌకరు జోగులు చెప్పడంతో క్రితంరోజున బీరువా తీసిన చప్పుడయింది. అనూరాధ వెంటనే వెళ్ళింది. శకుంతలమ్మగారు నోట్లకట్టలోనుంచి వంద రూపాయల నోట్లను ఐదు తీసుకొంది.

'డబ్బు తీసికొనేముందు అడగడం మంచిది. పోనివ్వండి! ఈ కాగితంమీద సంతకం చేయండి. మీరెంత తీసుకున్నదీ వ్రాయండి.' అన్నది అనూరాధ ఓ పుస్తకాన్ని ఆమె ముందువుంచి.

'అంత ఖర్మ నాకింకా పట్టలేదు! ఇది నా మేనల్లుడి సొమ్ము! ఎవరో లెక్క అడిగితే నేనెందుకు చెప్పాలి? సిగ్గులేని వాళ్ళు ఎన్నైనా చేస్తారు!'

'నిజమే! మీరన్నమాట! అభిమానాన్ని కూడా చంపుకుంటారు కొందరు డబ్బు కోసం. అందుకు సిగ్గుపడవలసిందే!' సూటిగా విసరబడింది బాణం.

తేలుకుట్టిన దొంగలా తలెత్తిందామె తడబడుతూ.

ఐదువందలూ అందుకుని తిరిగి బీరువాలో దాచివేసింది అనూరాధ. బీరువా మూస్తూ అన్నది—

డాక్టర్ కబుర్లు

ఎక్స్‌రే (కిరణా)లు హానికర మయినవా?

డా. ఎడ్వార్డ్ జెల్లర్ సుప్రసిద్ధ అమెరికన్ శాస్త్రజ్ఞుడు; కిరణ ప్రసారాలని గురించి ఆయనకన్నా ఎక్కువ ఎందరికో తెలిసి ఉండదేమో! ఆయన ఈ క్రింది కథని చెప్తూ ఉంటాడు—

ఆయన సోదరికి 'థయిరాయిడ్' గ్రంథికి సంబంధించి జబ్బుచేసింది. చికిత్స ఆపరేషన్ ద్వారా, లేదా రేడియో ధార్మికశక్తి కల 'అయోడిన్' ద్వారా చెయ్యొచ్చునన్నారుట డాక్టర్లు. రెండవదే మంచిదని డా. జెల్లర్ అన్నారుట.

ఆయన తల్లి మాత్రం 'రేడియో ప్రసారాల' ప్రమాదం గురించి భయపడి శస్త్ర చికిత్స శ్రేయం అని వాదించటంతో డా. జెల్లర్ అతి కష్టంమీద ఆమెతో వాదించి ఆమెని ఒప్పించారుట.

ఎందరో కిరణ ప్రసారాలు, అణ్వస్త్రాలు—వాటిని గురించి వదిలి ఎక్స్‌రే (కిరణా)లు తగిలితే ఎంతో ప్రమాదం అని



5.

భయపడుతూ ఉంటారు. ఈ భయాలు అనవసరం అని చెప్తూ ఈ కథని ఉదహరిస్తూ ఉంటారు డా. జెల్లర్.

(కాపీరయిటు)

'ఆ డాక్టరుగారెవరు?' అడిగారు
చేయడానికి ఒప్పుకుంటారు గాని, దొరల్లాంటి దొంగలకు ... లాంటి కొంతమంది ఉండనివ్వరు. ఇప్పటికే వింతోదన్న మర్యాదమార్గం అయిందని చెప్పింది శారద అత్తయ్య! డాక్టరుగారి అందమైనంతలో కొన్ని కవిత్వసామాన్లని చెప్పేదు తోసుకుంటారా. అందుకే ఎంత జాగ్రత్త!' కనుబొమలెగరేసి మాటల మధ్యలో మళ్ళీ లేకుండా పారిపోయింది. ఆ విచిత్ర వ్యంగ్యోక్తులు అనూరాధని గ్రహించింది. విస్మయంగా తోటల్లోకి వెళ్ళిపోయింది అనూరాధ. జరిగిన సంగతంతా శారదకు తెలియజేసింది నిన్నటిదాకా.

మరో రెండు రోజులదాకా శకుంతలమ్మ గారి పోరూ, తెంపూ ఏదీ లేదు. అప్పుడు బ్రాహ్మణ్ణు ప్రాణాధికంగా ... మనసి లా జగుపించడం లేదేమో, మాటవరుసకైనా పలుకరించడం లేదు. అది ఎందుకో వింతగా ఉండిపోయిందో అనూరాధకి అర్థంకావడం లేదు.

మూడోరోజు ... ఉదయం ... కాలాగింది. హరికృష్ణ బావమామ్మ, ఆరువారమీదుగా పెద్దలు ప్రవేశించారు.

ఆరాధన

అనూరాధ ఏదో పెద్ద దండయాత్ర జరుగబోతోందని గ్రహించింది.'

'రండి! బాబాయ్! ఎన్నో రోజులయింది మిమ్మల్ని చూసి!' ఆహ్వానించింది అనూరాధ.

అతడామె ఆహ్వానాన్ని విస్మరించుకుని విశ్రాంతికోసం కుర్చీని ఎక్కి 'కాఫీ తీసుకురా!' అన్నాడు.

'ఆ! పెద్దలుగారూ! మీకు జరిగినదంతా చెప్తానుగా! హరికృష్ణ పిచ్చి పోదని డాక్టరుగారే వ్రాసి ఉన్నారు! ఇదిగో! చూడండి! నిరజ నా పోషణలో వుంటుంది. పిచ్చి నిక్కిందని ఎవరైనా అనిపిస్తే కాదేమనడం మీరన్నట్లు, అందుకే ఇదిగో దస్త్రాలు! అన్నీనంతా నా పేరున మార్చండి. పాపం! ఎలా అయిపోయిందో చూడండి! మా హరి కుటుంబం!' సానుభూతిని ప్రదర్శించారాయన.

అనూరాధ విభ్రాంత అయింది ఆ మాట వినగానే. ! అప్పపైనే దండయాత్ర

'అనుకోకుండా ఆలోచనల్లో, పోలికలో సంతకం చేస్తావా నరిసిస్తాలో.

'బాబాయిగారూ! ఒక్కమాట! నాకో సందేహం వచ్చింది. హరికృష్ణగారికి పిచ్చి పోదని ఏ డాక్టరు వ్రాసియిచ్చాడు? ఏదీ నాకొకసారి చూడనివ్వండి!' అన్నదామె.

'మధ్యన నువ్వెవరివి? మహాతల్లి!'

'మీకన్నా దగ్గరి బంధువునే అయినట్టి!'

'అహా! ఏమిటో?! ఆ దగ్గరి బంధుత్వం!' వ్యంగ్యంగా దూసుకు వచ్చింది.

'ఆ పిల్లకోసం మాత్రంగాదు.' మరుక్షణంలో విస్ఫోటనంలా ఆ పెద్ద మనిషి మాట వినగానే.

'మరి తెలుసుకోమా! చూడండి పెద్దలుగారూ! హరి పిచ్చివాడు. నిరజా కాపురం చేయడం లేదు. ఎవరైనా పిచ్చివాళ్ళని పెళ్ళాడతారా? ప్రేమించుతారా? లోకంలో ఎక్కడైనా విన్నామా? ఈ వింతని?' న్యాయవాదిలా ప్రశ్నించాడాయన. నగర్వంగా మీసాల్ని మెలివేసుకుంటూ అనూరాధవంక చూస్తూ విచిత్రంగా నవ్వాడు.

'మనసులో ఉన్న బాధల్ని ఆపినాడని వాళ్ళకి ఎంతగానో వుంటుంది మీరన్నట్లు. కాని మానసిక వ్యాధి వున్నవాళ్ళు దీన్ని వింత అనలేరు. అనుకున్నా.'

'సరే! రానివ్వండి సమస్యలు! హరికి ఏ వైద్యుడంటి చూపారు? చెప్పండి.' మెల్లగా ఆ ప్రశ్నించారతను.


'పస్తులతో అనురాగ బంధం పైని ముంచి!' కంటూ ప్రేగించినామె కరం.

'ఆ! విన్నారా? పెద్దలుగారూ! ఈ అమ్మాయిగారికి పిచ్చి పట్టినట్టుందే అచ్చం మాటల్లో!'

నవ్వుతూ మధ్యలో అన్నారు వారు—

'సరే! ఒప్పుకుంటాం మీ మాటని! ఏదీ నా దస్త్రాలు మాయింటు మా హరికి రుజువు అనుభవిస్తాడవి!'

(ఇంకా ఉంది)





'పదిహైసలుంటె ఇవ్వ బ్లేడు తెప్పిస్తాను.'

పుల్లలు పుల్లలుగా ఇవతలకు పొడుచుకొచ్చిన గడ్డాన్ని దినదినానికి పీక్కుపోతున్న ముఖాన్ని అద్దంలో చూసుకుంటూ ప్రక్కనే బియ్యం ఏరుతున్న భార్య నుద్దేశించి మెల్లగా అన్నాడు ప్రకాశం. ఈ విషయాన్ని వెళ్ళగక్కడానికి ఎంతో సేపటినుండి తటపటాయిస్తూ, మనస్సులో ఉత్పన్నమవుతున్న అనుమానాల్ని అంచనా కడుతూ, గత్యంతరం లేక, సంశయపడుతూ అడిగాడు ఆమె సమాధానం కోసం అతను ఎదురు చూస్తూ.

అతని మాటలు విని విననట్టు మౌనంగా వుండిపోయింది సరళ. మనస్సులో విసుక్కుంది. సంపాదనేమీ లేకపోయినా బ్లేడులకు, సిగరెట్లకు, ఇస్త్రీ గుడ్డలకు డబ్బులు అవసరం. ఇలా ఎంత కాలం అడుగుతాడో, ఎంతకాలం తను ఇవ్వాలో అర్థం కావడం లేదు. ఒక్క జీతంమీద నాలుగు జీవితాలు గడవటం కొంత ఇబ్బందిగానే వుంటుంది మరి. ఈ మాత్రం విచక్షణ వుండగలిగితె సంతోషించేదాన్నే. ఇలా తనకు తానే మనస్సులో తర్జనభర్జనలు చేసుకొనసాగింది. అక్కడినుండి లేచి బియ్యం స్లాబ్ మీద కెక్కించింది.

ఆమెనుండి ఎలాంటి సమాధానం రాకపోయేసరికి నిట్టూర్పు విడుస్తూ అకారాన్ని మంచంమీదకు వాల్చాడు. చూపులు అంటికప్పును పరిశీలిస్తున్నాయి. అక్కడక్కడా చిల్లులపడి చెదలు పట్టిన వాసాలతో, తన జీవితం మల్లె వుంది కప్పు.

ప్రకాశం ప్రస్తుతం నిరుద్యోగి. ప్రభుత్వం వారి రిట్రెంచ్‌లో తను కూడా కొట్టుకొచ్చాడు. పెళ్ళయి నాలుగు సంవత్సరాలు కావస్తున్నాయి. పెరుగుతున్న ధరల్లాగే ఇద్దరు పిల్లలుకలిగి, పెరుగుతున్న పేదరికంలాగే వాళ్ళు దినదినానికి పెద్దవాళ్ళవుతున్నారు. భార్య సెకండరీ గ్రేడ్ టీచర్. ఇప్పుడు ఆవిడ సంపాదనతోనే సంసారం గడుస్తోంది. అందుకనే బ్లేడుకోసం భార్యను డబ్బులు అడగాల్సిన సందర్భం ప్రకాశం జీవితంలో సంభవించింది.

భార్య సంపాదిస్తూంటె తను తిని తిరగడం తన పురుషత్వానికి ఎంతో అవమానకరంగా వుంది. కాని, తను చేయవల్సిందేమీ లేకపోవడంతో విధి చూపుతున్న మార్గాన్నే అనుసరిస్తున్నాడు. అయినా తను చెయ్యవల్సిన ప్రయత్నాలన్నీ చేస్తూనే వున్నాడు. రేపోమాపోయని ఆశ చూపుతున్న ఉద్యోగం రూపు లేకుండా పోతోంది. తనకోసం మాత్రం అవసరమున్నన్ని డబ్బులు ఖర్చు చేయించుకుంటూనే వుంది.

తనమీదవున్న అక్కసునంతా పిల్లలమీద వెళ్ళగక్కుకుంటూ చిటపట లాడుతోంది సరళ. పిలవగానే రానందుకు రవిని చితక బాదుతోంది.

తన ఉద్యోగం వూడినప్పటినుండి సరళ ప్రవర్తనలో చాలా వింతమార్పులు ఏర్పడ్డాయి. దినదినానికీ ఆవిడలో పెరిగిపోతున్న అశాంతి నిస్పృహ ఆమెను పూర్తిగా మార్చివేస్తున్నాయి. భర్త అనే గౌరవం లేకుండా, తను భార్యననే విచక్షణ లేకుండా, ఆమెనుండి వచ్చే ప్రశ్నలు సమాధానాలు బహు విడ్డూరంగా వుంటున్నాయి. ఆవిడ మాటల్లో చెప్పలేనంత విసుగు, రుసరుసలు, ఒక్కమాటకు నాలుగు అర్థాలు స్ఫురించేలా వుంటున్నాయి. జీవితంలో దరిద్రమంతా తననే పీడిస్తున్నట్టు అనుక్షణమూ బాధపడుతోంది. కష్టాలన్నీ తననే ఆవరించినట్టు

వాపోతోంది. తనను చేసుకొని ఆమె ఏమీ సుఖపడలేదని, ఎదుటివాళ్ల సుఖాన్ని గ్రహించి తననుతాను నిందించు కుంటోంది.

'ఇదో నాన్న బ్లేడు.'

రవిమాటలు విని ఆలోచనలనుండి తేరుకొని మంచంమీద లేచి కూర్చున్నాడు ప్రకాశం. చేతిలోకి బ్లేడు తీసుకొని, ఎడమ చేత్తో గడ్డాన్ని నిమురుకుంటూ లేచి కిటికీవద్దకు నడిచాడు.

గబగబా వంట చేసేసి స్కూలుకు వెళ్ళడానికి ముస్తాబవుతోంది సరళ. రవి పుస్తకాలు చేతబట్టుకొని తల్లి రాకకొరకు ఎదురుచూస్తూ నిలబడ్డాడు.

వాళ్లకేసి చూస్తూ మౌనంగా వుండి పోయాడు ప్రకాశం.

కొద్దిసేపటికి అతనివేపు తిరిగి 'అన్నం పెట్టుకొని తినండి సాయంత్రం పనిమనిషి వస్తే వంటపాత్రలు తోమూలకు వేయండి. సాయంత్రం ఆలస్యంగా వస్తాను. మా హెడ్మిస్ట్రెస్‌గారి అబ్బాయి బారసాల వుంది. రెండుసావుల బియ్యంపోసి వండండి. కూర అదే సరిపుచ్చుకోవచ్చు.' చెప్పడం ఆపేసి రెండవ అబ్బాయిని ఎత్తుకొని బయటికి కదిలింది సరళ భోజనం చెయ్యకుండానే. ఆవిడ వెనుకాలే రవి కదిలాడు.

ఆవిడ వెళ్లినవేపే నిమిషాల తరబడి రెప్పవాల్చకుండా చూస్తూ బుర్రలో లేస్తున్న ప్రశ్నలకు సమాధానాలు వెతుక్కో సాగాడు ప్రకాశం. ప్రతిరోజూ తనకొరకు కేటాయించే పనులే కాకుండా, వాటిల్లో ఈ రోజు మరికొన్ని కొత్తవి చేర్చి, అక్షరాల అమలుపెట్టాలన్న ధోరణిలో వున్నాయి ఆవిడ మాటలు.

జేబులోనుండి సగానికి కాల్చిన సిగరెట్ ఇవతలకు తీసి వెలిగించుకున్నాడు. పిచ్చిగా శూన్యంలోకి చూస్తూ పరిపరివిధాల ఆలోచించుకో సాగాడు.

* * *

సాయంత్రం ఆరుగంటల ప్రాంతాన దగ్గరగా వేసివున్న గదితలుపులను తెరుచుకొని లోపలికి ప్రవేశించింది సరళ. చిన్నబాబు నిద్రపోవడంతో మంచంలో వేసింది. రవి గుడ్డలు విప్పుకోవడంతోనే ఆకలి అంటూ అరిచాడు. ప్లేటు శుభ్రంగా కడిగి అన్నంగిన్నెమూత తెరిచింది. ప్రొద్దున తాను వండిన అన్నంలో మెతుకు తక్కువ కాకుండా అంచులవరకు నిండియుంది. 'ఆయన తినలేదన్నమాట' మనస్సులో అనుకుంది. రవికి వడ్డించి దృష్టిని అతనివేపు మళ్లించింది.

శరీరంనిండా దుప్పటి కప్పుకొని గోడకేసి తిరిగి పడుకున్నాడు ప్రకాశం. వుండి వుండి శరీరం ఎగిరిపడుతోంది.

నిద్రపోయాడనుకుంది. తనూ పళ్లెంలో నాలుగు మెతుకులు వడ్డించుకుంది. వ్రేళ్లతో మెతుకుల్ని కెలుకుతుందేకాని మెతుకుల్ని నోట్లోకి చేరవేయలేక పోతోంది. మస్తిష్కంలో ఆలోచనలు మూక ఉమ్మడిగా ప్రోగవుతున్నాయి...'ఆయనెందుకు అన్నం తినలేదు? హోటల్‌కు వెళ్లుంటాడా? అయినా డబ్బులేవి? బహుశా వంట చెయ్యమని చెప్పినందుకు బాధపడి వుంటాడు. తనొచ్చేసరికి ఆలస్య మవుతుందని చెయ్యమన్నాను. ఈమాత్రానికే అలకపాన్పు ఎక్కాలా?' ఆమెలో ఉద్భవించిన ప్రశ్నలన్నిటికీ సాధ్యమైనంత వరకు తన విషయాల్లో ఎలాంటి పొరపాట్లు లేవనే వుద్దేశంతో ఊహించుకుంటూ అతని ప్రవర్తనకు అబ్బురపడ సాగింది.

తను వడ్డించుకున్న మెతుకుల్ని సగానికి పైగా నీళ్లపాలుచేసి, అతనికి ఎదురుగా యున్న చాపమీద ఆసీనురాలయింది.

అబ్బ...ఏమిటీ బ్రతుకు? తిన్న అన్నం ఒంటికి పట్టకుండా. ఇలా ఒక్కరోజు మాత్రమే కాదు. వారానికి రెండుమూడు రోజులు జరగడం తప్పనిసరి అవుతోంది. తన నోటినుండి వెలువడిన మాటలన్నీ పెడర్థంగా, పుల్లవిరుపుగా భావించుకుంటాడు. తన విషయం ఆయనకు పట్టింపులేదు. ఆయన విషయం తనకు అవసరం. తను ఉద్యోగం చేసి ఇద్దరు పిల్లల్ని, మొగుడ్ని పోషించడం ఎంత ఇబ్బందిగా వుంటుందో; ఏ స్త్రీకి ఇంతకన్నా ఎక్కువ సహనం వుంటుందో యోచించే పరిజ్ఞానం ఆయనలో మాత్రం ఎందుకుండకూడదూ...? ఆడదాని సంపాదన మీదనా మొగవాడు బ్రతికేది? అయినా ఎంతకాలం?

ఏ స్త్రీలో లేని సహనం తనలో వుందని, ఆయనవల్ల ఏ మాత్రం సుఖం లేదని ఆమె మనస్సు వాపోతోంది. చెక్కిళ్ల మీదుగా నీళ్లు జలజల కారసాగాయి.

గదిలోకి ప్రవేశించిన సరళ ఉనికిని గ్రహించి కళ్లు చిన్నగా విప్పుతున్నాడు ప్రకాశం. కాని, కళ్లమీద నుండి దుప్పటి తొలగించలేదు. బుర్రలో మళ్లీ ఆలోచనలు ప్రారంభమయ్యాయి. 'సరళ పూర్తిగా మారిపోయింది. తను ఆఫీసు నుండి రాగానే, చక్కగా ముస్తాబై చిరునవ్వులు చిందుతూ ఎదురుబడి స్వాగతమిచ్చి, కాఫీ గ్లాసు అందించి, తనను ఉక్కిరి బిక్కిరి చేసిన క్షణాలు, అలాంటి సరళ మళ్ళీ రాదు. ఇప్పుడీ సరళకీ ఆ సరళకీ మహా అగాధం ఏర్పడింది. ఆ సరళను ఈ సరళతో పోల్చుకోకూడదు. అబ్బ...ఏమిటీ ఆడవాళ్ళు ఎంతలో ఎంత మార్పు? అంటే ఆ రోజుల్లో తనను గాఢంగా ప్రేమించడానికి గల కారణాలు ఇవమిద్ధమని చెప్పలేక పోయినా, నాలుగు డబ్బులు చేతికివ్వడంతోనే మురిసిపోతూ తనను ప్రేమించేది. అయితే డబ్బులుంటేనే భర్తను భార్య ప్రేమిస్తుందా? ఇలాంటి మనస్తత్వం వేశ్యలో వున్నా ఒకొక్కప్పుడు మగాడిని చూసి జాలిపడుతుంది. మరి, భార్య కూడా ఒకొక్కప్పుడు ఇలా మారిపోవడం, అనురాగం, ఆప్యాయతలను ఉపసంహరించుకోవడం ఏ మొగాడికైనా వింతగానే వుంటుంది.

అదీ గాకుండా తను రాముడాను కివ్వెవ్ రూప్ చార్జ్ ఇచ్చేసింది. ఈ రోజు వంట చెయ్యడమనే నూతన కార్యక్రమాన్ని రూపొందించింది. ఆవకాశం ఇంకా ఏవో నూతన పథకాలు అల్లుతోంది. ఈ పను లన్నీ ఖచ్చితంగా తనతో చేయించుకోవాలన్న వుద్దేశం ఆమెలో వుంటే తను చేసి తీరాలా? ఉహూ...ఏమైనా సరే చెయ్యలేను. ఆమెలో ఇదొక రకమైన అహంకారం, ఏదో సంపాదిస్తున్న హుందా, తనలాంటి స్త్రీ ప్రపంచములో మరొకరుండరనే పద్మాసనం ఆమెలో బాగా జీర్ణించుకుపోయింది. ఆవిడ ఎంత ప్రేమాబకురాలైనా తానొక ఉద్యోగినినని పెత్తనం చెలాయించుకోవడం ఆడదానికి ఎంతవరకు సబబు? ఆవిడ మాటల్లో ఎన్నో గూఢార్థాలు, సాధింపులు, తనకేదో

[illegible] నమూ అయిన వాళ్లమీద కాని వాళ్ల మీద విరుచుక పడటం విజ్ఞుల లక్షణమా?

కొద్దిసేపటికి ముఖం మీద మంచి దుప్పటి తొలగించుకొని లేచి కూర్చున్నాడు ప్రకాశం రెండు చేతులతో ముఖాన్ని నిమురుకుంటూ.

అంతసేపటి వరకు అతని వేపే కేంద్రీకృతమైన ఆవిడ చూపులు గిరుక్కున వెనుకకు తిరిగి వీధి బయట పడ్డాయి. ఇరువురి నోటంట మాటలు పెగల్లేదు.

దీపం ఎదురుగా కూర్చున్న తను, ఆకారాన్ని కొద్దిగా ముందుకు వంచి పలక మీద వ్రాసుకోసాగాడు.

తను ప్రస్తావించ దలుచుకున్న విషయం మనసులో డంగురాయిలా తిరుగుతున్నా ఇది తన జీవితంలో చివరి యాచనగా తలంచి అడగాలని స్థిరంగా నిశ్చయించుకున్నాడు సమయాన్ని సందర్భాన్ని ఊహించుకుంటూ—ప్రకాశం.

చాలా సేపటిదాకా నిరీక్షించాడు ఆవిడ పలకరిస్తుందేమోనని. కాని, తను ఊహించుకున్నట్లు జరగకుండా భిన్నంగా జరిగింది. ముందు కూర్చున్న భంగిమలో కాకుండా ఆకారాన్ని చాపమీద వాల్చి గోడ వేపు తిరిగింది. అతని ప్రవర్తనకు నిరసన సూచకంగా. అయినా ఇది ముఖ్యమైన విషయం కాబట్టి మరి, ముఖ్యంగా తన జీవిత సమస్య కాబట్టి తనే ముందుగా నోరు విప్పుకున్నాడు.

'ఇవ్వాళ ఇంటర్వ్యూకు వెళ్లాను. తప్పకుండా సెలెక్ట్ అవుతానన్న విశ్వాసం వుంది. అయినా, మినిస్టర్‌తో ఒక ఫోన్ చేయిస్తే వచ్చే ఉద్యోగానికి చేసిన మర్యాద తగినట్లుగా వుంటుంది. అందుకని ఒక్కసారి హైద్రాబాదు వెళ్లొస్తే...'

మిగతా వాక్యాలు అతని గొంతుకలోనే మిగిలిపోయాయి. ఆవిడ మనస్తత్వాన్ని; తను చెప్పిన విషయాలపై తర్జనభర్జన చేసుకుంటూ, దృష్టినంతా ఆవిడ వైపు ప్రోగుచేసి ఆసక్తిగా చూస్తూ కూర్చున్నాడు.

అతని మాటలు ఆవిడ చెవుల్లో గింగురుమంటున్నాయి. ఒక్కొక్కటే విడి విడిగా ఆలోచించి నిట్టూర్పు విడిచింది. ఇట్లాంటివి వినడం తనకు మామూలే. ఇలా ఎన్నోసార్లు హైద్రాబాదు వెళ్లొచ్చినా నగరాన్ని చూసి రావడమే కాని, అసలు కార్యం ఒడ్డెక్కిన పాపాన పోలేదు.

[illegible] ఏముంది?

ఆమెనుండి ఎలాంటి సమాధానం రాకపోయేసరికి అయన ప్రతిపాదించిన బిల్లును ఆమె ఆమోదించలేదని స్పష్టంగా విదితమయింది. ఇక ఇప్పుడు తను చేసేదల్లా వ్రేళ్లు పిసుక్కుంటూ కూర్చోవడమే.

ఇది మంచి అవకాశం. ఈ అవకాశం జారవిడిస్తే ఇట్లాంటిది మరొకటి రావడం కలలో ఊహించని విషయం. దీని విషయం సూక్ష్మంగా గ్రహించకుండా ఆవిడ విముఖత చూపడం కొంత ఇబ్బందిగానే వున్నా, ప్రస్తుత పరిస్థితిని గుర్తుకు తెచ్చుకొని వేరే మార్గాలను వెతకసాగాడు. బుర్రలో పర్యటిస్తున్న ఆలోచనలన్నీ విసిగి వేసారి కొద్ది నిమిషాలనంతరం తిరుగుముఖం పట్టాయి. ఈ విషయాన్ని ఏ రకంగానైనా తేల్చుకోలేక అప్రయోజకుడుగానే మిగిలిపోయాడు ప్రకాశం.


సరళ లేచి కూర్చుంది ఏదో నిర్ణయాని కొచ్చినదానిలా.

ఆమెవేపు ఆశగా కళ్లు విప్పుకొని చూశాడు ప్రకాశం. పరస్పరం ఒకరొకరు చూసుకొని మౌనంగానే వుండిపోయారు.

'ఈ ఒక్కసారి ఎలాగో సర్దుబాటు చెయ్యి సరళ. పదిరూపాయల్లో వెళ్లొస్తాను. ఈ ఉద్యోగం తప్పకుండా దొరుకుతుందన్న విశ్వాసం నాకుంది. కాదనకు...' అతని కంఠంలో మాటలు తడబడ్డాయి. మాటల్లో అర్థింపు, మెత్తదనం తప్ప వేరే ఇతరత్రా ఊహించుకోవడానికి ఆస్కారమే లేదు. అతని ముఖంలో ఉట్టిపడుతున్న దీనత్వం, ఆప్యాయత ఆమె మనస్సును మార్చివేయడానికి ఏ మాత్రమూ సహకరించలేకపోయాయి.

ఇప్పుడు నన్నేం చెయ్యమంటారు? నా దగ్గర నయాపైస లేదు. ఈ నెలాఖరులో ఎవర్నడగాలి? అడగడానికైనా సిగ్గుండాలి' ఆమె నోటినుండి చాలా కటువుగా వెలువడ్డాయి మాటలు. ఆమెలో రాజుకుంటున్న అక్కసునంతా చాలా కొద్ది వాక్యాల్లో ఇవతల గుమ్మరించింది.

ఆవిడ మాటలు విని విశ్వేష్టుడైపోయాడు ప్రకాశం. నోటంట మాటలు [illegible] వాక్యాలు పలుకుతున్న దీపంకేసి



దీపం

చాలాసేపటి తర్వాత ఆమె లేచి పక్కింట్లోకి వెళ్ళి వచ్చింది. పది రూపాయల నోటును అతని ముందు వుంచి, మారు మాట్లాడకుండా వెళ్ళి చాప మీద పడుకుంది ఆకారాన్ని గోడకేసి తిప్పి.

ఎదురుగా అగుపడుతున్న పదిరూపాయల నోటుకేసి క్షణంపాటు రెప్ప వాల్చకుండా చూస్తూ వుండిపోయాడు ప్రకాశం. బుర్రలో ఉత్పన్నమవుతున్న ప్రశ్నలకు, సమాధానాలతో సరిపుచ్చుకొని ప్రయాణానికి సంసిద్ధుడయ్యాడు. మంచం దిగి గబగబా గుడ్డలు మార్చుకొని అవసరమున్న కాగితాలన్నీ భద్రంగా జేబులో దాచుకున్నాడు.

'రెండు రోజుల్లో తిరిగివస్తాను సరళ. రాత్రిపూట జాగ్రత్తగా మసలుకో. ఈమధ్య దొంగలబెడద ఎక్కువవుతోంది' భార్యనుద్దేశించి తాను చెప్పదలుచుకున్నది చెప్పడం ఆపేసి, దృష్టిని పిల్లలవేపు మరల్చుకున్నాడు. పిల్లలిద్దరూ తల్లిని వాటేసుకొని హాయిగా నిద్రపోతున్నారు. ఇక తను చేసేదేమి లేదన్న నిర్ణయానికొచ్చి అడుగులను బయటికి కదిలించాడు.

* * *

వెలుగుతున్న దీపంకేసి చూస్తూ కూర్చుంది సరళ. చెక్కిళ్ళ మీదుగా ఏకధాటిగా కారుతున్నాయి నీళ్ళు. జీవితంలో అందరిలాగా తనకు సుఖం లభించటంలేదని, తాను ఎంతో దురదృష్టవంతురాలనని ఆమె వాపోతోంది. బ్రతుకంతా ఒడుదుడుకులతో, ఏదో వెలితి, నిరాశ, నిస్పృహలు తనను ఆవరించినట్లు తలచుకొని దుఃఖాన్ని కన్నీళ్ళ రూపకంగా తీర్చుకుంటోంది.

కళ్ళముందు తనలాంటి స్త్రీ జీవితాల బ్రతుకులు మెదిలాయి.


ఎదురింటి జానకి తనలాగే ఉద్యోగం చేస్తోంది. భర్త తహసీలు ఆఫీసులో ఉద్యోగం? రెండు జీతాలతో వున్నది ఇద్దరు పిల్లలే అయినా వాళ్ళకు వచ్చే డబ్బులు సరిపోవడములేదు. జీతాలొచ్చి వారం తిరగకముందే అప్పులకోసం చుట్టుప్రక్కల ఇళ్ళమీద పడతారు. అవసరానికి తాకట్టు పెట్టుకోవడానికి వీసమెత్తు బంగారము లేదు. ఒంటిమీద ఏదైనా చెప్పుకోదగ్గ ఖరీదు చేసేవి కావు, అనుమానమూ భార్యాభర్తలకు పేచీలు.

పక్కింటి శారద కూడా ఉద్యోగం చేస్తోంది, భర్త పెద్ద హోదాలోనే వున్నాడు. ఆవిడకు ఒంటినిండా సొమ్ములు. ఇంటినిండా ఖరీదైన వస్తువులు. అద్భుగడునా నౌకర్లు నకర్లు నలుగురు సంతానం. అయినా తను ఎంతో దురదృష్టవంతురాలని ప్రొద్దస్తమానమూ కంట తడి పెడుతుంది భర్త 'తాగుబోతు' తాగినప్పుడల్లా ఆవిడను చితకబాదటం కద్దు.

వీళ్ళల్లో తను ఎంతవరకు దురదృష్టవంతురాలో, ఎంతవరకు అదృష్టవంతురాలో తేల్చుకోవాలిప్పుడు; వీళ్ళందరిలా తనకు సొమ్ములు, మేడలు, కార్లు లేకనయినా తనకు జీవితంలో సంతృప్తినే వుంది. కాని, వీళ్ళను చూస్తూ వుంటే ఏదో కారణమైన అసంతృప్తి మనస్సులో రంపపుకోత పెడుతోంది. వీళ్ళ భర్తల్లాగ తనభర్త తాగుబోతుకాదు. తనను పెళ్ళయినప్పటినుండి ఒక్కమాట అని ఎరగడు. ఇంతవరకు తను ప్రతిపాదించడం వారు బలపర్చడం జరుగుతోంది. వీళ్ళందరిలో తనభర్త చాలా అమాయకుడు. తనను గాఢంగా ప్రేమించాడు. దురదృష్టవశాత్తు మధ్యలో ఉద్యోగం పూడిపోవడంవల్ల వారిపై వున్న అసహ్యమే కాని, బ్రతుకుమీద అసంతృప్తిని ఏదో చెప్పడానికి వీల్లేకపోయినా తను అమితంగా ప్రేమించలేకపోయింది. కారణం? అంతా తనలోవున్న అజ్ఞానమే. తనకు లేనివి కావాలని, కావాలన్నవి అనుభవించాలన్న ఆత్రతయే మనస్సును పెడత్రోవన మళ్ళించి వారి మంచితనానికి దూరంగా చేసింది.

తను ఇంతవరకు ఎంతో దురదృష్టవంతురాలు. తనను అమితంగా ప్రేమించే భర్త, రత్నాల్లాంటి ఇద్దరు కొడుకులున్నారు. తనకింకా వున్న లోటేమిటి? వారికి ఉద్యోగం లేకనేనా...? వారికి ఉద్యోగం దొరకదా? ఎందుకు దొరకదూ... తప్పకుండా దొరుకుతుంది. అప్పుడు తన కోరికలన్నీ తీరుతాయి. అప్పుడు తను ఎంతో అదృష్టవంతురాలు. అప్పుడే కాదు ఇప్పుడుకూడా తను ఎంతో అదృష్టవంతురాలు. కాని, అబ్బ...వారిప్పుడు ఎదురుగా వుంటె ఎంత బాగుండేది. తన తప్పుల్ని క్షమించమని కన్నీళ్ళతో వేడుకునేది. వారు నవ్వేవారు. తన అదృష్టాన్ని వారి బాహు బంధాల్లో అనుభవించేది.

వారిపట్ల తను ఎంతో మూర్ఖంగా ప్రవర్తించింది. వెళ్ళేప్పుడు అన్నం తినమని కూడా అడగలేదు. పైగా ఇంటి పని కూడా చేయించుకున్నాను. అయినా వారు అడ్డు చెప్పలేదు. ఛీ...తనలో ఎంత పశుత్వం వుంది. ఇంతకాలంగా ఈ మూర్ఖ



త్యాన్ని, అజ్ఞానాన్ని ఎలా భరించకలిగింది. నిజంగా వారు నన్ను క్షమిస్తారా?

పశ్చాత్తాపంతో ఆవిడకళ్ళు వర్షిస్తున్నాయి. మనస్సంతా వికలమయింది.

సంసారం దీపం లాంటిది. ఇందులో స్త్రీ వెలుగుతున్న శిఖలాంటిది. భర్త, ఈదురుగాలినుండి రక్షిస్తూ తన బాహు బంధాల్లో ఇరికించుకున్న బుగ్గలాంటి వాడు. ఎటొచ్చీ బుడ్డిలో పోస్తున్న నూనెవద్ద పేచీలు ఏర్పడితే సంసారం ముందుకు కొనసాగదంటె ఆశ్చర్యపడట మెందుకు?

*   *   *

టేబులుమీద దీపం గాలికి రెప రెప లాడుతోంది.

మంచంమీద అటునిటు పొర్లుతున్నాడు ప్రకాశం. ఆయాసంతో రొప్పుతూ మూలుగుతున్నాడు. శరీరం నిప్పులా కాలుతోంది.

మంచం పట్టెమీద కూర్చున్న సరళ అతనివేపు జాలిగా చూస్తూ కళ్లనిండా నీరు నిలుపుకుంది. ఏమి చెయ్యాలో అర్థంకాక పిచ్చిగా అతనివేపే చూస్తూ కూర్చుంది.

ఆయన జబ్బు చేసిందని వ్రాస్తే తనవైపునుండి, ఆయన వైపునుండి గాని ఎవ్వరూ రాలేదు. అంటె ఈ ప్రపంచములో ఎవరికి ఎవరూ ఏమీ కారని అనుభవం బాగా బుద్ధి చెప్పింది.

'ఏమండీ...పాలు కొద్దిగా తీసుకోండి' దీనంగా చూస్తూ అర్థించింది సరళ. అతనినుండి ఎలాంటి సమాధానం రాలేదు. కళ్ళు మూసుకొని నిద్ర పోసాగాడు.

'ఏమండీ...'

'..................'

రెండవసారికూడా అతను పలకక పోవడంతో బెదురుతో కంగారుగా మళ్ళీ పిలిచింది. అతనినుండి సమాధానం శూన్యం శాశ్వతంగా కళ్ళు మూసుకొని నిద్రపోసాగాడు ఆయన ఈ ప్రపంచం నుండి నిష్క్రమించాడన్న సంగతి గ్రహించినతోడనే ఆవిడ కెవ్వున అరిచింది.

మంచంపైన నిద్రపోతున్న సరళ ఉలిక్కిపడి లేచికూర్చుంది. భయంతో కంపించిపోతూ చుట్టూ కలియజూసింది. పిల్లలిద్దరూ ప్రశాంతంగా నిద్ర పోతున్నారు. కాని, ప్రకాశం అగుపించలేదు. చాలా సేపటివరకు గ్రహించలేక పోయింది. తన నింతవరకూ పీడకల పట్టుకుందని భయం భయంగా చూస్తూ మళ్ళీ మంచంమీద వాలింది చిన్నబాబును గుండెలకు హత్తుకుంటూ.

ఎక్కడో కోడి కూసిన శబ్దం.

బయట తలుపు కొట్టిన శబ్దం.

మంచం మీద వాలిపోయిన సరళ త్రుళ్ళిపడి లేచి కూర్చుంది భయంగా దిక్కులుచూస్తూ.

బయట మళ్ళీ అదే శబ్దం...పొడిగా దగ్గు.

'ఎవరూ...?' ఆమె పెదవులు అప్రయత్నంగా విడివడ్డాయి.

'నేనే...సరళా...'

ప్రకాశం కంఠం గుర్తించి దిగ్గున మంచందిగి తలుపు తెరిచింది సరళ.


తూలుతూ లోపలికి ప్రవేశించిన ప్రకాశం, చేతిలోని సంచిని మూలకు విసిరి మంచంమీద వాలిపోయాడు — ఆయాసంతో రొప్పుతూ.

తలుపులు మూసి మంచం పట్టెమీద కూర్చొని అతనివేపు విచిత్రంగా చూసింది సరళ. అతని నోటిగుండా మాటలు పెగల్లేదు. అతని పరిస్థితి చాలాసేపటికి గ్రహించినావిడ అతనికి జ్వరం తగిలినట్లు మాత్రం గ్రహించింది.

ముఖం ఆమెకు చూపకుండా గోడకేసి తిప్పి పడుకున్నాడు ప్రకాశం. అతనిలో జ్వరం తీవ్రతకంటె ఎక్కువగా తన పని కాకపోవడమే భార్యముందు నామోషిగా వుంది.

అతనివేపు చూస్తున్నకొద్దీ ఆమె హృదయం జాలితో నిండుకుంది. మనస్సు హారతి కర్పూరంలా కరిగిపోయింది. అతని ప్రక్కనే శరీరాన్ని వాల్చి, అతని వీపుకు బల్లిలా కరుచుకపోయింది. పశ్చాత్తాపంతో కారుతున్న నీటి బిందువులు అతని వీపును తడిపేయ సాగాయి.

ఎదురుగా రెప రెప లాడుతూ వెలుగుతోంది దీపం. ●



కడుపుని తిప్పే కథ

[దక్షిణ ఆఫ్రికా అనుసరిస్తున్న ఎపార్తైయిడ్ విధానం ఎంత అమానుషం అయినదో అందరికీ తెలుసు. దానిలో ఇమిడి ఉన్న ఒక విధానాన్ని ఫాదర్ కోస్మాస్ డెస్మండ్ అనే కాథలిక్ మతప్రచారకుడు తన పుస్తకం ఒకదానిలో వర్ణించారు. ఇది కడుపుని తిప్పివేసే పుస్తకం. భారతదేశంలో హరిజనులకి జరిగిన (జరుగుతున్న) అన్యాయాలని గుర్తుకితెచ్చే పుస్తకం అని రూత్‌వైన్ వ్యాసం తెలుపుతుంది...]


'ఎపార్తైయిడ్' అనే మాటని గురించి చర్చలు జరిపి జరిపి అది ఎంత ఘోర మయినదో తెలియకుండా చేసేశారు, దానిని ఖండించేవారూ, బలపరిచేవారూ కూడా. 'ఎపార్తైయిడ్' అనేది దక్షిణ ఆఫ్రికా అనబడే దేశం ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం. హెలెన్ సుజ్మాన్ అనే పురోగమనవాదాలని బలపరిచే పార్లమెంటరీ సభ్యురాలు అన్నట్లు (ఎందరో లక్షలాదిజనాన్ని కదిపి) దక్షిణ ఆఫ్రికాయొక్క మాప్‌లోని 'నలుపు, తెలుపులని' చక్కచేయుతున్నారు అక్కడి ప్రభుత్వంవారు.

దక్షిణ ఆఫ్రికా క్రిస్టియన్ ఇన్‌స్టిట్యూట్‌వారు ఇటీవలే ఒక పుస్తకం వెలువరించారు. ఈ పుస్తక రాసిన ఫాదరీ పేరు కోస్మాస్ డెస్మండ్. పుస్తకం పేరు 'ది డిస్కార్డెడ్ పీపుల్' లేక విస్మరింపబడిన మనుష్యులు. ఫాదర్ కోస్మాస్ డెస్మండ్ 1969 మే నుంచి సెప్టెంబర్‌దాకా ఒక యాత్రచేసి యాత్రలో తాను చూసిన దంతా ఉన్నదున్నట్లు రాశాడు. కోపం, తాపం లేకుండా రాసినది కాబట్టి మరింత దుర్భరంగా, భయంకరంగా ఉంటుంది.

ఆఫ్రికా ఖండానికే చెందిన 'బంటూ' జాతి నల్లవారిని తెల్లజాతివారు వారు ఉంటున్న చోట్లనుంచి బదిలీ చేయించి ఇతర ప్రదేశాలలో స్థిరపరుస్తున్నారు. బంటూలకి తెల్లజాతివారు ఉండేచోట్ల పనిచేసే హక్కుమాత్రమే ఉంది; వారికి అక్కడ నివాసం ఏర్పరుచుకునే హక్కు లేదు. ఇక వోటింగ్ హక్కు అసలే లేదు.

ఫాదర్ కోస్మాస్ వీరి బదిలీ విధానం ఎలాగ పనిచేస్తున్నదో స్వయంగా పరిశీలించి చూడాలని నిశ్చయించుకున్నారు.

'తెల్లజాతి'వారి పేటనుంచి పంపించి వెయ్యబడిన మనిషి ఉద్యోగం ముందు పోయి ఉంటుంది కాబట్టి ఆ మనిషి తన కుటుంబాన్ని ఒకచోట ఉంచి తాను మాత్రం మరొకచోట పనిచేసుకొనటం సర్వసాధారణం, అంటాడు ఫాదర్ కోస్మాస్. 'బంటూ భూములకి పంపబడిన ఒక్కమనిషికీ అక్కడ ఉద్యోగం దొరికినట్లు నాకు తెలియలేదు,' అని తన పుస్తకంలో ఆయన రాశారు.



ఇక బంటూ భూములలో ఒకచోటికి ఆయన వర్ణిస్తారు. అది నిర్మానుష్యంగా ఉంటూవచ్చిన ఎడారివంటిది. అక్కడికి వచ్చినవారందరికీ ఒకే సీటికొలను. ఉండటానికి అందరికీ గుడారాలు ఇచ్చారు కాని వాటిని ఎలాగ వెయ్యాలో ఎవరికీ తెలియదు. అంగళ్లు, బడులు, వైద్యశాలలు, పాయిఖానాలు అసలే లేవు. ఒక్కొక్కరికీ 2500 గజాల నేలమాత్రమే కేటాయిస్తారు. కోళ్లు తప్ప వేరే వేటినీ పెంచరాదు. ఎవరికీ ఉద్యోగావకాశాలు తక్కువ — ఎందుకంటే వారి నివాసాలు అన్నిచోట్లకీ మరీ దూరం, బస్సు టిక్కెట్ల ఖరీదు మరీ ఎక్కువ. మగవారు దూరంగా ఉంటున్న డర్బన్, జోహాన్స్‌బర్గ్‌లకి వెళ్లాలి కాబట్టి ఇళ్లనిర్మాణం పూర్తిగా ఆడవారి బాధ్యతే అయిపోతూ ఉంటుంది.

జబ్బులు, వంటరితనం, నిస్పృహ అందరికీ త్వరలో అవరించాయి. 'లయన్స్ హిల్' అనేచోట రయిలుస్టేషన్‌కి 20 మయిళ్ల దూరంలో ఉంది. కరెంటు లేదు. ఇక ఉద్యోగాలు ఎక్కడ పుడ్తాయి? ఈ 'ఊరి'కి 'మిసయూజాఫి' అనే పేరు వచ్చింది. దీని అర్థం? 'చచ్చేవరకూ కొట్టు' అని...

మొత్తంమీద ఫాదర్‌కోస్మాస్ 24000 మయిళ్లు తిరిగారు, ఎన్నో బంటూ భూములని చూశారు. అన్నీ ఇంచుమించు ఇలాగే ఉన్నాయి.

ఆయనని బెదిరించిన తెల్లవారిపెత్తనానికి కొదువలేదు. కొందరు మతప్రచారకులు కూడా ఫాదర్‌కోస్మాస్‌ని భయపెట్టారు.

'ఒక్కొక్క పేజీ చదువుతూ ఉంటే కడుపు తిప్పేసినట్లుంటుంది...' అన్నది జాకీ గోర్డిమర్ అనే సుప్రసిద్ధ రచయిత్రి ఫాదర్ కోస్మాస్ డెస్మండ్ పుస్తకానికి తను రాసిన పీఠికలో చదివిన వారందరికీ ఇలాగే ఉంటుంది.

(లో. వ. శ్రీ) ●

ఆంధ్రపత్రిక సచిత్రవారపత్రిక

కొత్తరకం పోటీ!

1970 దీపావళి కథలపోటీ!!

రు. 5000 బహుమతులు

ఇంకా ఇతర ప్రత్యేక బహుమతులు!!

ఈ ఏడు దీపావళి కథలపోటీని సరికొత్తరకంగా నడపటానికి నిశ్చయించుకున్నాము!

ప్రతి సంవత్సరం మూడు కథలకి మూడు బహుమతులు ఇస్తున్నాము.

ఏ కథలు ఉత్తమమయినవో మేమే నిర్ణయిస్తున్నాము.

ఈ ఏడు ఈ పద్ధతులని మార్చివేస్తున్నాము! ఈ ఏడు దీపావళి కథలపోటీకి వచ్చిన కథల్లో పదింటిని (10ని) ఉత్తమ కథలుగా ఎన్నుకుంటాము. ఈ కథల్లో ఒక్కొక్కదానికీ రు. 500 బహుమతిచొప్పున ఇస్తాము. ఈ బహుమతుల పంపిణీ బాలట్ నిర్వహణకి ముందే జరుగుతుంది. ఉత్తమకథలుగా ఎన్నికఅయిన 10 కథలనీ దీపావళి ప్రత్యేకసంచికలో మొదలుపెట్టి వరుసగా ప్రచురిస్తాము. వీలునిబట్టి సంచికకి మూడు నాలుగు కథలు వేస్తాము. ఈ 10 కథలు ప్రచురించే వరుసని లాటరీద్వారా నిర్ణయిస్తాము. అంతే ఒక కథ ముందు పడినంత మాత్రాన అది తర్వాతపడిన కథలకన్నా ఉత్తమమయినదనే సూచన ఉండటానికి అవకాశం ఉండదన్నమాట.

పాఠకుల నిర్ణయం : బాలట్

పయిన చెప్పిన విధంగా అచ్చయిన 10 కథలలో ఏవి ఉత్తమమయినవో పాఠకులే నిర్ణయించటానికి ఒక బాలట్ని ఏర్పాటు చేస్తాము. పాఠకులకి ఈ బాలట్ ఆసక్తికరంగా ఉండేందుకు, బాలట్—పోటీని ఒకదానిని కూడా నిర్వహిస్తాము. ఈ పోటీ వివరాలు బాలట్ ప్రకటనతోబాటు, 10 కథల ప్రచురణ పూర్తి అయిన తర్వాత, ప్రచురిస్తాము! పాఠకుల ఎన్నిక ప్రకారం మొదటి మూడు ఉత్తమకథలుగా నిర్ణయింపబడ్డ కథలకి మళ్ళీ ప్రత్యేక బహుమతులని ఏర్పాటు చేస్తాము. ఈ బహుమతుల వివరాలు బాలట్ ఫలితాలతోబాటు వెల్లడిస్తాము. రచయితలందరూ మాతో సహకరించి ఎప్పటిలాగే ఈ సంవత్సరం దీపావళి కథలపోటీని జయప్రదం చెయ్యగలరని ఆశిస్తున్నాము.

నిబంధనలు

1. కథలు ఇంతకుముందు ప్రచురణకాని స్వంతరచనలై ఉండాలి. ప్రతికథతోనూ రచయిత అది తన స్వంతరచనేనని, దేనికీ అనువాదం కానీ, అనుసరణకానీ కాదని హామీ రాసి పంపాలి. ఈ హామీలు వేరే కాగితంమీద కాకుండా కథ వ్రాతప్రతిమీదే రాసి ఉండాలి.

2. కథలు తెలుగువారి జీవితానికి సంబంధించి ఉండాలి.

3. వ్రాతప్రతిమీద "దీపావళి కథల పోటీకి" అని స్పష్టంగా రాయాలి. కాగితానికి ఒకవైపుమాత్రమే సిరాతో రాయాలి. రచయిత పేరు, పూర్తి చిరునామాకూడా వ్రాతప్రతిమీద స్పష్టంగా రాయాలి. రచనలు 12 అరఠావు (ఎక్సర్సయిజు నోట్బుక్కి రెండురెట్లు) పేజీలకి మించరాదు.

4. కవరుమీద "దీపావళి కథల పోటీకి" అని స్పష్టంగా రాయాలి. పోటీకి రచనలు 'సంపాదకుడు, ఆంధ్రసచిత్రవార పత్రిక, 7, తంబుచెట్టి స్ట్రీట్ మదరాసు—1'కి పంపాలి

5. పోటీ గడువుతేదీ 31-8-'70. ఆ తర్వాత మా కార్యాలయానికి చేరిన కథలని మామూలుగా ప్రచురణకి పరిశీలిస్తాము.


6. పోటీలో బహుమతి పొందిన కథలని 'దీపావళి ప్రత్యేక సంచిక'గా వెలువడే 30—10—70 తేదీకల ఆంధ్ర సచిత్రవార పత్రికలో ప్రారంభించి వరుసగా ప్రచురిస్తాము.

7. 10 ఉత్తమ కథల ఎన్నికకి సంబంధించిన తుది నిర్ణయం ఆంధ్రసచిత్రవారపత్రిక సంపాదకునిదే. ఈ విషయమై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపటానికి వీలు ఉండదు.

8. బాలట్తోబాటు ఎటువంటి పోటీ నెలకొల్పబడినా ఆ పోటీకి సంబంధించిన తుది నిర్ణయాలన్నీ ఆంధ్రసచిత్రవారపత్రిక సంపాదకునివే. ఈ విషయమై ఎటువంటి ఉత్తరప్రత్యుత్తరాలు జరుపటానికీ వీలు ఉండదు.

9. కథల వ్రాతప్రతులని ఎటువంటి సందర్భంలోనూ తిప్పి పంపటానికి సాధ్యంకాదు. (అందుచేత కథలపోటీలో పాల్గొనే వారు తపాలాబిళ్ళలు అతికించిన స్వంత చిరునామాకల కవర్లు పంప నవసరంలేదు.)

10. పోటీలకి సంబంధించిన ఏ విషయం గురించి ఉత్తరప్రత్యుత్తరాలు జరుపబడవు. పోటీలో బహుమతి పొందక పోయినా ప్రచురణకి స్వీకరించిన కథల రచయితలకి ఆ విషయం ప్రచురించేముందు తెలుపుతాము.



నల్లని వాచ్ డయలుమీద ఐదుం పావుకు వచ్చాయి ముళ్ళు ... అటే బిక్కకళ్ళతో చూస్తున్న రాజా ఇంకాస్త బిరస పడ్డాడు.

'ఇవిరా ఆ బ్యాయ్ యింటి పని పీఠులు. ఇకపోతే ఇక్కడ వెంకటరత్నం వున్నాడో లేదో చూడాలి ... వాడితో ఒక మారు అగుపడ్డానంటే ఇక్కడ పని పూర్తవుతుంది, ఈ మాటు ఇద్దరం కలిపి వెళ్దాం.' సారథిగారు తమ యింటి సంగతులు, యింట్లో వాళ్ళు ఎలా వున్నదీ, ఊళ్ళో ఏమేం జరుగుతున్నది చెప్పి ముగించారు.

రాజామనసు వాటిమీద లగ్నం కావడం లేదు. మొదట్లో ధ్యానముంచి విన్నా షెడ్యూల్ సమయం దాపుకొచ్చే కొద్దీ తగ్గిపోయింది.

అయినా తప్పదు! తనీపూట అటు [illegible] ! ... పాప మీ పాటికి సునంద ఏం చేస్తూంటుందో! ...

స్నానం చేస్తూండవచ్చు ... లేకపోతే అప్పుడే పొడిబట్టలు కట్టుకొని, మబ్బులు నిండిన ఆకాశం కప్పుక్రింద, గగనంలోకి సాదుముకుపోయే దేవతలాగ వచార్లు చేస్తూండవచ్చు — ప్రక్కనున్న రోడ్డుమ్మట తన రూపాన్ని వెదుకుతూండవచ్చు...

సునంద!...

డియర్ మోస్ట్ సునంద!...

కానీ ఈ వేళ తను వెళ్ళలేదు! రోజూలాగే ఈ వేళ ఆమె కంటి తళుకులను అల్లంత దూరంలోంచే గుర్తుపట్టలేదు. ఆ కంటి వెలుగులు తవప్పాదయంలో వేసే పిలుపునాదాన్ని ఈ పూట తను వినలేదు. బుద్ధిగా నాన్నగారిముందు కూర్చుని వుండాలి!...పోనీ!...

'పదే వెళ్ళి ముఖం కడుక్కురారా!... అలా తిరిగొద్దాం. వాతావరణం బాగున్నట్లుంది...'

'ఊఁ' అంటూ ఉలిక్కి పడ్డట్టు చూశాడు ఆలోచనలోంచి తేరుకొని సారథిగారి వైపు...

సారథిగారు తిరిగ్గా పైకప్పుకేసి చూస్తున్నారు. మల్లెపువ్వు లాంటి గ్లాస్కోవంచె, తెల్లని షైన్ బనియను... నాలుగవ పడి మై బడ్డాయి, శరీరానికిచ్చిన గంభీరత...కనురెప్పలక్రింద పెద్దరికాన్ని, అనుభవాన్ని సూచించే వల్లగీతలు ...

'వెళ్ళరా! ...' మళ్ళీ మాటు జ్ఞాపకం చేశారు సారథిగారు.

'సీరూ రండి' అంటూ లేచాడు రాజా.

'నువ్వు ముందెళ్ళరా వస్తాను!'

రాజా పొడరు ముఖాని కద్దుకుంటూ మళ్ళీ ఆలోచించ సాగాడు—సునంద వైపే మళ్ళుతున్నాయి ఆలోచనలు. సునందను చూడలేక పోతున్నానన్న బాధ అవ్యక్తంగ పెరుగుతోంది మనసులో...

ఆ సునా హారోజేకదా!...ఈ పూట కాకుంటె ఏం?...నాన్నగారితోపాటు వెళ్ళకుండా ఇటు ఆలోచించడ మేమిటి? ... తన మనస్సును తనే నిగ్రహించుకోవాలని

చూశాడు. ఆలోచనలు ఆపుకొని మరో వైపు మళ్ళించడానికి చూశాడు.

అయినా ఆగడం లేదు...సాయంత్రం! ... సునంద!...ఏమిటింతగ తన మనస్సు బలహీనమైంది? తను ... ఒక సాయంత్రం...కేవలం ఒక సాయంత్రం సునందను చూడలేకపోతే పోయున్న దేముంది? ఆ మాత్రానికింత దేభ్యాటవెందుకు తన మనసుకో?...

రాజకు స్పష్టంగ తెలిసింది. తనమనసులో ఆ బలహీనత లాంటిది వ్యాపించింది. ఆ అలవాటును ఓవర్‌కమ్ చేయటానికి బాధ.

టక్ టకో మూడు నడిచూసుకొని గదికి తాళంవేసి బయల్దేరాడు. సారథిగారు తనముందు హుందాగ నడుస్తున్నారు.

నాన్నగారికి ఈ పంచె, లాల్చీఎంతైనా బాగుంటుంది అనుకున్నాడు క్షణం వెనకనుంచి పరీక్షగా చూసి ... అంత హుందాగ తనముందు నడుస్తున్న నాన్నగారివెంట నడుస్తూ అవ్యక్తమైన ఏదో రకపు ఆనందం పొందాడు. తన అభిప్రాయం చూస్తే వారందరికీ ఉన్నతంగా అగుపడుతుంది, తన ఫ్యామిలీ కల్చర్ ఇలాటిది అన్న విషయం తెలుస్తుంది తన తోటివారికి, అన్న అభిప్రాయంతోటి కలిగే ఆనందం అది!...

సాధారణంగా ముచ్చటిస్తుంది రాజా లాంటి విద్యార్థులు ఇదే ఫీలవుతుండడం కద్దు...ఎదురుగా వస్తున్న ఫ్రెండ్సు కళ్ళతోనే అడుగుతున్నారు 'నాన్నా' అని, 'అవును' మెరుపును వ్రాయిస్తూ కళ్ళలోనే జవాబిస్తూ సారథిగారి వెనకాలే నడుస్తున్నాడు రాజా.

సారథిగారికి అప్రయత్నంగ చిరునవ్వు కలిగింది. తనబ్బాయి ఫ్రెండ్సు, వాళ్ళేమని అడుగుతున్నారో ఆ చూపుల ద్వారా తనకు తెలుసు. సమాధాన మిస్తున్నపుడు తన పిల్లవాడి ఎదలో ఎలాటి గర్వం తొణికిసలాడుతుందో కూడ తనకు అనుభవం. అబ్బాయి ఆమాత్రం గర్వం పడడానికి కారణం?... బయటకానికి విలువనిస్తున్న సమాజం!...

తనూ ఒకనాడు ఇలాటి విద్యార్థే ... ఈ కాలేజి విద్యార్థే...ఈ హాస్టల్లో వున్నవాడే... ఈ రోడ్డమ్మట తిరిగినవాడే ...ఎన్నో అడ్వెంచర్సు తను ఈ క్యాంపస్ లోనే చేశాడు... ఎన్నో అనుభవాలను తను ఈ ప్రదేశాల్లోనే పొందాడు... చెప్పాలంటే జీవితాన్ని జీవితంగ చూడ్డం నేర్చుకుంది ఇక్కడే. తన యువ్వన ప్రాంగణంలో ప్రతిష్ఠించబడ్డ చలవపందిరి ఈ కాలేజి.

సారథిగార్ని ఉన్నట్టుండి నారాయణ మనసులో మెదిలాడు. నారాయణ అప్పుడు తన హాస్టలు మేటు... ఎంతో దాబుసరిగ వుండేవాడు. లక్షాధికారి బిడ్డలాగ అగుపడేవాడు— అందుకు కావాల్సిన ప్రత్యేక లక్షణాలన్నీ అతనిలో విరివిగ వుండేవి. క్లాసులు ఎగ్గొట్టడం, వచ్చినా పదిహేను నిముషాలు ఆలస్యంగ రావడం, క్లాసు రూములో కంటె బయటున్న చెట్టు క్రింద ఎక్కువ సేపుండడం, అన్నిటి కంటె మించి రంగురంగుల ఖరీదైన బట్టలు వేసుకొండడం...ఇవి 'అద్వాన్సుడు స్టూడెంటు' లక్షణాలు...అన్నీ వుండేవి.

అందరూ నాన్న వచ్చిన సంతోషం ఫీలవుతారు. కాని వాడలాకాదు...అతనొచ్చినందుకు, తన్ను చూడాలని ఎంతో తీపి ప్రేమతో, ప్రేమకోమాచిన బాధతో, ఆశతో వచ్చినందుకు ఏదు బాధపడ్డాడు. కారణం?—అతనితండ్రి అతను కనపడే అంతస్తుకు తగినట్లు రాకపోవడం... ఏ పేదరైతులాగ రావడం...

తర్వాత తెలిసింది!... కమ్యూనిటీని బట్టి ఇచ్చే స్కాలర్‌షిప్పు మొత్తం ఖరీదైన బట్టల క్రింద మారుతూన్నాడని. మిగిలిన క్లాసు ఎగ్గొట్టడం లాంటి విలాసాలు అంతఖర్చుతో కూడుకున్నవి కావు.

పాపం!...అతనేమయ్యాడో, అసలు పాసయ్యాడో లేదో కూడా తెలియదిప్పటికి.

ఎంతో విచిత్రమైన వ్యక్తిత్వాలెన్నెన్నో వుంటుంటాయి ఈ కళాశాల ఆవరణలో.

సారథిగారు భారంగా నిట్టూర్చి, ఆ ఆలోచనలోంచి తేరుకొని హాస్టల్ కాంపౌండ్‌దాటి బయట కొచ్చారు.

క్షణమాగారు సారథిగారు...

రాజకూడ ఆగాడు. అతనికళ్ళు తండ్రెందుకు ఆగాడన్న ధ్యాసలోటి లేవు. ఎదురుగా అగుపడే పడమరస్టేషను రోడ్డుకేసి దీనంగా వున్నాయి. రోజూ ఈ దారమ్మటే తను, ఈ వేళతోనే, హాయిగా, సునందను చూసే ఆనందంతో, కళ్ళతో మాట్లాడే సంతోషంతో నడిచేవాడు. కాని ... ఈ రోజు...ఇప్పుడు... విధిగ తండ్రివెంట వెళ్ళాలి!...వెధవది!. నాన్నగారు నిద్రపోయివుంటె ఎంతో బాగుండేదికదూ!...

సారథిగారు అడుగులు కదల్చారు. యాంత్రికంగా నాలుగడుగులు అతని వెనకాలేవేసి హఠాత్తుగ ఆశ్చర్యపోయాడు రాజా.

నాన్న...ఇటు...పడమర స్టేషనువైపు ...సునంద ఇంటిరోడ్డువైపు అడుగులు వేస్తున్నారు.

'ఇటెటు నాన్నా!'

'పనుంది రాజాయ్...ఇలా హాయిగా పొలంగట్లకేసి షికారుకు వెళ్దామని.'

'ఏ...ఏమిటి?...వ...వ్వహా?. ఎవ్వ లాటిపని?' 'మనస్సు తత్తరపడుతూ నిశ్శబ్దంగా ప్రశ్నించింది రాజాను.

మొదటిమారు గుండె బిక్కుమంది. నెమ్మదిగ నడుస్తున్నాడు.

నాన్నకు ఈ దార్లో పనేమిటి?... తను నడిచేదార్లో ... తన సునంద తన కోసం కాచుకు చూచేదార్లో...

'ఏరా బాబూ! ఎప్పుడైనా ఈదారమ్మట వస్తుంటావా?...'

తక్కున సారథిగార్ని తేరిపార చూశాడు రాజా. ఏ ఉద్దేశంతో అడిగారు ఆ ప్రశ్నను ...తన విషయం తెలుసా?...సారథిగారి ముఖం అగుపళ్ళేదు.

'ఏరా!' మరోమారు అడిగారు సారథిగారు.

'ఆ—వస్తుంటాను...ఉహు...లేదు ... ఎప్పుడో ఒకప్పుడు' ఏదో సమాధానాన్ని అతికిస్తూ చెప్పాడు రాజా.

నిజంగా నాన్నకేదో తెలిసిన లాగుంది ...కాకుంటె...

'ఈదారి చాలా బాగుంటుంది కదూ! ...ముఖ్యంగా ఇలా మబ్బులు పట్టినప్పుడు. ఈ పచ్చనిచెట్లు ఇలాగా పచ్చగ, ముదురుగ అగుపడుతున్నపుడు... కొద్దిగ పడ్డ వర్షం తాలూకు రోడ్డుపై నిలువవున్న నీళ్ళు మబ్బుల్ని ప్రతిబింబిస్తున్నపుడు, ఇంకా... లెటెట్ ... చాలా బాగుంటుంది

[illegible] సారథిగారి కంఠంలో అపారకమైన ఆర్ద్రత, పింహాసలోకవంతో కూడుకున్న భావుకతా మార్ద్రత, స్పష్టంగా ధ్వనించాయి.

'అవున్నావ్నా !... కావుంటుంది.'

'అవుతే మరి ... వన్నుంటావా ఇలా కాయం[త్ర]ంపూట...'

రాజాలో మళ్ళీ గుండె స్పీడు హెచ్చింది. నిశ్శబ్దంగ నడువసాగడు ... నిజంగా కాన్నేదో ఉద్దేశంలోటి అడుగుతున్నాడు.

'తప్పకుండా రావాలోయ్...ఈ ప్రకృతి ందాన్ని తప్పక గమనించాలి. మనిషికి భగవంతుడు ప్రసాదించిన పాఠశాలరా ఇది. ఇందులో అందరూ పాఠాలు నేర్వలేరు. ఏ కొందరో తప్ప... ఈ ప్రకృతిలో దాగిన భాషను అందరూ అర్థం చేసుకోలేరు. కొందరికే మాత్రమే ఈ ప్రకృతి పలుకులు వినపడేది...అది కూడా అలవాటునుబట్టి, అభిరుచినిబట్టి పెరుగుతూ వస్తుంది ... అది నువ్వు సంపాదించుకోవాల్రా !...'

అయినా రాజా హాయిగా నిట్టూర్పు విడువలేక పోయాడు. నిజంగా నాన్నకేదో తెలిసివుంది. అంచేతే పరోక్షంగ ప్రశ్నలు గుప్పిస్తున్నాడు. నాన్నవిధానం, కవిగా వున్నపేరూ తనకు తెలుసు!...

సారథిగారు ఆ పిమ్మట ఏం మాట్లాడలేదు. ఇద్దరూ నిశ్శబ్దంగా పోసాగారు. సారథిగారు మధ్య మధ్య తలెత్తి, నల్లటి ఆకాశాన్ని, చెట్లఆకుల సందులగుండా చూడసాగారు.

చెట్టు-కొమ్మ-పండు

రాజా మనస్సు మరోవైపుంది.

సునంద ఇప్పుడు మొదటిసంవత్సరం చదువుతోంది. ఆమె కాలేజీలో అడుగు పెడుతూనే అందరి దృష్టిని ఆకర్షించిందనే చెప్పుకోవాలి...తనూ మొదట్లో ఆమె వెనకాల పడేవాడు. కాని ఆమె యితన్ని గుర్తించలేదు. ఎంతోమంది ఈ ఆవరణలో, తమ నాగరికత పైత్యాన్ని, కవిత్వపు కపిత్వాన్ని తాము నడుస్తుంటె ప్రదర్శిస్తుంటారు. గుంపులుగ కారిడార్లో నిలబడి తమ రాకపోకలుకు యిబ్బందినిస్తూ, తమ చూపులుకోసం తాపత్రయపడుతూ అవస్థపడుతుంటారు. ఎవర్నని గుర్తించడం ? ... రాజా తన గుర్తింపుకోసం ఆలోచించి, నెగటివ్ విధానంలో అడుగుపెట్టి ప్రయత్నించాడు. అందరికంటె పెద్ద కామెంట్స్ వేశాడు. కొన్ని బాధాకరంగ వున్నపుడు ఆఅమ్మాయి వెనక్కు చూసేది...అక్కడ నలుగురైదుగురు అబ్బాయిలు కన్పడేవారు ... తల వంచుకొని వెళ్ళిపోయేది...

సునందలో కళాత్మకుడైన రాజా కలలుగనే లక్షణాలన్నీ పోటీపోటీ నటిస్తున్నాయి...తన ఊహలన్నీ చక్కెర సునంద అన్న పాలలో కలిసిపోయినట్లు అతనికి తోచేవి...అతని దృష్టికి ఆమె పోప్రబంధ నాయిక. సుందర చందన శిలాతలాలపై హేలగ పవ్వళించి సుతారాంగ వీణామీటే గంధర్వ కన్య...అతని హృదయంలో వో ప్రక్క అతనికి తెలియకున్న ఆనాధం ఆమె దర్శనంతోటి అగుపడి నెమ్మదిగ నిండుకున్న భ్రాంతి కలుగసాగింది.


తమ డిపార్టుమెంటు ఇనాగురల్ ఫంక్షనులో మొట్టమొదటి సారిగ తను ఆమె గుర్తింపులోకొచ్చాడు...ఆ గుర్తింపు వ్యతిరేక విధానంలో రాలేదు. తనపట్ల గౌరవంతోకూడిన గుర్తింపును పొందాడు. ఆ పిమ్మట తరచూ లైబ్రరీలోకాని, డిపార్టుమెంటు కారిడార్లోకాని కళ్ళు కలుసుకొనేవి ... నాలుగు కళ్ళూ పరిచయభావంతో, చూపులు కలుపుకొనేవి ... వో మారు నచ్చిన గ్రూపుసాంగు అవకాశం తనను పావనుణ్ణి చేసింది. అనూహ్యమైన అదృష్టాన్ని ప్రసాదించింది. తను లీడ్‌చేసే ఆ పాటలో సునందకూడ వో గాయని ...

ఆ పరిచయాన్ని యథాశక్తిగ ప్రస్తుతం సద్వినియోగపరచుకుంటున్నాడు ... అప్పుడు తనెక్కువగా ఆమెతో మాట్లాడలేక పోయినా, తనగురించి ఆలోచన ఆమె మనసులో తుమ్మెదరాగం విప్పిందని అర్థం చేసుకున్నాడు...ఆవేదాలు ...

వో యువకుని పట్ల యువతిలో అవ్యక్తమైన భావనతో కలిపి సాగే ఆలోచనే పక్వమైందంటె ప్రేమ ...

అప్పట్నుంచి రోజూ ఐదున్నరయ్యేసరికే సునంద ఇంటిదాకి వట్టాడు...ఈ ఇళ్ళ వెనుకు కాస్త దూరంలో పడమరస్టేషను కావల, చాలా తక్కువగ అందంగ కట్టబడి వున్నాయి. మరి కాస్తదూరం పోతే పక్కని పరిపొలాలు పిల్లగాలులతో సరసాలాడుతూ అగుపడుతాయి. పట్నంలో అయితే పరద్దీతో అయితే తల నిట్టపోతుందో అదిక్కడమాత్రం అగుపడదు...సాయంత్రమయ్యేసరికి సోకులే కోళ్ళ కూతలు, స్పష్టంగ వినపడే కాకిగుంపుల అరకరింపులు. ఆ మూలన్నున్న కొన్నిపాకల్లో నుండి వూనపక్కున్నాధ వ్యాకారార్థం పైకిలేగే మంచేకప్పల నిట్టూర్పులాటి పొగ, సంపూర్తిగ పల్లెసీమ అందాన్ని ప్రసాదిస్తుంది.

రోడ్డు ప్రక్కనే సునంద వాళ్ళున్న డాబా వుంది... సునందా వాళ్ళు అద్దెకు తీసుకున్నట్లున్నారు, ఆయింటి ఆవరణలో



పెరిగిన రెండుమూడు పోకచెట్లు ఆ యింటి వయస్సును తెలుపుతున్నాయి. కాని యింటికి ఎప్పటికప్పుడు వెల్ల వేయించడంతో క్రొత్తగా, ఆ లేతపసుపు వర్ణంలో అందాల చిందుతోంది. దార్లో పోయేవాళ్ళు స్పష్టంగా ఆయింటి కిటికీ దగ్గరివాళ్ళకు అగుపడ్తారు... మాటలు కూడ వినపడుతాయి. రోజూ ఆ నిరమ్మటి సునందను చూడటానికి రాజు సాయంత్రం పూట్ల షికారు కొచ్చేవాడు. అలే ఇంకాస్త ముందుకెళ్ళి వరిపైరు కాధారమైన బావిగట్టులోని పెద్ద చెట్టుక్రింద చీకటిపడేదాక కూర్చుండి, చీకటిపడ్డాక వీధిలైట్లు తననీడను పొడుగ్గా పరుస్తూ, అంతలోనే ముందు బల్బు తుంచేస్తూంటె చూసుకుంటూ రూము కొచ్చేవాడు. పోయేసమయంలో డాబాపై, తిరిగి వచ్చేసమయంలో తన పాట వింటూ కిటికీవద్ద సునందాదేవి సందర్శనం!...

ఇద్దరూ దాదాపు అక్కడి కొచ్చేశారు...

ఉన్నట్టుండి, నో పెద్ద నిట్టూర్పు సారథిగారు విడిచారు...

రాజా టక్కున సారథిగారివైపు చూశాడు.

ఆయన తదేకంగ సునంద ఇంటికేసి చూస్తున్నాడు.

రాజా గుండెలో మొదటి సంశయం మళ్ళీ రొద పెట్టింది.

సునంద ఎర్రంచు, క్రీంకలర్ వాయిల్ చీరను కట్టుకొని, ఎర్రని పైటను వ్రేలికి చుట్టుకుంటూ పచార్లు చేస్తోంది ...తమనే చూస్తున్నట్టు ఆ చూపులు చెప్తున్నాయి.

ఆ యింటిదగ్గరగా వచ్చేశారు.

సునంద తమకు, తము సునందకు స్పష్టంగ అగుపడుతున్నారు. సునంద క్షణంసేపు వీరికేసి చూసింది. రాజా వెంట మరో క్రొత్త వ్యక్తి, తండ్రిలా అగుపడే వ్యక్తి వుండటంతో కాస్త తత్తరపడి చటుక్కున ప్రక్కకుమరలి గబ గబా మెట్లుదిగి క్రిందకు పోయింది.

సారథిగారు రాజాకేసి తిరిగారు. ఆయన కళ్ళలో, పెదవుల్లో చిన్న చిర్నవ్వు — ఆ అమ్మాయిని గుర్తించినట్లు లాంటిది — మెదలింది.

రాజా ఈ మారు మరీ గాభరాపడి పోయాడు లోలోపల... ఆ చిర్నవ్వెందుకో అర్థంకాలేదు.

నాన్నగారికి తన విషయం బాగా తెలిసి పోయినట్టుంది. తనను పరీక్షించడానికే ఇలా బయల్దేరినట్టుంది.

లేకపోతే హఠాత్తుగ నాలుగింటికి ఉత్తరం పత్తరంలేకుండా దిగడం, వెంటనే టౌనుకైనా వెళ్ళకుండా ఇలా బయల్దేరడం ... ఇక్కడ ఇలా పరీక్షిస్తున్నట్లు చూడడం ...

ఏ విధానాయి తెలిపిస్తుంటాడు తనవిషయాన్ని? ... నాన్న అడిగితే ఏమని చెప్పాలి? ... ఏ క్షణాన అడుగుతాడు నాన్న? ...

సునంద ఇంటినిదాటి నో పదడుగులు ముందుకు వచ్చారు.

అప్రయత్నంగ ఇద్దరూ తలలు వెనక్కు త్రిప్పారు.

వెనకాల గుమ్మంనుండి వారికేసి చూస్తున్న సునంద టక్కున ప్రక్కకు తప్పుకొంది.

అప్రయత్నంగానే రాజాకేసి చిర్నవ్వుతో చూశారు సారథిగారు. ఈ సారి మరింత గాభరాపడి పోయాడు రాజా.

వెళ్ళి పొలంగట్టుల్లోని ఆ పెద్ద చెట్టుక్రింద కూర్చున్నారు. రాజా కూర్చున్నాడన్న మాటేగాని, మనసు మనసులో లేదు... నాన్నగారు ఏమని అడుగుతారు తనను?... తనేమని సమాధానమివ్వాలి?...

మేమిద్దరం ప్రేమించుకుంటున్నాం అని సమాధాన మివ్వనా? ... ఆ సమాధానాన్ని నాన్నగారు వింటారా? ... తమ ప్రేమను హర్షిస్తారా?...

అసలిందాక తను సునందతో ముఖాముఖీ ప్రేమనుగురించి మాట్లాడనేలేదు. మరెలా ప్రేమించుకుంటున్నామని సమాధాన మివ్వగలడు. కేవలం తను అనుకుంటున్నాడు సునంద తన్ను ప్రేమిస్తోన్నదని... అది భ్రమ అయితే? తన ప్రేమ విఫలమవుతే?

కాదు!... ఎప్పటికీ, ఏనాటికీ కాదు.

కూరలూ గుణాలూ:

ఆగాకరకాయ

ఆగాకరకాయ కూర త్రిదోషహరమయినది. మిక్కిలి అగ్నిదీప్తి నిస్తుంది. కళ్ళకు మంచిది. దేహపుష్టినిస్తుంది. సులభంగా జీర్ణమవుతుంది—మూలవ్యాధి, గుల్మం, ఎక్కిళ్ళు, కాసశ్వాసలు, క్రిమి, కుష్ఠు, ప్రమేహం వీనిని ఉపశమింపజేస్తుంది. ముఖ్యంగా క్షయ, గుల్మ, వ్రణ, గళరోగులకిది మిక్కిలి పథ్యమయినది.

ఈ ఆగాకరకాయలను సమంగా మధ్యకు రెండేసి ముక్కలుగా కోసి నువ్వుల నూనెలోవేసి—కొన్నాళ్ళపాటు నూనె బాగా ఎర్రబడేటంత వరకూ ఎండలో వుంచి— ఆ నూనెలో దూది తడిపి గాయాలపై పూసినట్లయితే అవి శీఘ్రంగా మానుతాయి.

ఆగాకరాకు చూర్ణం లేదా రసం లేదా కషాయం — కఫం, దగ్గు, గుల్మం, హృద్రోగం, క్రిమి, కుష్ఠు, తలనొప్పి వీనిని తగ్గించును. పుళ్ళను గాయాలను మాన్పును. చూర్ణపు మోతాదు పూటకు 2 మొదలు 4 చిన్నముల ఎత్తువరకు — కషాయపు మోతాదు పూటకు 2 మొదలు 3 తులముల ఎత్తువరకు — రసపు మోతాదుపూటకు 2 మొదలు 3 తులముల ఎత్తువరకు.

సేకరణ:- ఆకుండి నారాయణమూర్తి

చెట్టు-కొమ్మ-పండు

సునంద తనను ప్రేమిస్తున్నది. తాను అభిమానిస్తున్నది. ఇద్దరూ ఒకర్నొకరు అంతర్గతంగా ఆరాధించుకుంటున్నారు. సునంద కళ్ళు తనకు ఆ ప్రేమను అతి సులభంగ పట్టిస్తున్నాయి, మనస్సును కళ్ళు దర్పిస్తాయి అన్నది నిజమవుతే. సునంద తన్ను ప్రేమించ లేదనుకోవడం కేవలం మూర్ఖత్వ మౌతుంది. సునంద క్లాసులో వున్నా, కారిడార్‌లో అంత దూరంలో తన పలుకులు వినపడ్డాయంటే చాలు చటుక్కున లెక్చరరు పైనుండి కారిడార్ వైపుకు కళ్ళు త్రిప్పుతుంది... తను అగుపడుతూనే ఆ కళ్ళలో వెలుగు నిండుతుంది...సిగ్గుతో క్రిందకు వాలి పోతాయి.

ఇదంతా ప్రేమకాక మరేమిటి?...

సారథిగారు గంభీరంగా ఏదో తీవ్రంగ ఆలోచిస్తున్నట్లు కూర్చుని వున్నారు. రాజులో అవ్యక్తమైన భయం రేగింది. ఆ తీవ్రాలోచన తమనుగురించి కాదు కద !...ఏమని ఆలోచిస్తుంటారు. మా ప్రేమకు, పెళ్ళికి విఘాతాలు కలిగిస్తారా ?...తమ ప్రేమను హర్షించేలాగే అయితే ఈ తీవ్రాలోచన ఎందుకు?...

రాజు అరచేతుల్లో కొద్దిగ చమట పట్టింది.

ఆకాశంలో నల్లని మేఘాలొక్కొ, ఒక దానిక్రింద కొకటి వస్తున్నాయి. ఆరు న్నర మాత్రమే అయినా చీకటి అలుము కొంటోంది. వృషభాద్రి మెట్లమీద దీపాలప్పుడే వెలిగాయి. గోపురం బల్బుల కాంతి అస్పష్టంగ వుంది.

ఇద్దరూ ఏమీ మాట్లాడుకోలేదు. ఒకరు గాఢ ఆలోచనలోనూ మరొకరు తీవ్ర ఉద్విగ్నతలోనూ కూర్చునివున్నారు. అప్పుడప్పుడు నాన్నగారేదైనా మాట్లాడు తారేమో అన్న భావంతో అటుప్రక్కకు చూసిన రాజు, ఆ గంభీరాకృతిని చూసి చూపులు త్రిప్పుకుంటున్నాడు.

వర్ష మొచ్చేసూచన బాగా అగుపడింది.

'ఇక వెళ్దామా నాన్నా !' అనే కదిలాడు.

'ఊఁ?' ఆలోచనల్లోంచి తేరుకొని రాజువైపే చూశారు సారథిగారు...

'వెళ్దామా ?'

నెమ్మదిగ వో నిముషమయ్యాక లేచారు. మెడత్రిప్పి ఆకాశాన్నంతా చూసారు... నెమ్మదిగ అడిగారు కొడుకును.

'ఏరా ! ఏం మాట్లాడకుండా కూర్చుండి పోయావ్?'

'ఏముంది నేను మాట్లాడ్డానికి ?... నిజానికి మీరే చెప్పాలి. కాని ఏదో తీవ్రంగా ఆలోచిస్తూ వుండిపోయారు.' ఆమాట ఏమంటారో అన్న ఉద్దేశంతో అన్నాడు రాజు.

'ఆ ఏదో జ్ఞాపకానికొస్తే !...ఎలా అని ఆలోచిస్తూండి పోయాను.

ఎలా ?... ఏమిటి ఎలా ??... రాజు మనస్సు మరోమారు స్తబ్దమై పోయింది.

పొరపాటున సునంద కిటికీవద్ద అగుపడుతుందేమో ... అగుపడకుంటే బాగుణ్ణు ... తను కూనిరాగాలు తీయ కుండా నిశ్శబ్దంగా నడవడంచే సునంద తప్పకుండ రాదు.

గంట క్రితం ఇదే రాజు సునందను ఇవ్వాళ చూడలేనన్న బాధతో గిలగిల్లా డాడు...ఇప్పుడు అగుపడుతుందేమో అన్న సంశయంతో గిలగిల్లాడుతున్నాడు.

సునంద ఇంటిప్రక్కనుంచి వచ్చేశారు.

ఇంటి బయట గార్డెన్‌లో నిలుచుని చెల్లెలుకు ఏదో కట్టిస్తున్నది సునంద. వదులైన ముడిలో ముందుకుబడ్డ ఆ వెంట్రుకల సిగ ముఖానికి ఎంతో అందా న్నిస్తోంది ... ఆ పెదవులపైన వెలిగే చిరునవ్వు, ఆ బల్బు కాంతిని మించివుంది.

తాము నిశ్శబ్దంగా పోతున్నారు కాబట్టి సునంద ఇటు చూడదు. నాన్న ఏమీ అనుమానించడు, అనుకున్నాడు రాజు...అయినా బితుకు బితుకు మంటూనే వుంది...నాన్న ఎందుకో వెళ్తుంటారు. వాళ్ళు సామాన్యంగ ఇటుప్రక్కకు తిరిగి నప్పుడు చిట్టా పట్టకుండ కేవలం చూస్తుంటారు ... అందులో అసాధారణ మేముంది ?...అన్న ఊహ రాజుకు రాలేదు...రాజు తన నాన్నగారికేసి చూశాడు.

సారథిగారు ఆపేకంగా అటే చూస్తు న్నారు.

రాజు మరోమారు మనసులో తడ బడ్డాడు.

ఉన్నట్టుండి అడిగారు సారథిగారు.

'ఒరే బాబూ! ఇప్పుడిక్కడ దిగుతున్నార్రా!'

ఆ ప్రశ్న ఎందుకు వేశాడో అనలే అంతు పట్టలేదు. గుండె ఈ అసందర్భపు ప్రశ్నతో గుబగుబలాడింది. అపుడే సునంద ఇటు వో మారుచూసి చూపు మరల్చుకొంది.

'తెలీదు...ఏం నాన్నా?'

'ఏం లేదు. ఏదో జ్ఞాపకానికొస్తేనూ?...'

ఆ జ్ఞాపకానికొచ్చిందేదో తను ఆ మాత్రం అర్థం చేసుకోలేడా?. మనసులో శపించుకున్నాడు. 'ఏ పాపాత్ముడు ఈ విషయాన్ని నాన్నకు తెలిపాడో వాడికి బ్రతుకంతా ఎమ్మెస్సీ ఫేల్ కావాలి ... పుట్టగతుల్లేకుండా పోవాలి...'

సునంద ప్రేమైనా నిశ్చయంగా తెలిసి వుంటే విషయం వేరు ... దురదృష్టవశాత్తూ అది నిశ్చయంగా తేల్లేదు ... అనవసరంగా నాన్న అనుమానపడ్డమూ, ఇదేనా చదువంటూ తిట్టడమూను...

ఈ మారు తన్నుతానే తిట్టుకున్నాడు రాజా ...

ఆ మరునటిరోజు ఉదయం వెంకటరత్నాన్ని కలిశాక నాన్న వెళ్ళిపోయారు.

కాని రాజా మనస్సులో ఆ అసందిగ్ధ భయం, భావం నిలిచిపోయింది.

* * *

మూణ్ణెళ్ల తర్వాత...

తను వేసంగి సెలవుల్లో వుండి, ఎమ్. ఎ. ఫలితాలకు ఎదురుచూసి సంతోషంగ ఊపిరి పీల్చుకున్న పిమ్మట ఒకనాడు ఎలా మొదలుపెట్టాలో, ఏమని చెప్పాలో తెలియక తికమకపడి చివరకు వో ఉత్తరంలో తన విషయం సునంద విషయం వ్రాసి, తమ ప్రేమ విషయం తెలిపి తండ్రిగారి టేబిలుమీద వుంచి ఉద్విగ్నతతో తన గదిలో కూర్చునివున్న రాజాకు అరగంటయ్యాక సారథిగారి వద్దనుండి పిలుపు వచ్చింది'

భయం భయంగ లోపలకు అడుగు పెట్టాడు రాజా.

కాస్సేపయ్యాక సారథిగారు గంభీరంగ తలెత్తి కొడుకువేసి చూశారు.

ఆ కళ్లలో చిరునవ్వులాటివి వున్నట్టు తోచి రాజా తలవంచుకున్నాడు...

నెమ్మదిగ గొంతు పెగల్చుకొని సారథిగారు అడిగారు. 'ఆలోచించుకొనే ఈ నిశ్చయానికి వచ్చావా?'

తల ఎత్తకనే ఊపాడు.

'చూడు! ఏ నిశ్చయానికైనా రావడానికి ఆత్మశుద్ధి ముఖ్యం. అలాగే ఏమైనా చేస్తున్నపుడు కూడ త్రికరణ శుద్ధితో ఆలోచించడం అవసరం... నువ్వు చదువు. ప్రేమించు మరేదైనా చేయి. కాని చేయడానికి ఆ చెప్పానే త్రికరణశుద్ధి. అది అవసరం...అది నీలో వుందా?...'

'ఉందనే నమ్ముతున్నాను.'

'మళ్లీ ఆ చప్పుడేమిటోయ్?...'

'అదే!...వుంది. తప్పకుండ వుంది.' సంపూర్ణ హృదయ విశ్వాసం ఉట్టిపడే గొంతుతో అన్నాడు.

'గుడ్!...అయితే కంగ్రాచ్యులేట్ చేయమంటావ్!...సరే కాని పిల్లెలా గుంటుంది?... ఆ పూట డాబాపై అగుపడ్డావె అంటూ వ్రాశావు ఎవరో గుర్తులేదు.'

వివరాలన్నీ, ఊపిరి పీల్చుకొని హాయిగా చెప్పాడు రాజా.

'నాన్నా! మీరేమనుకోనంటే వో విషయం అడగనా?...'

'అడుగు!'

'అప్పుడు మా యిద్దరి విషయం ఎవరు చెప్పారు నాన్నా మీకు?...మమ్మల్ని పరీక్షించడానికి వచ్చారే అప్పుడు...'

నిశితంగ రాజా కళ్లలోకి చూశారు సారథిగారు. 'నిజం చెప్పమంటావా?... అప్పుడు కాని, ఎప్పుడు కాని మీ విషయం నా కెవరూ చెప్పలేదు ... అంతకుమించి మిమ్మల్ని అసలు పరీక్షించడానికి అసలు రాలేదు...ఏవో నా జ్ఞాపకాలను నెమరు వేసుకోడానికి మాత్రమే వచ్చాను...పూర్ కిడ్స్...వేరేవిధంగ తీసుకొని భయపడ్డారు.'

'ఏమిటి?... నిజమేనా? ... ఏం జ్ఞాపకాలు నాన్నా?...' కుతూహలంగా అడిగాడు రాజా.

'ఎందుకు లేవోయ్ అవన్నీ...నేనూ నీలాగే అక్కడ చదువుతున్న రోజుల్లో తిరిగివచ్చి, తండ్రి వత్సేత్ కా[illegible] కొడుకు వయ్యాలి...దట్సెనఫ్!...'

అర్థంకాక విరుత్సాహంగా చూశాడు రాజా.

సారథి చెప్పారు... 'తిరుపతి కెప్పుడు వచ్చినా, యూనివర్శిటీమంచి ఆ దార్లనెప్పుడు చూసినా పాతజీవితం గుర్తొస్తుందిరా! ... సునంద వున్నదే అదే ఇంట్లోనే నా జూనియర్ ఒకమ్మాయి వుండేది...రోజూ డాబాపైన అగుపడేది ...దార్లో పోతున్న వాళ్లను, అటు ఆకాశం దార్లో పోతున్నవాళ్లనుచూస్తూ ఆ సంధ్యారుణకాంతిలో మిల మిల లాడుతుండేది...పూర్ ఫెలోను... దార్లో నేను పోతున్నపుడు, ఎప్పుడైనా చూపులు కల్సుకొంటే, నన్ను చూట్టానికి అక్కడ వుందని భ్రమలో పడేవాడిని ... అఫ్‌కోర్స్ నా భ్రమంతా ఒకనాడు కరిగిపోయిందనుకో ... తమాషాగ జీవితంలో ప్రేమనే ఆ ఎండమావి దగ్గరకు ప్రయాణంచేసిన అనుభవం మాత్రం మిగిలింది...ఆ రోజు ఆ సాయంత్రం అలా మనసులో మెదిలింది ఆ డాబా, ఆ అమ్మాయి ... అలా వెళ్లిచూసి వద్దామని బయల్దేరాను. అదృష్టవశాత్తూ ఆనాడూ అదే డాబాపై వో చక్కని అమ్మాయి అగుపడింది ... అంతేనోయ్...నిన్ను పరీక్షించడానికి కాదు ఆ పూట వచ్చింది ... అసలిప్పుడే నీ ఉత్తరంవల్ల తొలిమారుగ తెలుస్తోంది మీ విషయం.

'ఒరే బాబూ!' ఇంట్లోనుంచి తల్లిగారి గొంతుక వినిపించింది.

'వస్తున్నా నమ్మా' రాజా గొంతులో అదో అవ్యక్తమైన భారం ధ్వనించింది.

'వెళ్ళిరా!... మీ అమ్మకు మాత్రం చెప్పకు ... తెలిసినా నవ్వి కొట్టిపడేస్తుందనుకో...వేళాకోళం చేయడం ఎక్కువౌతుంది...అంతేత!...'

గుమ్మం దాటుతున్న రాజా వెనక్కు తలత్రిప్పి చూశాడు. ఆ చూపులో ... 'మనమంతా ఒకేపార్టీ నాన్నా...నాకు వేరే చెప్పాలా?...' అన్న భావన అగుపడింది సారథిగార్కి. ●

కామికాక మోక్షకామి కాదు



బులుసు వెంకటరమణయ్య

మొదట్లో లౌకిక సుఖాలను అనుభవించిన పిదపనే మోక్షానికి ప్రయత్నం చెయ్యవలసి ఉన్నది. మహాతపస్వులు కూడా తమ తపోవనాల్లో కొంతకాలం గృహస్థ ధర్మాలను ఆదరించిన తర్వాతనే సాధనచేసి మోక్షాన్ని సాధించగలిగారు.

పూర్వకాలంలో బృహద్రథుడనే రాజు ఉండేవాడు. అతడు పాటిలేని బలపరాక్రమాలు కలవాడు. ఎంతో కాలం భూమండలాన్ని ఏకచ్ఛత్రంగా పాలించాడు. దాన ధర్మాలకు పేరుపడినవాడు. రాజ్యభోగాలను అనుభవించి_విరక్తుడయినాడు. దృశ్యమయినదంతా అశాశ్వతమని నిశ్చయం కలిగిందతనికి. అతడు తన కుమారుడికి రాజ్యాన్ని అప్పగించి తపస్సు చేసుకోడానికి అరణ్యానికి వెళ్ళిపోయాడు.

రాజు ఆ వనంలో సూర్యుణ్ణి చూస్తూ ఊర్ధ్వబాహుడయి ఎంతో కాలం ఘోరంగా తపస్సు చేశాడు. అతని తపస్సుకు మహామునులు కూడా మిక్కిలి ఆశ్చర్యపోయారు. ఒకనాడు మహాతపశ్శాలీ, బ్రహ్మవిదుడూ అయిన శాకాయన్య మహాముని పొగలేని అగ్నివలె ప్రకాశిస్తూ, ఆ రాజువద్దకు వచ్చి "ఓ రాజా! నీవు ఏమి కోరి యింత ఘోరంగా తపస్సు చేస్తున్నావో చెప్పు. నీకు ఏమి కావాలో దాన్ని నేనిస్తాను. ఇక తపస్సు చాలించు" అని అన్నాడు.

ఆ మహాముని మహత్తు రాజుకు తెలుసు; ఆత్మస్వరూపాన్ని తెలియజెయ్యగల మహాత్ముడు అతడే అనిన్నీ తెలుసును. బృహద్రథుడు ఆ మాటలు విని, ఆ మహామునికి నమస్కరించి "హే భగవన్! నేను ఆత్మజ్ఞానం లేనివాడను. నీవు ఆత్మస్వరూపాన్ని తెలియజెయ్యాలని ప్రార్థిస్తున్నాను." అని అన్నాడు.

ఆ మాటలు విని మహర్షి "రాజా! మొదటనే అసాధ్యమైన దానిని కోరడం తగదు. నీవు ఇంకా కొంతకాలం లౌకిక సుఖాలు అనుభవించదగిన వయస్సులోనే ఉన్నావు. తృప్తి తీరేటట్లు వాటిని అనుభవించిన తర్వాతనే బ్రహ్మజ్ఞానాన్ని గురించి ఆలోచించాలి" అని అన్నాడు.

అప్పుడు రాజు "మహాత్మా! ఎముకలతోను, చర్మంతోను, పేగులతోను, మాంసవసాదులతోను యీ శరీరం నిర్మింపబడి ఉన్నది. అనేక విధాల మలాలతో దుర్గంధపూరితమై ఉన్నది. అరటిబోదెవలె నిస్సారమై ఉంటుంది. కామోపభోగాల మూలంగా ఈ శరీరంవల్ల కలిగే తృప్తి ఏముంటుంది? ఏమి ఆనందం కలుగుతుంది? భ్రాంతివల్ల సుఖాభావాన్ని సుఖంగా భావించి చాలాకాలం అమూల్యమైన కాలాన్ని వ్యర్థం చెయ్యనే చేశాను. ఈ దేహం జరామరణాలు, క్షుత్పిపాసలు, కామక్రోధాదులు మున్నగువానిచేత అభిహతమై ఉంటుంది. ఇవి దేవతలకు కూడా తప్పించుకోరానివి. నేను కూపస్థ మండూకంవలె అజ్ఞానంలో మునిగి ఉన్నాను. నన్ను ఉద్ధరించక తప్పదు" అని అతని కాళ్ళు పట్టుకుని ప్రాధేయపడ్డాడు.

ఆ రాజర్షి మనస్సు పరిపక్వదశను గుర్తించి శాకాయన్య మహర్షి ఆ రాజు కోరిన బ్రహ్మజ్ఞానాన్ని ఉపదేశించాడు.

కొంతకాలం లౌకిక సుఖాలను అనుభవిస్తేనే కాని మనస్సు పరిపక్వస్థితిని పొందదు. ●



జరిగిన కథ

కల్యాణి ఆ ఆఫీసులో కొత్తగా చేరింది. అక్కడ పని చేస్తున్న వారందరిలోనూ మురళిపై ఆమెకి సదభిప్రాయం ఏర్పడింది. ఈ సదభిప్రాయమే ఆమెని అతనికి సన్నిహితురాలిగా చేసింది. ఆఫీసులో తోటివారి విమర్శ ఆరంభ మయ్యాయి. ఒకరోజు కల్యాణి తన పుట్టుపూర్వోత్తరాలని మురళికి చెప్పుకున్నది. మురళి పూర్తిగా వినకుండానే ఆమెనుంచి సెలవు తీసుకున్నాడు. కల్యాణి మనసు పరిపరివిధాల పోయింది. ఆమె వేశ్యజాతిలో పుట్టడమే అందుకు కారణం. తను ఎంత నీతిగా బ్రతుకుతున్నా ఈ సమస్య వెన్నాడుతూనే వుంది. మురళి కల్యాణిని పెళ్ళి చేసుకోడానికి సిద్ధమయ్యాడు.

6

వాసు పిన్నికూతురు సీత—సీత తండ్రి చిదంబరానికి బొంబాయిలో వుద్యోగం. ఆయన కుటుంబంతో దాదర్‌లో ఒక ఫ్లాటులో వుంటున్నాడు. సీతకి ఒక అన్నా ఒక అక్కా ఇద్దరు తమ్ముళ్ళూ వున్నారు. అక్కకి పెళ్ళయి అత్తవారింటిలో వుంది. అన్నయ్య చదువుకుంటున్నాడు. సీతకూడ కాలేజీలో చదువుకుంటోంది. తమ్ముళ్ళిద్దరూ హైస్కూల్లో చదువుకుంటున్నారు.

వాళ్ళు వుంటున్న బిల్డింగులోనే ప్రక్క ఫ్లాటులో మరో తెలుగు కుటుంబం వుంది. ఒకే అంతస్తులోవున్న ప్రక్క ప్రక్క ఫ్లాటులు కావటంచేతనూ, రెండూ తెలుగు కుటుంబాలు కావటం చేతనూ, ఆ రెండు కుటుంబాలమధ్య స్నేహం. ఒకరింటికి ఒకరు రాకపోకలు సాగించటం కాస్త ఎక్కువగానే వుండేది—అయినా ఎంతస్నేహం వున్నా ఆ రెండు కుటుంబాలమధ్యా కులం అనేది ఒకటి అడ్డువచ్చి ఆ స్నేహానికీ, రాకపోకలకీ ఒక పరిధి ఏర్పరిచి అవి దాటిరాకుండా చేసింది.

అలాంటి సమయంలో, తన కూతురు సీత పొరుగువాళ్ళబ్బాయి సత్యంతో కాస్త చనువుగా వుంటున్నట్లు అనుమానం తోచింది సుందరమ్మగారికి — అప్పుడే నిలదీసి అడగాలనిపించినా తన అనుమానానికి ఆధారం ఏమీ లేదేమో, బొంబాయి లాంటి మహాపట్నంలో వుంటూ కాలేజీ చదువులు చదువుతున్న కూతురు కాస్త సోషల్‌గా నలుగురితోనూ మాట్లాడటంలోనూ, కుటుంబంలో వ్యక్తులందరి మాదిరిగానే సత్యంతోనూ కాస్త సరదాగా ఖబుర్లు చెప్పటంలోనూ అనుచితం ఏమీ లేదేమోనన్న భావం మరో ప్రక్కనుంచి వెనక్కి తియ్యటంవల్లనూ మనస్సులో మాట మనస్సులోనే వుండిపోయింది. కాని అలా చాలాకాలం ఉపేక్షించి వూరుకోటానికి ఆ తల్లి ప్రాణం ఒప్పలేదు. 'నిజం కానీ, కాకపోనీ, తన అనుమానం నివృత్తి చేసుకోవాలి—వయస్సులో వున్న పిల్ల పరాయి మొగవాడితో అంతగా కిలకిలలు పకపకలూ పోతూ ఖబుర్లేసుకు కూర్చోటం ఏమిటి? ఏదోలే, చిన్నప్పటినుంచి స్నేహంగా వున్నారు అని తను సరిపెట్టుకున్నా చూసేవాళ్ళంతా ఏమనుకుంటారు? అయినా పరీక్షలు దగ్గర పెట్టుకుని శ్రద్ధగా పుస్తకాలు చదువుకోకుండా అన్నమానా ఏదో వంకని ఆ పొరుగింటికి పెత్తనాలేమిటి? అనుకుంటూ ఆవిడ ఆలోచనలు సాగుతూనే వున్నాయి.

నా సాయంకాలం సినీమాస్టార్‌లా అలంకరించుకున్న సీత తల్లిదగ్గరికి వచ్చి

సినిమాకి వెళ్తున్నాము అని చెప్పింది.

'ఎవరెవరు వెళ్తున్నారు?' అందావిడ యథాలాపంగానే.

'నేనూ వాళ్ళమోహిని వెళ్తున్నాం' అంది సీత ఏమాత్రం తడుముకోకుండా. మోహిని సీత స్నేహితురాలు, రెండిళ్ళ అవతల వుంటున్నారు.

'సరే—వెళ్ళిరండి.' అంది సుందరమ్మ గారు.

రాత్రి తొమ్మిదిగంటలు దాటింది. కూతురు రాకకోసం చూస్తూ కిటికీ దగ్గర నిలబడిన సుందరమ్మగారు ఇంటి ముందు టాక్సీ ఆగటంచూసి కళ్ళు చిట్లించుకుని మరీ చూసింది. అంత దాకా ఆవిడకి తనకూతురు మోహినితోనే సినిమాకి వెళ్ళింది అన్నదాంట్లో ఎలాంటి అపనమ్మకం కలగలేదు గాని ఇప్పుడీ టాక్సీని చూస్తే మాత్రం ఏదో అనుమానం భయంలాంటి భావాలతో మనస్సు ఉలిక్కిపడి నట్లయింది—ఏమో, బస్సులు ఎంతకీ దొరకలేదేమో ఇద్దరమ్మాయిలూ కలిసి టాక్సీ చేసుకు వచ్చారేమో అనే ఆశాభావం మరో ప్రక్కనుంచి పెనుగులాడుతూనే వుంది. అంతలోనే టాక్సీ తలుపులు తెరుచుకుని సీతా సత్యం దిగి మెల్లిగా మేడమెట్లు ఎక్కి పైకి వచ్చారు.

సుందరమ్మగారిలో కోపం, అసహ్యం కటలు తెంచుకున్నాయి. అయినా తను నోరు చేసుకుంటే ఇంట్లో మరీ అల్లరి అవుతుందనే ఆలోచన వచ్చి కాస్త నిదానంగానే అడిగింది తలుపు తీస్తూ.


'టాక్సీలో వచ్చినట్లున్నావే.' అని.

'అవును. సినిమాలో వాళ్ళ సత్యంగారు కనిపించారు. బస్సులకోసం ఎంతసేపని కాచుకు కూర్చుంటాం, టాక్సీలో వెళ్ళిపోదాం అన్నాడు' అంది తొట్రుపాటుని దాచుకుంటూ.

'మరి వాళ్ళమోహిని.'

'ఆ అమ్మాయిని ఎక్కించుకున్నాం—వాళ్ళింటిదగ్గర దింపేశాం.' విసిగేసింది సీత.

'చూడు సీతా—నువ్వేం చిన్నదానివి తెలియనిదానివి కాదు—చదువుకుంటున్నావు—అన్నీ తెలిసినదానివి—ఇలా అర్ధరాత్రి అపరాత్రి పరాయిమొగాడితో కలిసి టాక్సీ



ఆచరణలో...

ళ్లో తిరుగటం ఎంత అప్రతిష్ఠకి దారి తీస్తుందో నేను విడమరిచి చెప్పాలా — అసలు... ఈమధ్య కొన్నాళ్ళుగా నేను అనుకుంటూనే వున్నాను — ఏదో ఇరుగూ పొరుగూ అన్నాక కాస్త మాటా మంచీ వుండాలి కాని ఇంత మితిమీరిన చనువూ, దోస్తీ ఏమిటి నీకు—అందులో ఆ అబ్బాయితో—ఏ ధోరణిలో వున్నారో నాన్నగారు అంత పట్టించుకోలేదు. లేకపోతే ఈపాటికే ఎంతరాద్ధాంతమో అయేది — ఇంకనుండయినా నువ్వు కొంచెం జాగ్రత్తగా వుండు— పాటికి పదిసార్లు వాళ్ళింటికి వెళ్ళకు— మనలో మరే దురుద్దేశ్యమూ లేకపోయినా అవతలివారికి ఏవేళ్టికి ఏం బుద్ధి పుడుతుందో చెప్పలేం...'

సీత చీర మార్చుకుంటూ మౌనంగానే తల్లి ఉపన్యాసం అంతా వింది- ఆ తరువాత మౌనంగానే కాస్తంత అన్నం తిన్నాననిపించి, చెయ్యి కడుక్కుని వెళ్ళి పడుకుంది.

మళ్ళీ ఏదో చెప్పాలని కూతురు మంచం దగ్గరికి వెళ్ళిన సుందరమ్మగారు సీత కళ్ళకి చెయ్యి అడ్డం పెట్టుకుని ప్రక్కకి తిరిగి పడుకుని వుండటంతో జరిగినదానికి తను ఇప్పటికే సిగ్గుపడుతోందనీ అసలే పశ్చాత్తాపంతో బాధపడుతున్న పిల్లని మాటలతో ఇంకా ఇంకా పీడనం చెయ్యటం ఎందుకులే అని మాట్లాడకుండా తన మంచందగ్గరికి వెళ్ళిపోయింది!

ఆ నాటినుంచీ సుందరమ్మగారు కూతురు ప్రవర్తనని ఓకంట జాగ్రత్తగా కనిపెడుతూనే వుంది— సీత తన కాలేజీ ఏమో చదువేమో ఆ ధోరణి తప్పితే సినిమాలూ షికార్లు మానేసింది. పొరుగింటికి వెళ్ళటంలేదు.

'చిన్నతనం—మంచీచెడూ తెలుసుకునే జ్ఞానం లేదు— సరదాగా తిరుగుదాం నలుగురితో స్నేహంగా వుందాం అన్న ధోరణి తప్పితే దానివల్ల వచ్చే దుష్పరిణామాల గురించి ఆలోచించే వయస్సు లేదు—అది కూడనిపనే అమ్మాయి ఒకసారి మందలిస్తే తన పొరపాటు తెలుసుకుని బుద్ధి తెచ్చుకుంది ... ఈమాత్రం దానికి వాళ్ళ నాన్నగారిదాకా వెళ్ళి తెలివితక్కువగా అల్లరిచేశాను కాదు.' అనుకుంది సుందరమ్మగారు చాలాసార్లు.

రెండుమూడు నెలలు గడిచిపోయాయి. సీత పరీక్షలయిపోయాయి.

'అమ్మా—ఇవాళ సినిమాకి వెళ్తాను.' అంది సీత, సాయంకాలం చపాతీలకి పిండి కలుపుతున్న తల్లిదగ్గరికి వచ్చి.

'సరే వెళ్ళు—ఏ సినిమాకి ?'

సీత చెప్పింది.

'అయితే అమ్మాయిల్ని కూడ తీసుకు వెళ్ళరాదా —ఎప్పటినుంచో సరదా పడుతున్నారు.' అంది సుందరమ్మగారు కలిపిన పిండిమీద మరో పళ్ళెం బోర్లించి వాష్ బేసిన్‌లో చెయ్యి కడుక్కుంటూ.

'ఉహూ, వాళ్ళని తరువాతెప్పుడయినా వెళ్ళమను. టిక్కట్లు దొరకటం చాలా కష్టంగా వుంది—మోహిని మా ఇద్దరికీ రెండుటిక్కట్లు బుక్‌చేసి అట్టే పెట్టింది, నే వెళ్తున్నా.' అంటూనే గదిలోకి వెళ్ళిపోయింది, తల్లి మరేమనటానికి అవకాశం ఇవ్వకుండా. బట్టలు మార్చుకుని మరో పదినిముషాల్లో సీత సినిమాకి వెళ్ళిపోయింది.


రాత్రి ఏడుగంటలు దాటింది— షికారుకి వెళ్ళిన చిదంబరం, ఆడుకోటానికి వెళ్ళిన, పిల్లలు ఇంకా యింటికి రాలేదు — అప్పుడే వంటపని ముగించుకుని వచ్చి గదిలో కూర్చుని వారపత్రిక తిరగేస్తోంది సుందరమ్మగారు. కాలింగ్‌బెల్ మ్రోగటంతో పుస్తకం కుర్చీలో పడేసి లేచివెళ్ళి తలుపు తీసింది. ఎదురుగా మోహిని. ఆ పిల్లని చూస్తూంటేనే సుందరమ్మగారి మనస్సు వులిక్కిపడింది— ఆ వులికిపాటుని కప్పిపుచ్చుకుంటూ ఏదో అడగాలని ఆవిడ అనుకుంటూండగానే మోహినే అంది లోపలికి వస్తూ, 'సీతదగ్గర నా పుస్తకం ఒకటి వుండిపోయింది — ఏం తోచటం లేదు— అది తీసుకువెళ్దామని వచ్చాను—'

ఆ పిల్ల ధోరణి చూస్తూంటే సినిమాకి వెళ్దాం అని ప్రోగ్రాం వేసుకున్నట్లు, టిక్కట్లు ముందుగానే రిజర్వు చేయించినట్లూ ఏమీ అనిపించటంలేదు — సీత ఎవరితో వెళ్ళిందో అని క్షణంలోనే వూహించుకో గలిగింది.

'సీత ఎక్కడికో వెళ్ళింది — రేపురా పుస్తకానికి— ఏం తోచకపోతే కాస్సేపు కూర్చుని నాతో కబుర్లు చెప్పు.' అంది సీతమీద కలిగిన ఆగ్రహాన్ని అణచుకుని మామూలుగా మాట్లాడటానికి ప్రయత్నిస్తూ.

'రేపు వస్తాలెండి.' అంటూ వెళ్ళిపోయింది మోహిని.

కాస్సేపటి తరువాత చిదంబరం, పిల్లలూ తిరిగి వచ్చారు — వాళ్ళతో



మాట్లాడుతున్నా, వాళ్ళకి అన్నం పెడ్తున్నా ఏపని చేస్తున్నా సుందరమ్మగారిలో పరధ్యానం— ఆవిడ మొహంలో వేదనా చిహ్నాలు స్పష్టంగా కనిపిస్తూనే వున్నాయి. 'అలా వున్నావేం.' అని చిదంబరం ఒకటి రెండుసార్లు అడగనుకూడ అడిగాడు.

ఏం చెప్పాలో ఎలా చెప్పాలో తెలియని దానిలా, 'ఎలా వున్నాను,' అని ఎదురుప్రశ్న వేసి తప్పించుకుంది ఆవిడ.

వాళ్ళ భోజనాలు అయిపోయాయి. 'సీత వచ్చాక అదీ నేనూ కలిసి తింటాము.' అంటూ గిన్నెలు సర్ది మూతలుపెట్టి వచ్చేసింది.

గదిలో కూర్చుని మాట్లాడుతున్నా ఆవిడ దృష్టి కిటికీలోంచి కనిపిస్తున్న బయటి రోడ్డుమీదే వుంది. ఇవాళ ఏమైనాసరే సీ ని నిలదీసి అడగాలి— అసలు అది ఎలా వస్తుందో చూడాలి. ఇదే ఆవిడ ధ్యాస.

తొమ్మిది అవుతూనే పిల్లలూ చిదంబరం నిద్రలకి వుపక్రమించారు. చిదంబరం తెల్లవారగట్ల నాలుగుగంటలకే నిద్ర లేచిపోతాడు అందుకు అతను సాధారణంగా త్వరగానే నిద్రపోతాడు—పిల్లలూ అంతే.

తొమ్మిదిన్నర దాటింది — సుందరమ్మగారు ఊపిరి పీల్చటం, రెప్ప వెయ్యటం కూడ మరిచిపోయినట్లు రోడ్డువైపుకే కళ్ళు చిట్లించి చూస్తోంది — అలా చూస్తున్న ఆవిడకి దూరంగా రెండు ఆకారాలు మెల్లిగా నడుచుకుంటూ రానటం కనిపించింది. ఆవిడ గుర్తుపట్టింది. సందేహంలేదు—వాళ్ళు సీతా, సత్యనారాయణా 'హు ఎంత సిగ్గుమాలిన వని' అనుకుంది బుసలు కొడుతున్న ఆవేశంతో. వాళ్ళు గేటు తెరుచుకుని లోపలికి వచ్చేదాకా అలాగే నిలబడి ఆదుర్దాతో మెల్లిగా తలుపు తియ్యటానికి వెళ్ళింది — తలుపు తెరవగానే ఎదురుగా నిలబడివున్న కూతుర్ని చూస్తూంటే ఆవిడకి ఒంటినిండా తేళ్ళూ జెర్రెలూ పాకినట్లయింది — ఆగ్రహం, ఆవేశం జుగుప్సలాంటి భావాలు ఎన్నో ఒకదానితో ఒకటి పోటీపడి మరీ ఆవిడ కంఠం నొక్కేస్తున్నా ఎలాగో గొంతు పెగుల్చుకుని,

'సాయంకాలం మోహిని నీకోసం వచ్చింది.' అంది కూతుర్ని లోపలికి రానిచ్చి మళ్ళీ తలుపులు గడియ వేస్తూ.

సీత కళ్ళల్లో ఒక్కక్షణం తొట్రుపాటు కనిపించినా మళ్ళీ అంతలోనే నిలదొక్కుకుంది కాని సమాధానం ఏమి చెప్పలేదు. ఆ మౌనం చూస్తూంటే సుందరమ్మగారికి మరీ తిక్క రేగుకు వచ్చింది.

'నువ్వు మోహినీ కలిసి సినిమాకి వెళ్తున్నాం అని చెప్పావ్' అంది.

'మోహినితో వెళ్ళలేదు—నేనూ సత్యం గారూ కలిసి వెళ్ళాం.'

కూతురు అలా నిర్భయంగా ఏమాత్రం తొణకకుండా అలా సమాధానం చెప్పటం చూస్తూ సుందరమ్మగారే ఒక్కక్షణం తెల్లబోయింది. అంతలోనే సర్దుకుని—

'నేను అదివరకోసారి చెప్పాను— ఆ అబ్బాయితో మితిమీరిన స్నేహమూ, షికార్లూ కూడదని — నా మాటంటేనే నీకేం లక్ష్యం లేనట్లుంది — చూసిన వాళ్ళు నలుగురూ ఏమైనా అనుకుంటారనే జ్ఞానమైనా లేదేమే నీకు? ఈ విషయం నాన్నగారిదాకా వెళ్తే ఏం జరుగుతుందో తెలుసా నీకు?,... తల్లి కళ్ళెర్రజేస్తూ కోపంగా మందలిస్తూంటే సీత బిక్కమొగం వెయ్యలేదు. కనీసం కాస్తయినా బెదిరినట్లు కూడ కనిపించలేదు — పైనుంచి తగేసి సమాధానం కూడ చెప్పేసింది.


'ఇంక ఇప్పుడు ఎవరికి తెలిసినా నాకేం భయంలేదు — మేమిద్దరం పెళ్ళి చేసుకోబోతున్నాం...'

వింటున్న సుందరమ్మగారి నోటంట మాట పెగల్లేదు ఒక్కక్షణం—నాగరికత ప్రబలి ఆడామగా విచక్షణలేకుండా స్నేహాలు కలుపుకుని సరదాగా తిరగటం అన్నది కొన్ని కొన్నిచోట్ల అతి సామాన్యం అయిపోయిందని, తన కూతురు కూడ అలాంటి నాగరికతా వ్యామోహంలోనే పడి కొట్టుకుంటోందని, ఇంక అలాంటి పిచ్చి పిచ్చి పనులు చేయకని నయానో భయానో చెప్పి బుద్ధిగా యింట్లో కూర్చోపెట్టాలని ఎన్నో అనుకుంటున్న సుందరమ్మగారికి సీత చెప్పినది వింటూంటే తల తిరిగి పోయినట్లయింది ... చివరికి గొంతు పెగల్చుకుని కాస్త గట్టిగానే అంది.

'ఏమిటే నువ్వనేది?'

'నేను సత్యంగారిని పెళ్ళి చేసుకుంటాను' మళ్ళీ అదే సమాధానం.

'నోరుముయ్యి—అక్కే, ఇష్టం వచ్చినట్లు వాగావంటే కాళ్ళూ చేతులూ కట్టి గదిలోవేసి తలుపులు తాళాలు వేసేస్తాను...



పెళ్ళి చేసుకుంటుందిట, పెళ్ళి — వాడి కులం ఏమిటో తెలుసునా? ఎన్ని చదువులు చదివి—, ఎన్నివూళ్ళు తిరిగినా మన ఆచార వ్యవహారాలనీ మన సాంప్రదాయాన్నీ ప్రాణప్రదంగా కాపాడుకుంటూ వస్తున్నాం — మందు తాగినట్లే కోడిగుడ్డు తీసుకోండి అని డాక్టరు ఎన్నిసార్లు చెప్పినా ససేమిరా వల్లకాదనుకున్నాం. అంత అసహ్యం ఆ పదార్థం పేరు చెప్తేనే... అలాంటిది వాడితో ఎలా కాపరం చెయ్యాలనుకుంటున్నావు? అసలు నీకు వంటిమీద స్పృహ వుండే ఆమాట అన్నావా...'

ఆ సరికే నిద్రాభంగమైన చిదంబరం కాస్సేపు అలా మంచంమీద పడుకుని వుండే భార్యమాటలు విని విషయం అర్థం చేసుకుని తారామండలానికి ఎగురుతున్నట్లు లేచివచ్చాడు.

తండ్రి అడుగులచప్పుడు వింటూనే సీత కొద్దిగా జంకినట్లయింది. ఎర్రగా చింతనిప్పుల్లావున్న అతనికళ్ళూ, జేవురించివున్న మొహం చూస్తూ బిక్కచచ్చిపోయింది — తల్లితో చెప్పినట్లు నిర్భయంగా తండ్రి ఎదుట మాట్లాడటం సాధ్యం కాదేమో ననిపించింది. అయినా వెనక్కి తగ్గకుండా నిలదొక్కుకోటానికే ప్రయత్నించింది—

భర్త వాలకం చూసి సుందరమ్మగారు కాళ్ళుచేతులూ వణుకుతూంటే ఇంక ఏం

ఆచరణలో ...

చెప్పాలో ఎవరికి చెప్పాలో తోచక అలాగే నిలబడి పోయింది.

చిదంబరం కూతురుకి కాస్త దగ్గరగా వచ్చి చెయ్యిజాపి గబుక్కున ఆ పిల్ల జబ్బ పుచ్చుకుని ఆమెని తన వేపుకి తిప్పుకుంటూ. 'ఏమిటే అంటున్నావు?' అన్నాడు.

సీత వెంటనే సమాధానం చెప్పలేదు.

'ఊఁ — మాట్లాడవేం? ఇప్పటిదాకా అమ్మతో నువ్వు చెప్పున్నదేమిటే.' అన్నాడు. మనిషి ఆ పాదమస్తకం ఒక విధమైన ఆవేశంతో వూగిపోతున్నాడు. కూతురు చేతిని పట్టుకున్న ఆయన చెయ్యి అంతకంతకీ బిగుసుకుపోతూ ఆయనలో ఉధృతం అవుతున్న ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తోంది.

ఇంక మౌనంగా వుంటే లాభం లేదని, 'నేను — నేను నిర్ణయించుకున్నాను. అదే చెప్పాను,' అంది చెయ్యి విడిపించుకోటానికి ప్రయత్నిస్తూ.

'పెళ్ళి చేసుకుంటున్నావా?'

'ఔను,' అన్నట్లు గబగబ తల ఊగించింది సీత.

'ఎవర్ని?'

'సత్యంగారిని.'


'ఛీ — సిగ్గుమాలినదానా,' — ఒక్క ఊపున ఆయన తోసిన తోపుకి సీత వెళ్ళి గుమ్మంమీద పడి తల చిట్లిపోవలసిందే—

కాని, అక్కడే వున్న సుందరమ్మగారు అడ్డువచ్చి తన చేతులలోకి కూతుర్ని తీసుకుని ఏడుపుగొంతుతో అంది.

'చూడమ్మా' అన్నీ తెలిసినదానివి. చదువుకున్నదానివి — మరొక్కసారి బాగా ఆలోచించు ... వంశానికింత అప్రతిష్ఠ తెచ్చేపని చెయ్యకు... ఇరవైఏళ్ళు నిండినా ఇంతవరకూ పెళ్ళి ప్రయత్నాలే చెయ్యటం లేదనీ పొత్తిగా మొగరాయుడిలా పెంచుతున్నామనీ ఇప్పటికే మన వాళ్ళంతా దెప్పి పొడుస్తున్నారు... ఇంక నువ్వీ పెళ్ళి చేసుకుంటే ఏం మళ్ళీ వాళ్ళందరి మొహం చూడగలమా ... అక్కయ్యలా నీకూ అనువైన సంబంధం చూసి పెళ్ళి చెయ్యాలనీ, మీరంతా సుఖంగా సంతోషంగా వుంటే చూసి ఆనందించాలనీ ఎన్నో ఆశలు పెట్టుకున్నాం...'

'అప్పుడు మాత్రం నేను సుఖంగా వుండనని ఎందుకనుకోవాలి? నిజంగా నా సుఖం ఒక్కటే మీకు కావల్సిందయితే ఈ పెళ్ళికి ఒప్పుకోండి—'

'హుఁ — సుఖంట సుఖం — నువ్వు చేసిన పనికి సిగ్గుతో కుమిలిపోతూ నీ సుఖం చూసి సంబరపడమంటావా? ఎంత డబ్బు వున్నా ఎన్ని సౌఖ్యాలు అనుభవిస్తున్నా, ఇంత అప్రతిష్ఠ పని చేసిన నిన్ను చూస్తూ శాంతిగా ఎలా బ్రతకగలమనుకుంటున్నావే... ఇదేనా ఇన్నాళ్ళూ పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులకి నువ్వు చేప్పే సమాధానం? చూడు సీతా, నీకూ తెలుసు నాకు మిగిలిన పిల్లలంతా ఒక ఎత్తూ నువ్వు ఒక్కదానివీ ఒక ఎత్తూను — మా అమ్మపేరు పెట్టుకుని నిన్ను పసితనం నుంచీ ఎంతో అపురూపంగా చూసుకుంటున్నాను. నువ్వు అడిగినదేదీ కాదనలేదు. ఒక విధంగా చెప్పాలంటే నా మితిమీరిన వాత్సల్యమే నువ్వు కాస్త సరదాగా తిరుగుతున్నా చూసీ చూడనట్లు వూరుకునేలా చేసింది. మొదట్లోనే నేను కాస్త కట్టడి చేసివుంటే నువ్వు ఇంతకి తెగించే దానివి కాదు— కాని ఒక్కటి ఆలోచించు. తల్లిదండ్రులు బిడ్డల ఎడల చూపించే వాత్సల్యాన్ని వారికిచ్చే స్వేచ్ఛని ఇలా దుర్వినియోగం చేసుకుని వాళ్ళ గుండె



ళ్లనే కుంపటిని రగిలిస్తానంటం నీకేమైనా న్యాయంగా వుందా? నేను బ్రతిమాలుకుంటున్నాను. నీ మనస్సు మార్చుకో'... తండ్రి ఆవేశాన్ని అదుపులోకి తెచ్చుకుని కాస్త ఒక మెట్టు దిగి వచ్చినట్లు మాట్లాడటంతో సీతకి మరింత ధైర్యం వచ్చింది.

'నేను చేస్తున్న పనిలో తప్పు లేదని నేను నమ్మినప్పుడు, నేనింకొకరికి ఎందుకు భయపడాలి? ఈ కులాలూ గోత్రాలూ అన్నీ మనం ఏర్పరచుకొన్నవి. వాటిని లెఖ్ఖ చెయ్యకుండా నేను బ్రతక దలుచుకున్నప్పుడు, ఇందులో మరొకరు వేలెత్తి చూపించటానికీ నవ్వటానికీ ఆస్కారం లేదు. ఒకవేళ అలా ఎవ్వరైనా చేసినా నేను లక్ష్య పెట్టను — నాకు నచ్చిన విధంగా బ్రతికగలిగే హక్కు నాకు వుంది.'

'హు — హక్కు — సరే వెళ్ళు — కాని మళ్లీ జన్మలో నీ మొహం నాకెవ్వరికీ చూపించటానికి వీల్లేదు. ఊఁ' అంటూ చిదంబరం కూతుర్ని నెట్టి గుమ్మం వైపుకి నెట్టబోతూంటే,—

'ఏమిటండీ, మీరు కూడా చిన్నపిల్లతో సమంగా వదరుతున్నారు. అజ్ఞానంతో అది ఏదో అంటే నచ్చ చెప్పాలి కాని...' అంటూ ఏదో చెప్పబోయింది సుందరమ్మగారు.

'పరిస్థితి ఇంతవరకూ వచ్చాక, ఇంకా ఇంకా నచ్చ చెప్పటం నా తరం కాదు—సరే సీతా, నీకు మరొక్క అవకాశం ఇస్తున్నాను. బాగా ఆలోచించుకో. తెల్లవారే సరికి నీ మనస్సు మార్చుకుంటే మామూలుగా ఇంట్లో వుండు — లేకపోతే ఇంక ఇంతే — తెల్లవారింతరువాత నీకు ఈ ఇంట్లో స్థానం వుండదు.' అనేసి గబగబ అడుగులు వేసుకుంటూ తన గదిలోకి వెళ్ళిపోయాడు.

ఆ రాత్రంతా ఆ ముగ్గురూ జాగారం చేశారు.

తను ఊహించని ఎదురుదెబ్బ, పరాభవం నిలువునా దహించి వేస్తూంటే బాధతో కోపంతో కుమిలి పోయాడు చిదంబరం.

కన్నీళ్లతో కూతుర్ని బ్రతిమాలుకుంటూ, చివాట్లు వేస్తూ కాలం గడిపింది సుందరమ్మగారు.

దేనికీ చలించలేదు సీత — అందుకు కొంత కారణం — సత్యానికి మద్రాసులో వుద్యోగం దొరికిందని వారం క్రిందటే తెలిసింది. ఆ మరునాడు ఇద్దరూ మద్రాసు వెళ్లి పోవటానికీ అక్కడే పెళ్లి చేసుకోటానికీ పథకం అంతా వేసుకున్నారు—.

ఆ రాత్రి, అక్కడ సత్యం వాళ్ళ ఇంట్లో — బట్టలు సర్దుకోటం పూర్తి చేసి సత్యం మెల్లిగా తన పెళ్లి వార్త తల్లిదండ్రుల చెవిని వేశాడు. వాళ్లు మొదట అయోమయంగా అతని వంక చూశారు — అక్కడి వాళ్ల వూళ్లో సత్యం మేనమామ కూతురు అతని కోసమే పుట్టినది వుంది—పాతిక వేల రూపాయల కట్నం ఇస్తారు—అదంతా కాలదన్నుకుని చివరికి ఈ సీతలో ఏం చూసి కొడుకు ఈ నిర్ణయానికి వచ్చాడో వాళ్లకి అంతు పట్టలేదు ... కొడుక్కి నచ్చ చెప్పాలని చూశారు. చిదంబరాన్ని, అతని కుటుంబాన్ని నోటికి వచ్చినట్లు తిట్టుకున్నారు. దేనికీ సత్యం చలించలేదు— చివరికి అహంకారం ఆగక, 'అది సీతో ఊరికి ఎలా వస్తుందో నేను చూస్తాను. స్టేషనులో అది కనిపిస్తే ముక్కలు ముక్కలుగా నరికి పోగులు పెడతాను.' అన్నాడు సత్యం తండ్రి.

'సీత నేమైనా పల్లెత్తు మాటయినా అన్నారంటే నేను మీకు దక్కను.' అన్నాడు సత్యం సీతపట్ల ప్రగాఢమైన అభిమానాన్ని వ్యక్తం చేస్తూ.

ఇటు సత్యం, అటు సీతా కూడా ఇంట్లోవాళ్లతో యుద్ధం చేసినంత పని చేసి, రైలు ఎక్కి మద్రాసు వచ్చి కాపురం పెట్టారు. ఆ తరువాత పెళ్లి చేసుకున్నారు.


అతనికి వచ్చే జీతంతో వాళ్లకి బాగనే గడిచిపోతోంది— ఇంతలో సీత రిజల్ట్సు వచ్చాయి.

'నేనుకూడ ఉద్యోగం చేస్తాను' అంది సీత.

'ఇప్పుడు మనకేం తక్కువయిందని నువ్వు వుద్యోగం చెయ్యటం? అంతగా కాలక్షేపం కావటం లేదనుకుంటే ఎమ్మేలో చేరు.' అన్నాడు సత్యం.

'ఇంకా నాకు చదువెందుకు లెండి. ఈ ఇల్లు దిద్దుకుంటూ, వేళ్ళకి మీకు అన్నీ అమర్చిపెడుతూంటే కాలం కావలసినంత సరదాగా గడిచిపోతోంది. నా కింకే డిగ్రీలు అఖ్ఖర్లేదు.' అంది సీత.

అలా అలా కొద్ది నెలలకాలం శరవేగంతో పరుగెత్తుకు పోయింది. తల్లిదండ్రులని బంధువులని వదులుకుని వచ్చాననే దిగులు కాని, తక్కువ కులంవాడిని పెళ్లి చేసుకున్నాననే బాధగాని ఏమీ లేకుండా,



[illegible] టానికే తీరిక లేనంత సరదాగా సంతోషంగా కాలం వెళ్ళిపోతోంది.

నా సాయంత్రం, ఆఫీసునుండి వచ్చిన భర్తకి చిరునవ్వుతో ఫలహారం ప్లేటు అందించింది సీత. ఇద్దరూ నవ్వుకుంటూ కబుర్లు చెప్పుకుంటూ టిఫిన్ తింటున్నారు.

'ఈ పూట వంట ఏం చెయ్యమన్నారు' మధ్యలో అడిగింది సీత.

'నీ ఇష్టం.'

ప్రతి రోజూ, రెండు పూటలా సీత అతన్ని ఆ ప్రశ్న వెయ్యటం, అతనిదగ్గర నుంచి అదే సమాధానం రావటం మామూలే —అయినా సీతకి అలా అడగటం అదొక సరదా— ఆ తరువాత తన కిష్టమైనదేదో చేసి, చివరికి భోజనాలకి కూర్చోబోయే ముందు, 'నేనేం కూరలు చేశానో చెప్పుకోండి.' అంటూ అరగంటసేపు అతన్ని వూరించి అప్పుడు వడ్డనకి ఉపక్రమిస్తుంది—అలాగే ఇవాళ కూడ ఏవేవో వంటకాలు చెయ్యాలని ప్లాను వేస్తూ చిలిపిగా గర్వంగా అతనివంక చూసి నవ్వింది.

'హో—చెప్పటం మరిచిపోయాను. నా కోసం ఈ పూట వంట చెయ్యకు. నా స్నేహితుడు డిన్నర్ పార్టీ ఇస్తున్నాడు.' అన్నాడు సత్యం ఖాళీ టిఫిన్ ప్లేటు బల్లమీద పెడుతూ.

ఆచరణలో ...

'అహా—సరే అయితే — ప్రొద్దుటిది కాస్త అన్నం వుంది—ఏ ఊరగాయి ముక్కో వేసుకు తింటాను—ఈ పూటకి మరేం చేసుకోలేను.' అంటూ కాఫీ కలపటానికి లోపలికి వెళ్ళిపోయింది సీత.

ఇద్దరూ కాఫీ తాగి కాస్సేపు ఆ కబురూ ఈ కబురూ చెప్పుకున్నాక సత్యం బట్టలు మార్చుకుని వెళ్ళిపోయాడు.

ఎనిమిది గంటలవేళ — ఒక్కదానికే నయించి నయించక ఏదో కాస్త తిన్నాననిపించి వంట గది సర్దేసి గదిలోకి వచ్చి పుస్తకం చదువుకుంటూ కూర్చుంది సీత.

ఇంకా రాలేదేమిటి అనుకుంటూ ఉండి ఉండి గడియారం వంకే చూస్తూ చిక్కు చిక్కుమంటూ కాలం గడుపుతున్న సీతకి గడియారం ముళ్ళు రాత్రి పది గంటలని చూపిస్తూండగా వీధి తలుపులు తడుతున్న చప్పుడు వినిపించింది.

'ఇప్పటికి తెమిలింది బాబూ వీళ్ళ పార్టీ.' అనుకుంటూ లేచి వెళ్ళింది.

'పార్టీ బాగా జరిగిందా? చాలామంది వచ్చారా?' అంది అతను బట్టలు మార్చుకుంటూంటే.

'హో—చాలా సరదాగా జరిగింది. అసలు టైమే తెలియలేదు. నీకు ఒక్కదానికీ భయం వెయ్యలేదు కదా.'

'భయం ఏం లేదు—మేడ మీది వాళ్ళ కబుర్లు ఇప్పటిదాకా వినిపిస్తూనే వున్నాయి.' అని 'ఇంతకీ పార్టీ ఎక్కడ? మీ ఫ్రెండు ఇంట్లోనా లేకపోతే హోటల్లో ఏర్పాటు చేశారా.' అని అడిగింది సీత.

'హోటలే.' అంటూ హోటలు పేరు చెప్పాడు సత్యం.


అది వింటూనే సీత అనుమానంగా మొహం పెట్టింది 'అది నాన్ వెజిటేరియన్ హోటలు కదూ.' అంది.

'అదేం కాదు. రెండు రకాలూ దొరుకుతాయి. మనకేది కావలిస్తే అదే తీసుకోవచ్చు—వాళ్ళంతా నాన్‌వెజిటేరియన్ కావాలన్నారు. ఇక నా ఒక్కడికోసం వాళ్ళందర్నీ మానుకోమనటం ఏం బాగుంటుంది. అందుకే ఆ హోటల్ ప్రిఫర్ చేశాం.'— గబ గబ ఎవరో తరుముకు వస్తున్నట్లు అతను చెప్పిన మాటల్లో నిజం ఎంత వుందో అనే అనుమానం సీతని పట్టుకుని పీడించసాగింది.

'మీరొక్కరూ వెజిటేరియన్ మీల్స్ తీసుకున్నారా' అని అడగాలనిపించినా ఆ ప్రశ్న తనకే ఎలాగో తోచి అడగకుండా వూరుకుంది. పుట్టినప్పటినుంచీ మొన్న మొన్నటిదాకా అలాంటి భోజనానికి అలవాటు పడినవాడే తన భర్త.

'ఇంకనుంచి నీతోపాటే నేనూ—నీకిష్టం లేని మత్స్య మాంసాలని నేను నీ కోసం సంతోషంగా విడిచిపెట్టేస్తాను.' అని తనకి పెళ్ళికి ముందు మాట యిచ్చి ఈనాటివరకూ ఆ మాట ప్రకారమే నడుచుకుంటూ వచ్చాడు — ఇంట్లో ఎలా వున్నా అతను బయట ఏమైనా తింటున్నాడేమో అన్న అనుమానం అయినా రాలేదు ఇన్నాళ్ళా— కాని ఇవాళ పదిమంది స్నేహితులతో అలాంటి హోటలుకి వెళ్ళి వాళ్ళంతా భోజనం చేస్తూంటే తను ఒక్కడూ ఏదో మడి గట్టుకున్నట్లు కూర్చుంటాడా అనే అనుమానం వదలటం లేదు. పైగా భర్త మాట్లాడుతూంటే ఏమిటో మసాలా వాసన గుప్పుమని వస్తోంది. అసలే వేవిళ్ళతో వాంతులతో సతమత మయిపోతున్న సీతకి ఆ వాసన ఆ పదార్థాలు తలుచుకుంటూంటేనే కడుపులో దేవినట్లయింది. అయినా మరేం మాట్లాడకుండా ఏమీ అడగకుండానే పడుకుంది కళ్ళు మూసుకుని.

(ఇంకా ఉంది)



మేషం : సామాన్యమైన పనులకు కూడా మీరు యెంతో కృషి చేయవలసి వస్తుంది. పోటీ వారిలో గౌరవం లభిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి.

స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

వృషభం : వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

స్త్రీలకు — వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

మిధునం : భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు.

స్త్రీలకు — ప్రయాణాలోచనలు చేస్తారు. పోటీవారిలో గౌరవం లభిస్తుంది.

కర్కాటకం : వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగా ఉంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. విలాసవస్తువులు కొంటారు.

సింహం : లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. వారం మధ్యలో అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి.

స్త్రీలకు — ఆరోగ్యం బాగా ఉండదు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

కన్య : వృత్తివ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలో అధికవ్యయం జరుగుతుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం ఆఖరులో తిరిగి అన్ని వ్యవహారాల్లోను అనుకూలత లభిస్తుంది.

స్త్రీలకు — నూతన విషయాలను తెల్సుకొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు.

తుల : వృత్తిలో ప్రయోజనం గల సంభాషణలు జరుపగలరు. పోటీవారిలో గౌరవం బాగా ఉంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం ఆఖరులో ఆకస్మికంగా చికాకులు యేర్పడతాయి.

వారఫలం

28-8-1970 శుక్రవారం మొదలు 3-9-1970 గురువారం వరకు

స్త్రీలకు — ఆరోగ్యం బాగా ఉంటుంది. అధిక వ్యయం జరుగుతుంది.

వృశ్చికం : వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. ఆర్థిక వ్యవహారాలు బాగా ఉంటాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. సజ్జనసాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు — వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. బంధువులకు సహాయం చేస్తారు.

ధనుస్సు : కొన్ని వ్యవహారాల్లో ప్రయోజనం లేని శ్రమ కలుగుతుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో వృత్తివ్యాపారాలు బాగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. స్థిరాస్తి వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి.

స్త్రీలకు — ఆరోగ్యం బాగా ఉండదు. దైవ కార్యాలు నెరవేరతాయి.

మకరం : అన్ని వ్యవహారాలు ఆలస్యంగానైనా నెరవేరతాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. వారం మధ్యలో ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో తిరిగి అనుకూలమైన మార్పులు వస్తాయి.

స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.


కుంభం : వ్యాపారంలో శ్రమ మీద అనుకూలత లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. ఆర్థిక వ్యవహారాలు బాగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వారం ఆఖరులో నమ్మినవారివల్ల యిబ్బందులకు గురి కాగలరు.

స్త్రీలకు — పోటీవారితో వాదనలు తగవు. ప్రయాణాలోచనలు చేస్తారు.

మీనం : వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. వ్యాపారంలో పోటీవారితో పోటీ పెరుగుతుంది. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

—మహేష్



జరిగిన కథ

ప్రేమించినవాడు మోసం చేశాడని కుమిలి పోతున్న రాధ అతను వస్తున్నాడని తెలిగ్రాం చూసుకుని మురిసిపోయింది. పెళ్ళి చూపులకని వచ్చిన సీతారాం రాధని గుర్తించాడు. రాధని తన భార్యగా పరిచయం చేసి అందర్నీ ఆశ్చర్య పరిచాడు. అతనెవరో తనకి తెలియదు అని ఏడ్చింది రాధ. అంతా రాధని పిచ్చిదని నిర్ణయించుకున్నారు. ఆమె ఒక బిడ్డకి తల్లి అని డాక్టర కూడా చెప్పడంతో వారినిర్ణయం ధృవపడింది. రాధ సీతారాంని తెలియదు అని అనడంలో ఏదో నిగూఢ రహస్యంవుందని ప్రేమారావు అభిప్రాయం.

ఆరు

స్థలం : రెండవ రంగస్థలమే.

(రాధ దిగులుగా లలితని నవరిస్తూ ఆలోచిస్తూ కూర్చొని వుంది. శాంతమ్మ వచ్చింది. ఆమె వెనకాల సీతారాం వచ్చాడు. అతని చేతిలో పెట్టె కూడావుంది.)

శాంతమ్మ : ఏమిటి రాధా. . . . అసలు నీ వుద్దేశమేమిటి? నీ బ్రతుకిలా నాశనమై పోతూ వుంటే చూస్తూ వూరుకుంటామనా ? దేనికయినా మంచీ చెడ్డా, పట్టూ విడుపూ వుండాలి. అల్లుడుగారు వెళ్ళిపోతానని పట్టుపడుతున్నారు. ఇదేమన్నా నీకు బాగుందా? తరువాత నీ బ్రతుకు ఏమయిపోతుందో ఆలోచించుకుంటున్నావా?

రాధ : నా బ్రతుకును మీరంతా కలసి చీకటి చేసేశారు. వెళ్ళిపొమ్మను. వెంటనే వెళ్ళిపొమ్మను. మళ్ళీ ఈ యింటి ముఖం చూడొద్దని చెప్పు.

సీతారాం : అక్కయ్యగారూ. . . . . మీరూరుకోండి. రాధకి అంతగా యిష్టంలేనప్పుడు యిక్కడుండడం నా కిష్టం లేదు. మీ మూలానగాని, ఎప్పుడో వెళ్ళిపోయి వుండేవాణ్ణి. నన్ను అడ్డు పెట్టకండి, నన్ను వెళ్ళనివ్వండి.

రాధ : అతన్ని అడ్డుపెట్టకు. వెళ్ళనియ్.

శాంతమ్మ : ఏమిటి నీ ఆగడం. . . .? పేనుకు పెత్తనమిచ్చినట్టుగావుంది నీ వరస..నీ తండ్రి దేనికీ కొరగాడని, నువు చేసే పనుల్ని అడ్డుపెట్టే వాళ్ళెవరూ లేరని. . . . .నీ యిష్టమొచ్చినట్టుగా వుండామనుకుంటున్నావేమో. . . . . అదేమీ కుదరదు . . . .! నువు ఆడింది ఆట— పాడింది పాట అవడానికి. . . . ఇదేమీ దిక్కూ మొక్కూ లేని వ్యవహారం కాదు. . . . . . నేనింకా బ్రతికే వున్నాను.

సీతారాం : వద్దక్కయ్యా. . . . . ! రాధని అనవసరంగా బాధపెట్టకండి. . . . !

రాధ : అక్కయ్యట. . . . అక్కయ్య ! ఆహా. . ఎంత తియ్యటి మాట! నువ్వు యిక్కడే వుండు. అలానే ఆశ్రయం సంపాదించుకో. నీ బ్రతుకు పండ అయే రోజు వస్తుంది.

శాంతమ్మ : అనేమాటా ఆడేమాటా నీకేమన్నా తెలుస్తుందా అంట? పోతరించుకు పోయి ఏడుస్తున్నావ్. . . . ! అల్లుడుగారూ. . . . మీరుండండి. వెళ్తే నా మీద ఒట్టే! రెండురోజుల్లో ఒక లగ్గముంది. మీ యిద్దరికీ అందరెదుటా పెళ్ళిచే



స్తాను. అప్పుడు చూద్దాం. . . . ., ఈ గడుగ్గాయి కబుర్లు! మీరు లోపలికి వెళ్ళండి. అమ్మా. . . . ! ఎందుకెందుకని జారిపడి పోతుంటుంటారా. .

సీతారాం : వద్దక్కయ్యా. . . . ! ఇదివరకు జరిగిపోయిందేదో జరిగిపోయింది. పోనివ్వండి ఆమెలో ఈ అంధకారం తొలగిపోయిన తర్వాత మళ్ళీ వస్తాను. ఎన్ని అవమానాలపాలు చేసినా రాధ మీద నా ప్రేమ చావదు. నా ప్రేమ అమరమైంది.. కానివ్వండి. . . ., రాధ మారినప్పుడే మారుతుంది. నేనిప్పుడు లలితని కూడా తీసుకుపోతాను. ఒంటరిగా వుంటే నాకు కూడా పిచ్చెత్తుతుంది.

రాధ : అది అసంభవం. లలిత ఎవరిదగ్గరా వుండదు.

శాంతమ్మ: ఎందుకుండదు. . . . ? అది ఆయన కూతురు. అతని దగ్గరే వుంటుంది.

రాధ : వీల్లేదు. లలిత నా దగ్గరే వుండాలి.

శాంతమ్మ : తీసుకెళ్ళవయ్యా. . . . తీసుకెళ్ళు ఏం చేస్తుందో చూద్దాం.

సీతారాం : రాధా. . . ! ఏదో అనుమాన రాక్షసి నిన్ను గట్టిగా పట్టి పీడిస్తున్నది. నన్ను మోసగాడన్నావ్. . . . దుర్మార్గుడన్నావ్. . . . ఎన్నెన్నో మాటలన్నావ్. అయినా ఫరవాలేదు. నేను అన్నీ మరచిపోతున్నాను. నీమీద నా ప్రేమఅలాంటిది. నేనో నువ్వో ఎవరో ఒక్కరే యీ యింట్లో వుండాలన్నావ్ నువు. సరే. . . . నీ యిష్ట ప్రకారమే నేను వెళ్ళిపోతున్నా. లలిత నా దగ్గర వుండడానికి పర్మిషన్ యివ్వు. . . . ప్లీజ్— అంతకంటే ఇప్పుడు ఇంకేమీ కోరను. . . . ప్లీజ్. . . . !

రాధ : లేదు. వీల్లేదు. లలితని ఎవరూ తీసుకెళ్ళడానికి వీల్లేదు.

శాంతమ్మ అలా నెమ్మదిగా చెబితే వినే ఘటం కాదు నాయనా! తీసుకెళ్ళు మరేం ఫరవాలేదు.

రాధ : వద్దు. నా లలితని నా నుంచి దూరం చెయ్యొద్దు. లలిత లేకపోతే నేను బ్రతకలేను.

సీతారాం : అవును. నువు తల్లివి. కూతురి మీద ఆ మాత్రం మమకారం లేకుండా ఎలా పోతుంది? నేను లలితతండ్రిని. నాలో కొంచెం కాకపోతే కొంచెమయినా కడుపుతీపి వుండకపోదు. చూడు రాధా, నా దారికి అడ్డులే. . . . లలితని తీసుకు వెళ్ళనియ్.

రాధ : [లలితని గట్టిగా కావలించుకుంది] వద్దు. లలిత లేకుండా నేను బ్రతుకలేను. అమ్మా. . .లలితని యివ్వకమ్మా. . . . లలితని తీసుకెళ్ళనివ్వకమ్మా. . నీకు పుణ్యముంటుంది. . . . అమ్మా. . . . !

శాంతమ్మ : లలిత నీకు నిజంగా కావాలా?

రాధ : అవును. లలిత లేకుండా నేను బ్రతుకలేను. లలితే నా బ్రతుకు.

శాంతమ్మ : లలిత నీకూ కావాలి. ఆ అబ్బాయికీ కావాలి. అందుకే నే చెప్పేది విను. కలిసివుండిపొండి. ఏ బాధా వుండదు.

రాధ : [ఆవేశంతో] అది అసంభవం.. . . . !

శాంతమ్మ : అయినప్పుడిక ఈ వేర్పాటు తప్పదు. . . .

రాధ : అమ్మా. . . ! [లలితని కావలించుకుని ఏడుస్తుంది]

శాంతమ్మ : ఇంకొక్కటే దారి. రెండు రోజుల్లో ముహూర్తాలున్నాయి. మళ్ళీ పెళ్ళికన్నా ఒప్పుకో— లలితనివ్వడానికయినా ఒప్పుకో. . . .

సీతారాం : అక్కయ్యగారూ. . . . రాధని అలా బాధ పెట్టకండి. . . . ప్లీజ్. . . .

శాంతమ్మ : నువ్వూరుకో నాయనా. . . . ! ఇదో అమ్మాయ్. ఇంక రెండురోజులే టైముంది. ఈ లోపులో ఏదో ఒకటి తేల్చుకో. అల్లుడుగారూ మీరు లోపలి కెళ్ళండి. . . . ఇంకేం ఎదురు చెప్ప కండి. . . . వూ. . . .

సీతారాం రాధా. . ! నవేం చెయ్యమం టావ్ . . . ?

రాధ : యూ ఫూల్. . . . గెటవుట్. . . . గెటవుట్ అయ్ సే. . . . [ఏడుస్తుంది]

శాంతమ్మ : నా నాయనా. . . . దాన్నిప్పుడేమీ మాట్లాడించకు.

[శాంతమ్మ, సీతారాం వెళ్ళిపోయారు.]

లలిత : అమ్మా. . . . అతను నాన్నా అమ్మా. . . . ! నువ్వెందుకు కేలుస్తున్నావ్ ?

రాధ : ఛీ. . సోర్మమ్. . . ! [అంతలోనే కోపం పోయింది. జాలికలిగింది.] వద్దమ్మా. . . వద్దు. . . . అమ్మా పెత కు. . . . నా జీవితంతో పాటు నువ్వూ నలిగి పోతున్నావు. . . . నీ గురించే నమ్మా నేనింకా బ్రతికున్నది. . . . లేకపోతే ఆ దుర్మార్గుడు ఇంట్లో అడుగెట్టిన రోజునే నేన లేకుండా పోయేదాన్ని. . . . వెళ్ళమ్మా. . . . నువు వెళ్ళి ఆడుకో. . . . లలిత వెళ్ళిపోయింది].

రాధ : [లోలోన సతమతమై పోసాగింది] ఇప్పుడేం చెయ్యాలి? ఈవిపత్తునుంచి బయటపడేది ఎలా? లేదు. . . నాకు దారిలేదు. ఈ వుచ్చులోనుంచి బయటపడలేను. అయిపోయింది, నా బ్రతుకు సర్వ నాశనం అయిపోయింది. శవప్రాయంలా ఈ జీవితం ఇంకా ఎంతకాలం ఈడ్చగలను? లేదు. ఇంక నాకా శక్తిలేదు. ఈ బ్రతుకుభారాన్ని మొయ్యలేను. చావే శరణ్యం. . . ఎటూ దారిలేని పరిస్థితికి అదొక్కటే గత్యంతరం! చుట్టూ నాల్కలు చాచిన అగ్ని గుండాలు! మధ్యలో అబలను. . . . ఆడదాన్ని. . . అసహాయని. . . ! వుడికి పోతున్నాను. ఈ అగ్ని గుండాల్లో దహించుకు పోతున్నాను. ఈ బాధని తట్టుకోలేను. ఈ బ్రతుకునుండి. . . . తప్పుకున్న నాడే ఈ వెతలకి స్వస్తి. . . . అప్పుడే నా జీవితానికి శాంతి. . . .

లేచింది. విషం కోసం వెళ్ళింది. బీరువాలో వెదకి పట్టుకున్నది. బయట తలుపు చప్పుడైంది. సీసాని మళ్లీ అందులో వుంచేసింది. తలుపు తీసింది. రాజా ప్రవేశించాడు. అతన్ని చూస్తూనే దిగ్భ్రాంతి చెందింది. సంతోషంతో వుక్కిరిబిక్కిరై పోయింది]

రాధ : మీరా. . ? వచ్చారా ? ఇది కలా... నిజమా? శిథిలమై పోతున్న నా జీవితానికి ఆశా కిరణంలా అవతరించారా? రాజా. . . నా రాజా. . . . . ఇంతకాలం మీకోసం పడిగాపులు పడివున్నాను. మీ దర్శన భాగ్యం కోసం తపించి పోతున్నాను. మీరు ఎప్పుడు వస్తారా? నా కష్టాలు ఎప్పుడు ఈడేర తాయా అని కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నాను. మీరు వచ్చారు. మీరు వచ్చారు. ఈ దీనురాల్ని హృదయంలో చేర్చుకోండి స్వామీ. . . . ! మీ హృద యంలో చేర్చుకోండి! నన్నీ నరక యాతననుంచి విముక్తి చెయ్యండి.

[అతన్ని గట్టిగా కావలించుకుంది. రాజా విదలించి పోయాడు.]

[సీతారాం వచ్చాడు. అతని చంకలో లలిత వుంది.]

సీతారాం : [వస్తూ వస్తూనే. . .] రాధా. . పాప ఎంతగా ఏడ్చేస్తోందో తెలుసా? ఇప్పుడో పెద్ద ప్రమాదం దాటింది. సమయానికి నేను వెళ కపోతే కారుకింద పడిపోయేది. ఇప్పటిదాకా అక్కడే వుంచిగా. . . ఎలా విడిచి పెట్టేశావ్. . . . [పిచ్చి రాజును చూశాడు. బిత్తరపోయాడు.]

శాంతమ్మ : [వస్తూనే] దానికి సంసారం సంతానం కావలసిందయితే అలా ఎందుకు ప్రవర్తిస్తుంది . . . . ? [వచ్చి రాజును చూసింది. నిర్ఘాంతపోయింది] హయ్యో. . . . హయ్యో. . . ! ఇది సంసారి కొంపా? సాని కొంపా? చెట్టంత మొగుణ్ని ఎదురుగా పెట్టుకుని పరాయి వాణ్ని కావలించు కుంటావా? ఏమయ్యా, నీకయినా బుద్ధుండక్కర్లేదూ. . . . ? ఎవరు నువ్వు. . . . ? ఎక్కడ నీకేం పని. . . . ?

సీతారాం : ఏం, మాటాడవేం. . . . ? ఎవరు నువ్వు. . . . ?

ప్రేమారావు : [అప్పుడే వచ్చాడు] ఏమిటండీ ఈ గొడవ? ఎవరండీ మీరు?

రాధ : ఎవరా. . . . ? నేను చెబుతా వినండి. . అంతా చెవులు పెట్టుకు వినండి. ఈయన నా భర్త! ఈయనే నా భర్త!

సీతారాం : ఛీ. . . .

శాంతమ్మ : ఆ . . . .!

ప్రేమారావు : అరి తస్సారవలా. . . .

రాధ : అవును. ఈయనే నా భర్త. ఈయనే నా బ్రతుకు. ఈయనే నా సర్వస్వం. ఎవరి కోసమైతే నేనింతకాలమూ తపస్సు చేశానో. . . . వారీరోజు ప్రత్యక్షమయ్యారు. [రాజశేఖరంతో రాజా. . . చూశారా. . . . ? వీళ్ళంతా యమకింకరులు. . . నన్ను నాశనం చెయ్యాలని చూస్తున్నారు. . . . ఏడ్చింది .

శాంతమ్మ : ఏమిటీ అన్యాయం. . . . ? మొగుడు ఎదురుగుండా వున్నాడు. ఎవరో దారేపోయే వాడిని పట్టుకుని భర్త అంటుందేమిటి? దీని పిచ్చి బాగా ముదిరి పోయింది. . . ?

సీతారాం : ఇంతకాలం ఏదోకదా. . . . అని వూరుకున్నాం. పిచ్చి కుదిరింది రోకలి తలకి చుట్టమన్నట్టు తయారైంది. ఇంక లాభం లేదు. . . .

శాంతమ్మ : అమ్మమ్మా. . . . ఎంత దురంత కం. . . . ఎంత దురంతకం. . . . ? తీసుకెళ్లి గదిలో పెట్టి తాళం వెయ్యండి. . . దానికంతే శాస్తి.

ప్రేమారావు : తస్సారవలా. . . . రాధమ్మగోరికి నిజంగా పిచ్చే. . . . !

సీతారాం : ఏమయ్యా. . . . ఎవరు నువ్వు. . ? ఎందుకిలా ఇంట్లో దూరబడ్డావ్. . . . ? దొంగ వెధవలు. ఇల్లాంటి వాళ్ళుండబట్టే సంసారాలు నాశనమై పోతున్నాయి.

శాంతమ్మ : బుంగమూసిలా మాట్లాడతాడేమో చూడండి. . . .

సీతారాం : ఎందుకు మాటాడతాడు ? తేలు కుట్టిన దొంగలా నోరు మూతబడిపోయింది. రెండుతికితే సరి. . . . వాడే మాట్లాడుతాడు. . . [దగ్గరగా వెళ్ళాడు కొట్టడానికన్నట్టు]

ప్రేమారావు : ఎవరండీ. . . . ఎవరండీ బాబూ మీరు? తస్సారవలా. . . . . మాట్లాడండీబాబూ!

రాధ : చెప్పు రాజా. . . . చెప్పు. . . నీ ఇంటికి నువ్వు వచ్చావని చెప్పు. వాళ్ళ నోళ్ళు మూయించు.

రాజా : [రాధని విదిలించుకున్నాడు] క్షమించండి. ఇది ఎవరిల్లు. . . ?

సీతారాం : ఇంట్లో దొంగతనంగా ప్రవేశించి ఇది ఎవరిల్లని అడుగుతావేం. . . . ? ఏం, వొళ్లేమైనా మారు పట్టిందా?

ప్రేమారావు : ఎవరిల్లో అనుకుని వొచ్చేరేమో! ఇది కెప్టెను నానారావు దొరగారి యిల్లు బాబూ. మీరు ఎవరింటికి వెళ్లాలి?

రాజా : క్షమించండి. . . . చాలా తప్పయి పోయింది. రాంగ్ అడ్రస్. . . .

రాధ: రాజా. . . నా రాజా. . . .

రాజా : మీరు నన్ను తప్పకుండా క్షమించాలి. ఇలా జరిగినందుకు నాకు చాలా విచారంగా వుంది.

రాధ : రాజా. . . ! మీరు రాంగ్ అడ్రసుకు వచ్చారా? మీరేనా ఇలా మాటలంటుంట? నేను రాజా. . . . మీ రాధని. . . . మీరు రావలసిన చోటికే వచ్చారు. మీరు మనసారా ప్రేమించిన రాధని. మీ మనసులోని మనిషిని. . . . నన్ను గుర్తించలేరా. . . . ? నా కళ్ళలోకి చూసి చెప్పండి మీరు నా కోసం రాలేదూ. . . . ?

రాజా : అమ్మా. . . . మీరు ఎవర్ని చూసి ఏవి అనుకుంటున్నారో. . . .

రాధ : అమ్మా. . . . ? మీరు నన్ను మరిచిపోతున్నారు. . . . ?

రాజా : అవునమ్మా. . . మీరెవరో నాకు తెలియదు. మిమ్మల్ని నేనెరుగను. . . .

రాధ : రాజా. . . ! నువ్వుకూడా నన్ను పిచ్చిదాన్ని చెయ్యకు రాజా. . . . ! ఈ అగ్ని భరించు కోలేను. ఈ మంటల్ని భరించలేను. . . . నేనే నీ భర్తనని ఒకసారి అనండి. . . . చాలు. . . . నా కష్టాలు తీరిపోతాయి.

రాజా : క్షమించండమ్మా. . . . నేను మీ భర్తని కాను. . . , మీరు నా భార్య కాదు. . . మీరెవరో నాకు తెలియదు. చాలా పొరపాటు జరిగిపోయింది. నాకు నా చోటికి వచ్చాను. ఈ తప్పుకు మీరంతా నన్ను మన్నించాలి.

రాధ : అయిపోయింది. అంతా అయిపోయింది. నా జీవితం నాశనమైపోయింది. సర్వనాశనమైపోయింది. రాజా. . . . నన్నిలా అన్యాయం చెయ్యడం న్యాయమేనా. . . . ?

రాజా : అమ్మా. . . . మీరెవరో నేనెరుగను. మీ జీవితానికి నేనెలా బాధ్యత వహిస్తాను. . . . నన్ను మన్నించండి. . . . . [వెళ్ళబోయాడు.]

రాధ : రాజా. . . . !!

రాజా : [వెనక్కి తిరిగి చూశాడు] పాపం. . చాలా

బలహీనంగా వుంది. . . . మంచి వైద్యం చేయిం
చండి. . . . . [వెళ్లిపోయాడు.]

రాధ: [గట్టిగా] రాజా. . . . . ! [స్పృహ తప్పి పడిపోయింది]

[అంతా తెల్లబోయారు. రాధని ప్రక్కనే వున్న సోఫామీదకి చేర్చారు.]

ప్రేమారావు: [టెలిఫోనెత్తుకున్నాడు. నంబర్ డయల్ చేశాడు. హలో డాక్టరు గారేనా. . . . ? తొందరగా రండి సార్. . . . తస్సారవలా. . .నేను సార్. . . . ప్రేమారావునండి. . . రాధమ్మగారు స్పృహతప్పి పడిపోయారండి. . . . సాలా జరూరుగా రావాలండి. . . . వస్తారు కదా. . . ? రండి. . . రండి. . . . [ఫోన్ పెట్టేశాడు]

కె. నానారావు: [లోపల నుంచి] ప్రేమా. . . . ప్రేమా. . . . !

ప్రేమారావు: ఈయన కిప్పుడే తెలివి రావాలి. .

కె. నానారావు: [వచ్చేశాడు] కమాండర్. . . కమాండర్. . . . . !

ప్రేమారావు: [తప్పనిసరిగా వెళ్లి అటెన్షన్‌లో నిలబడ్డాడు] యస్సార్. . . . . ?

కె. నానారావు: ఎక్కడ మన ట్రూప్స్. . . ఎక్కడ మన బెటాలియన్. . . . ఎక్కడ మన సోల్జర్స్. . . . . ? చైనావాళ్లు వచ్చేస్తున్నారు. అప్పుడే చాలా చాలా దూరం వచ్చేశారు. అంతా రెడీగా వుండండి. . . .

ప్రేమారావు: యస్సార్. . . . [ఏడుపొచ్చింది]

కె. నానారావు: కమాండర్. . . కమాండర్.!

ప్రేమారావు: యస్సార్. . . ! [అతని గొంతు రుద్ధమై వుంది]

కె. నానారావు: అంతా రెడీయా. . . . ? యుద్ధానికి సిద్ధమా. . . . ?

ప్రేమారావు: యస్సార్. . . !

కె. నానారావు: హోల్ ట్రూప్స్. . అటెన్షన్..

పద్మవ్యూహం

[సోఫామీది రాధని చూశాడు.] ఎవరిక్కడ? యుద్ధ రంగంలో ఎవరిక్కడ. . . . ? హత్య. . . హత్య.! ఎవరూ. . . . ? రాధమ్మతల్లా. . . ? యుద్ధ రంగంలో ప్రవేశించింది. అంతా శత్రువులు. అంతా గూఢచారులు. . . . అంతా దొంగలు. . . అందరి మధ్యా రాధమ్మతల్లి బలై పోయింది! వోయ్ చైనా వాళ్లూ. . . . కాసుకోండి నా దెబ్బ కాసుకోండి.! కమాండర్. . . . కమాండర్. . . !

ప్రేమారావు: యస్సార్. . . . !

కె. నానారావు: ఫయిర్. . . ! ఫయిర్. . . ! [తుపాకీ గురిచేసి అరుచుకుంటూ లోనికి వెళ్లి పోయాడు.]

ప్రేమారావు: [కళ్లనీళ్లు తుడుచుకుంటూ] ఈ లోకంతో సంబంధం లేని మహానుభావుడు. తస్సారవలా. . . ., అలా పుట్టినా బాగుండి పోను, ఈ కష్టాలో్ భరించుకో లేకుండా వున్నాను. . . . ఆయనకేం. . . . ? యింటి సంగతి అక్కరేదు గాని. . . . ఎన్ని యుద్ధాలన్నా సేస్తారు. . .

[నేపథ్యం ఆరంభ మయింది. డాక్టరు వచ్చాడు. పాటపూర్తయే సరిగా అతని ట్రీట్‌మెంటూ పూర్తవుతుంది.

మరేం ఫరవాలేదు, రెస్టు తీసుకొనివ్వండి. . . అన్నట్టు సైగచేసి డాక్టరు వెళ్లిపోయాడు.

—ఇది సైలెంట్ యాక్షన్‌లో చూపించితే ఇంప్రెసివ్‌గా వుంటుంది.]

మనసు బాస తెలుసుకో
వయసుబాట నడిచి పో
నడిచి, నీ— నడకలో
నన్నుకూడ కలుపుకో
నన్ను లోన నిలుపుకో—
కాయగాచి కన్నులలో
కదలిపోయె కాలమూ
మాయచేసి మనసునిండె
మిగిలిపోయె ఆశలూ—
చేసిన నాపూజలన్ని
చేయిజారి పోయెనా
నోచిన నా నోములన్ని
నీళ్లమూట లాయెనా—
మనిషి మనిషికి మధ్య
మనసున్నది ఎరుగవా
మనసులోని మమతలన్ని
నీకోసం తెలియదా—

—తెర—

ఏడు

స్థలం: రెండవ రంగస్థలమే.

[రాధ బీరువాలో విషంసీసా తీసింది. అటూ యిటూ చూసింది. అందులో కొన్ని మాత్రలు నోట్లో వేసుకో బోయింది. హటాత్తుగా ప్రేమారావు వచ్చాడు. గట్టిగా ఆమె చేతిని పట్టుకున్నాడు]

ప్రేమారావు:—అమ్మా...అమ్మా.. ఏమిటమ్మా యిది....? యిసం తింటున్నారా...అరి తస్సారవలా......., కొంచెం ఆలిశ్యమయితే ఎంత గోరం జరిగిపోను.....? ఏమిటమ్మా యిది....? ఎందుకమ్మా..... ఇంత గోరం తలపెట్టారు?

రాధ: వదులు మాణిక్యం....., నన్ను వదులు. నన్ను చచ్చిపోనియ్... ఈ కష్టపరంపరల నుంచి నన్ను విడుదల పొందనియ్.....

ప్రేమారావు: వద్దమ్మా..వద్దు.... [మందు సీసా తీసుకుని జేబులో వేసుకున్నాడు] అంతపని సెయ్యకండమ్మా.. మీరు బతకాలి.. వెయ్యేళ్లు బతకాలి. సచ్చి ఏం సాదిద్దామనుకుంటున్నారమ్మా.. ఇలాంటిపని యెప్పుడూ సెయ్యనని నాకుమాటియ్యండి.... లలితమ్మగారి మీద వొట్టేసి మాటియ్యండి......

రాధ: ఎందుకు మాణిక్యం....? ఏ ముఖం పెట్టుకు బ్రతకాలి? ఏ సుఖంకోసం బ్రతకాలి...?

ప్రేమారావు: మీరలా అనకండమ్మా.. నాకు బయమేస్తోంది. మీరు కాస్తంత ధయిర్యం తెచ్చుకోండి .... మాకు ధయిర్యమియ్యండి. ఇదిగో..ఈ పళ్లరసం తాగండి......


రాధ: ఎందుకు మాణిక్యం....? ఈ పళ్లరసాలూ ఫలహారాలూ తీసుకుని నేనెవర్ని వుద్ధరించాలి గనక........?

ప్రేమారావు: తస్సారవలా.. అదేంటండమ్మా అలాగంటారు...మనం ఎదటోళ్లకోసం తింటామా ఎనకోళ్లకోసం బతుకుతామా? మన బతుకోసం మనం తింటాం. మన బతుకోసం మనం బతుకుతాం.

రాధ: నాకు బ్రతకాలని లేదు మాణిక్యం.......!

ప్రేమారావు: వద్దమ్మా...... అంతటి మాట అనకండి. నేను భరాయించుకోలేను.

రాధ: ఏం చూసి బ్రతకమంటావ్ మాణిక్యం.! ఎవరో దుర్మార్గుడు ఇంట్లో ప్రవేశించాడు. నేను



సినిమాల్లో 'సెక్సు, హింస'

తన భార్యనంటూ కూర్చున్నాడు. నాభర్త వచ్చాడు. నన్నిరగనంటూ పెళ్ళిపోయాడు. ఈ పద్ధతిలో ఒక మనిషి అందులోనూ ఒక ఆడది, ఏం చెయ్య గల్గుతుందంటావ్......? బ్రతికి ఏం సాధిస్తుం దంటావ్?

ప్రేమారావు: అమ్మా..., మీకు పిచ్చి పిచ్చి అంటూ ఎన్నో సంబంధాలు తిరగ్గొట్టేశానమ్మా తప్పారవలా...... ఇప్పుడదే నిజమయి కూర్చుంది. నాతోను సాలా పెద్దదమ్మా.... నన్నేం చేసినా పాపంలేదు.

రాధ: ఎందుకనవసరంగా నిన్ను నువ్వు దూషించు కుంటావ్....? మాణిక్యం...., నాకు పిచ్చి అంటే నువ్వు నమ్ముతున్నావా........?

ప్రేమారావు: నువ్వన్న సంగతుల్ని బట్టి నమ్మాల్సి వస్తుందమ్మా.... మీ కొచ్చిన ఆ కష్టం పరమ శత్రువుకి కూడా రాకూడదమ్మా......! తప్పారవలా...., దేవుడు మంచోళ్ళకేనమ్మా కష్టాలు తెచ్చి పెట్టేది.......!

రాధ: మాణిక్యం..ఒకసారి నువ్వేమన్నావో తెలుసా? దేవుడు చాలా మంచివాడన్నావు. అవునా...

ప్రేమారావు:అవునమ్మా.. తప్పారవలా, ఒకోసారి అలాగే అనిపిస్తాది. కాని, సాలా సాలా సార్లు దేవుడు చెడ్డోడనే అనుకోవలసి వస్తాది.

రాధ: మనుష్యులం చేసుకున్నదానికి దేవుణ్ణి ప్రమాణమేమిటి చెప్పు........?

ప్రేమారావు: దేవుడేనమ్మా.. ఈ కష్టాలు తెచ్చి పెట్టేది....! తప్పారవలా......నాకూ మీలాంటి కష్టమే ఒకసారి వచ్చిందమ్మా.... వొద్దులెండి. మీకు చెప్పి ఇంకా బాధపెట్టడమెందుకు?

రాధ: చెప్పుమాణిక్యం.... చెప్పు! కష్టాలు ఒకళ్ళతో ఒకళ్ళు చెప్పుకుంటే బరువు తీరిపోతుంది.

ప్రేమారావు: మీ కష్టంతో పోల్చుకుంటే నాదెంత లెండమ్మా.... నాకూ మీలాంటి చెల్లెలొక తుండేదమ్మా.....ముద్దబంతి పువ్వులా ముమ్మూర్తుల్లా మీలాగే వుండేది. ఆ చెల్లెలిమీద ఎన్నో ఆశలు పెట్టుకు బతికాను. సిన్నప్పటినుంచి తల్లీ తండ్రీ అన్నా అన్నీ నేనేదానికి. తల్లీ తండ్రీ లేని లోటు తీర్చాలని ఎంతో ప్రయత్నం సేశానమ్మా..... ఫ్యాక్టరీలో పని చేస్తూనే దానికి కాలేజీ సదువులు కూడా సెప్పించాను. అన్నేం పున్నెం ఎరగని నా చెల్లెలు ఆ కాలేజీ సదువుకు బలై పోయిందమ్మా.....ఆకాలేజీ సదువుకు బలై పోయింది. యెవడో దుర్మార్గుడు నా చెల్లెల్ని మోసం సేశాడు. అది పేణం తీసుకుంటూ నాకు వుత్తరం రాసింది. పరుగెత్తుకెళ్ళాను. అప్పటికే అంతా అయిపోయింది. ఆస్పత్రిలో దిక్కులేని కన్ను మూసింది. చిన్నతల్లి కూడా నేను సూడకుండానే నాకు దూరమై పోయారు. నేను సాలా దురదృష్ట వంతుణ్ణమ్మా......! ఆతర్వాత నాకు పిచ్చెత్తి పోయింది. ఎన్నో ఆశలు పెట్టుకుని పెంచుకున్న నా చెల్లెలు నాకు కాకుండా పోయింది. అన్యాయంగా బలై పోయింది. పిచ్చెత్తుకేం చేస్తుంది చెప్పండి.. సచ్చిపోదామనుకున్నాను. కాని, సావలేక పోయాను. నా చెల్లెలి సావు నన్ను సావనియలేదు తల్లీ........!

తప్పారవలా.....నా చెల్లెల్ని అన్యాయం చేసినోణ్ణి సంపితేనేగాని..... ఆడిసావు సూస్తేనేగాని...నేను సావకూడదనుకున్నాను. ఆడిక్కడెక్కడో సినిమా యూనిట్లో తిరుగుతున్నాడంట. ఆడికోసమే నేనూ దొంటాడుతున్నా. ఎక్కడన్నా కనబడితే పోతాడా......? తప్పారవలా.., నా చెల్లెల్ని పొట్టబెట్టు

కున్న ఆ దుర్మార్గుడి అంతు చూడకపోతానా.....?

రాధ: ఇంత విషాద చరిత్ర నీలో వుందని ఎప్పుడూ వూహించనైనా వూహించలేదు మాణిక్యం. ఎంతఘోరం జరిగింది? పాపం ...!!

ప్రేమారావు: తప్పారవలా......, యిశారాన్ని కప్పుకోడానికి అదో రంగమ్మా.... అదో రంగు! ఈ వుసారుతనం....,నన్ను చూసినోళ్లకి నాదుర దృష్ట చరిత్ర తెలవకుండా—నామనస్సునిలా మభ్బె పరసుకుని తిరుగుతున్నానమ్మా......లోపలి అగ్ని పర్వతాలు బద్దలై పోతున్నా.....సిరునవ్వు పిండించేది లోకం కోసమమ్మా... ఈలోకం కోసం.

రాధ: ఈ విషయంలో నేనో సలహా యివ్వనా మాణిక్యం.......!

ప్రేమారావు: ఇవ్వండమ్మా... యివ్వండి......

రాధ: తప్పుచేసిన వాడిని దండించడంకంటే మన్నించి విడిచి పెట్టెయ్యండంలోనే మన గొప్పదనం బయట పడుతుంది. నీ చెల్లెల్ని మోసం చేసినవాడు నీకు కనిపించినా, ఏమీ చెయ్యొద్దు. నా మాటవిని... విడిచిపెట్టెయ్.......!

ప్రేమారావు: తప్పారవలా......, అది జరగని పనమ్మా.. నేను బతికున్నదే వాడికోసం.... కుక్క తోటుకు సెప్పుదెబ్బేనమ్మా మందు....మీ మాట యినలేను.

రాధ : సరే నీ యిష్టం. . . . తర్వాత నీకే కష్టం. . . . . ! ఆలోచించుకో. . .

ప్రేమారావు : తప్పారవలా. . . . . ఆడినిసంపే శాక నాకు వురిశిష్ఠ పడినా పరవాలేదమ్మా. . . . ఎల్లి యింకొకళ్ళని మోసం సెయ్యకుండా భూమ్మీద వో సీడపురుగు విరగడై పోద్ది. నాక్కావలసింది అదే. . . !

రాధ : వూఁ . . . ! మాణిక్యం. . . . !

ప్రేమారావు : సెప్పండమ్మా. . . . .

రాధ : నువ్వే నా పరిస్థితిలో వుంటే ఏం చేస్తావ్?

ప్రేమారావు : మీలాంటోరి సాయం తీసుకుంటానమ్మా. . . . ! అన్యాయం సేసినోడిని తప్పారవలా, ఎరికి పోగులెట్టేస్తా.

రాధ : అయితే, నీతో నాకథ చెప్పుకోమంటావా నిజమే చెబుతాను.

ప్రేమారావు : సెప్పండమ్మా. . . . ! తప్పారవలా. . . . ఇయ్యాళ మీరేం సెప్పినా నమ్ముతాను.

రాధ : మళ్లీ సాతపాటే పాడాల్సి వుంటుంది మరి. . . . ?

ప్రేమారావు : పాడండి, పరవాలేదు.

రాధ : నమ్ముతావా మరి. . . . ?

ప్రేమారావు : నమ్ముతానమ్మా. . . .

రాధ : ఇదివరకు నమ్మలేదు మరి. . . ?

ప్రేమారావు : పరిస్థితులు మారిపోయాయి. ఇయ్యాళ ఇదివరకు కాదుకదా. . . . ! సెప్పండి. తప్పారవలా. . . . ఇప్పుడు మీరు అబద్ధం సెప్పినా నమ్ముతాను. . . .

రాధ : లేదు, అబద్ధం చెప్పను. నిజమే చెబుతాను.

ప్రేమారావు : అయితే సెప్పండి.

రాధ : ఆరోజు వచ్చినాయన నా భర్త కాకపోతే— నేనెప్పుడూ ఆయన్ని చూడక పోతే— ఆయనెప్పుడూ

పద్మవ్యూహం

నాకు తెలియకపోతే— ఆయన నిజంపేరు నాకెలా తెలుస్తుందంటావ్. . . . ? నేను పిచ్చిదాన్నయి వుంటే, ఆయన నా భర్త అని నేనెలా అని వుంటానంటావ్. . . . ?

ప్రేమారావు : అరి తప్పారవలా. . . . పాయింటే అయితే అమ్మగోరూ. . . . ఆయన గోరి పేరు మీకు తెలుసంటారా?

రాధ : ముందు ఈ ప్రశ్నకి సమాధానం చెప్పు. నువ్వూ నన్ను పిచ్చిదాన్నిగానే చూస్తున్నావా?

ప్రేమారావు : తప్పారవలా. . . ., యింత యివేకంగా మాటాడుతుంటే— మిమ్మల్ని పిచ్చిదని యెవరంటారమ్మా. . . . ?

రాధ : మరి యింట్లో అంతా నన్ను పిచ్చిదాని కిందే జమకట్టేశారు. . . ?

ప్రేమారావు : అనుకోనివ్వండి. ఎవరన్నా అనుకున్నా పరవాలేదు. నా దృష్టిలో మీరు పిచ్చోళ్ళు కాదు. . . నిజంగా కాదు. సరేనా. . . .? ఇప్పుడు సెప్పండి. . . . ఆయన పేరేంటి?

రాధ : రాజశేఖరం. . . . నేను రాజా అని పిలుస్తుంటాను. మేమిద్దరం కాలేజీలో ప్రేమించుకున్నాం. దేవుడిగుళ్లో పెళ్లి కూడా చేసేసుకున్నాం. ఆ సీతారాంని నేనెరగను. . . .

ప్రేమారావు : మీరేమో అలాగంటున్నారు. బాగానే వుంది. కాని, అవతల ఆ రాజశేఖరంబాబుగారేమో మీరెవరో తెలవదంటున్నారు. ప్రేమించుకుని పెళ్లి సేసుకున్నవారయితే అలా ఎందుకు సెప్తారు. . . ?

రాధ : అదే నాకూ అర్థం కావడంలేదు.

ప్రేమారావు : అరి తప్పారవలా. . . . పొరపాటు జరిగిపోయిందే. . . . ?

రాధ: ఏమిటది?

ప్రేమారావు: మొన్నో సినిమా కంపెనీకి యెల్తున్నానమ్మా. . . . దార్లో. . . ., ఆ రోజు మనింటికొచ్చినాయన. . . . అదే— రాజశేఖరం బాబు కనిపించారమ్మా. . . . మీకా విసయం సెప్పకూడదనే సెప్పలేదు.

రాధ : నిజమా. . . . . ? ఎక్కడ కనిపించారు? ఎలా వున్నారు. . . . ?

ప్రేమారావు : తప్పారవలా. . . . అది సెప్పలేనన్నందనేనమ్మా. . . మీతో సెప్పలేదు . . . ఆయనకి కారు యాక్సిడెంటయిందమ్మా. . .

రాధ : మాణిక్యం. . . . నిజమా. . . ?

ప్రేమారావు : అవునమ్మా. . . నిజమే. నా కళ్ళారా చూశాను. యాక్సిడెంటు అయిన కార్లోంచే ఆస్పత్రికి తీసుకుపోయారు. మనిసి ఆనవాలు పట్టకుండా మారిపోయారమ్మా. . . !

ఆ రోజు మనింటి కాడకొచ్చినపుడు దొరబాబులా గుండారు. తర్వాత సూసినప్పుడు యెంటనే గుర్తుపట్టలేక పోయానండి. . . అంతగామారిపోయారు.

రాధ : పెద్దగా గాయాలయినాయా? నువ్వు చెప్పిందంతా నిజమేనా?

ప్రేమారావు : అబద్ధం సెప్పాల్సిన పని నాకు లేదమ్మా. . . ! పెద్దగా గాయాలు తగల్లేదులేండి. . . !

రాధ : ఎంత ఘోరం జరిగింది? ఇప్పుడా నువ్వు నాకు చెప్పేది. . .

ప్రేమారావు : సెప్పొద్దనుకున్నానండి. . . . మీతో సెప్పకూడదనే సెప్పలేదండి. . .

రాధ : మాణిక్యం. . . నన్నాయన దగ్గరికి తీసుకెళ్లవూ?. . . . ? ఒకసారి ఆయన్ని చూసివస్తా. . . ?

ప్రేమారావు : మీరా. . . ? ఆయన దగ్గరికా?

రాధ : అవును. వెంటనే తీసుకెళ్ళు. ప్లీజ్. . . !

ప్రేమారావు : తప్పారవలా, తొందరపడకండమ్మా!

రాధ : మా అనుబంధం నీకు తెలియదు. ఆయనకి ఏక్సిడెంటయిందని విన్నప్పటినుంచీ నా మనసు ఎలా వుందో నీకు తెలియదు. . . . ప్లీజ్ నన్ను తీసుకెళ్ళు. . . . ?

ప్రేమారావు : ఎక్కడికని తీసుకెళ్లను?

రాధ : ఆయన ఎక్కడుంటే అక్కడికి. లేకపోతే చెప్పు. . . నేనే వెళ్తాను.

ప్రేమారావు : అరి తప్పారవలా, అంతామీ సేసే వోరిలాగే కనిపిస్తున్నారు. వుండండుండండి. ముందు నేను వెళ్లి ఆయన బోగట్టా తీసుకువస్తా. తర్వాత మిమ్మల్ని తీసుకెళ్తా. సరేనా? కాని. . . ఒక్క విసయమమ్మా. . . . ! మీరేమో ఆయన మీ భర్తంటున్నారు, ఆయనేమో మిమ్మల్ని యెరగనంటున్నారు. ఒకవేళ ఆయన మిమ్మల్ని నిజంగానే యెరక్కపోతే— మన సీతారాంబాబు గోరితో కాపరం సెయ్యాల. ఈ సరతుకి ఒప్పుకుంటేనే నేను మిమ్మల్ని తీసుకెళ్తా. లేకపోతే లేదు.

రాధ : లేదు, అది జరగని పని.

ప్రేమారావు : తప్పారవలా, అయితే ఇదీ జరగని పనే. . . . !

రాధ : మాణిక్యం. . . . !

ప్రేమారావు : అవును. మీకెందుకమ్మా భయం? ఆయన మీ భర్తే అయినప్పుడు, ఆయన మీ భర్తగా వొప్పుగుంటారనే ధయిర్యమే మీకున్నప్పుడు ఎందుకు ఎనకాడతారు? నా శరతుకి ఒప్పుకోండి. ఏం. . . ? రాజశేఖరంబాబు మిమ్మెల్లి అడిగినా కాదంటారా? మీరెవరో తెలవదంటారంటారా?

రాధ : లేదు లేదు. ఆయన తప్పకుండా స్వీకరిస్తారు. నాకు తెలుసు.

ప్రేమారావు : తప్పారవలా, అంత ధయిర్యమున్నప్పుడు నా శరతుకి వొప్పుకోండి.

రాధ : సరే. . . నువ్వు చెప్పిన ట్టే చేస్తాను.

ప్రేమారావు : తప్పారవలా, అదీ. అమ్మాయి గోరంటే అలా వుండాలి. ఇప్పుడు సూడండి. వూరు వూరంతా తిరిగయినా, ఆ బాబుగోర్ని పట్టుకొస్తాను. [వెళ్తాడు]

—తెర—

(ఇంకా వుంది)



ముగ్గురు మూర్ఖులు

దివా కాకరులా భీలా

మహేష్

చంచ్రలావు, చిదంబరం ముందుగా వచ్చారు. తరువాత కొంచెంసేపటికి మూడా మణి వచ్చాడు.

'రావడం యెందుకు ఆలస్యం అయింది?'

'ఒక నాయకుని ఉపన్యాసం చదువుతున్నాను. అందుచేత ఆలస్యం అయింది.'

'ఏమిటా ఉపన్యాసం ?' అని ప్రశ్నించాడు చిదంబరం.

'ఒక నాయకుడు ఒక నదిమీద వంతెన కట్టే నిమిత్తం శంఖుస్థాపన చేశాడు. ఆ సందర్భంలో అతను యీ విధంగా ఉపన్యసించాడు.

'మహాజనులారా ! ఈ నదిమీదనే యీ వంతెన కట్టే నిమిత్తం, యిక్కడే 1950 వ సంవత్సరంలో నేను పునాది రాయి వేశాను. తరువాత 1960 వ సంవత్సరంలో యీ వంతెన కట్టే నిమిత్తమే యిక్కడే మళ్లా పునాదిరాయి వేశాను. ఇప్పుడు 1970 వ సంవత్సరంలో కూడా యీ వంతెన కట్టే నిమిత్తమే యిక్కడే తిరిగి పునాదిరాయి వేశాను. ఒకే వంతెన కట్టే నిమిత్తం ఒకే స్థలంలో మూడుసార్లు శంఖుస్థాపన చేసే అదృష్టం కలిగినందుకు నేను చాలా గర్విస్తున్నాను. ఇటువంటి అవకాశాన్ని నాకు కలగజేసినందుకు మీ అందరకు నేను కృతజ్ఞుడను.' అని నాయకుని ఉపన్యాసాన్ని వివరించాడు మూడామణి.

'ఈ నాయకుని ఉపన్యాసం గురించి నువ్వు చెప్పగానే నాకు పిచ్చయ్య కథ జ్ఞాపకానికి వచ్చింది.' అన్నాడు చిదంబరం.

'పిచ్చయ్య కథ యేమిటి?' అని ప్రశ్నించాడు చంచ్రలావు.

'ఒకనాడు పిచ్చయ్య తన స్నేహితుల దగ్గరకు గబగబా పరుగెత్తుకొని వచ్చాడు. 'పరుగెత్తుకొంటూ యెందుకు వచ్చావు?' అని పిచ్చయ్యను ప్రశ్నించారు అతని స్నేహితులు.

'రాజుగారు యిప్పుడు నాతో మాట్లాడారు.' అని తన సంతోషాన్ని వెలిబుచ్చాడు పిచ్చయ్య

'ఏమిటి మాట్లాడారు.'

'రాజుగారు గుర్రంమీద స్వారీ చేస్తూ వస్తున్నారు. నేను దారిలో అడ్డంగా నిలబడ్డాను. అప్పుడు రాజుగారు నన్ను చూసి, 'బుద్ధిహీనుడా! దారిలో అడ్డంగా యెందుకు నిలబడ్డావు? పక్కకు పో' అన్నారు' అని పిచ్చయ్య చెప్పగానే అతని స్నేహితులందరూ విరగబడి నవ్వారు' అని పిచ్చయ్య కథను వివరించాడు చిదంబరం.

'కథ బాగానే ఉంది కాని నేను చెప్పిన నాయకుని ఉపన్యాసం వినగానే నీకు పిచ్చయ్య కథ యెందుకు జ్ఞాపకానికి వచ్చింది?' అని ప్రశ్నించాడు మూడామణి.

'పిచ్చయ్య కథలో పిచ్చయ్యతో రాజుగారు మాట్లాడారు. అది నిజమే. కాని యెందుకు మాట్లాడారు ! పిచ్చయ్య దారిలో అడ్డంగా ఉన్నాడు, కాబట్టి పక్కకు తొలగమని రాజుగారు పిచ్చయ్యను చివాట్లు వేశారు. దానివలన పిచ్చయ్యకు అవమానమే జరిగింది కాని గౌరవం యేమీ జరగలేదు. అయినా పిచ్చయ్య వివేకహీనుడు కాబట్టి 'రాజుగారు తనతో

ముగ్గురు మూర్ఖులు

మాట్లాడారు' అని గొప్పగా తన స్నేహితులతో చెప్పాడు.

'నువ్వు చెప్పిన నాయకుడు కూడా పిచ్చయ్యలాగే ప్రవర్తించాడు. మూడు సార్లు ఆ నాయకుడు అదే వంతెనకు శంఖుస్థాపన చేసిన విషయం నిజమే. కాని మూడుసార్లు శంఖుస్థాపన యెందుకు చేయవలసి వచ్చింది? మొదటిసారి, రెండవసారి ఆ నాయకుడు శంఖుస్థాపన చేసినా కూడా ఆ వంతెన కట్టబడలేదు. ఇందుకు ఆ నాయకుడు విచారించవలసి ఉంది. కాని యిదొక గొప్పగా చెప్పుకోవలసిన అవసరం యేమీ లేదు. అయినా ఆ నాయకుడు యిదొక గొప్పగా భావించి చెప్పాడంటే 'అతను ఒక వివేకహీనుడు' అని మనం భావించవలసి ఉంటుంది. అందుచేత యే నాయకుడైనా యింత వివేకహీనంగా ఉపన్యసించాడంటే నమ్మడానికి అవకాశం లేదు.' అన్నాడు చిదంబరం.

'సరే, దీనికి నువ్వు యిలాగ అంటున్నావు. అయితే బొంబాయి కాంగ్రెసు సభలో స్టీఫెన్ ఉపన్యాసానికి యేమిటి అంటావు?' అని ప్రశ్నించాడు చూడామణి.

స్టీఫెన్ ఉపన్యాసం యేమిటి? అని చిదంబరం ప్రశ్నించగా చూడామణి చెప్పడం ప్రారంభించాడు.

కేరళ రాష్ట్రానికి చెందిన కాంగ్రెసు సభ్యుడు స్టీఫెన్, 1969 వ సంవత్సరం డిసెంబరు నెలలో బొంబాయిలో జరిగిన కొత్త కాంగ్రెసు సభలో ఉపన్యసించాడు. ఆర్థిక విధానానికి సంబంధించిన తీర్మానాన్ని బలపరుస్తూ అతను యిలాగ అన్నారు.

'1954 వ సంవత్సరంలో అవడిలో జరిగిన కాంగ్రెసు మహాసభలో 'సోషలిస్టిక్ పేటర్ను' తీర్మానాన్ని నేను బలపరచాను'

'1964 వ సంవత్సరంలో భువనేశ్వర్‌లో జరిగిన కాంగ్రెసు మహాసభలో 'ప్రజాస్వామిక సోషలిజం' తీర్మానాన్ని నేను బలపరచాను.

ఈ దినం (29–12–1969) చరిత్రాత్మకమైన 'ప్రజాస్వామ్యం సోషలిజం' అనే తీర్మానాన్ని నేను మూడవసారి బలపరుస్తున్నాను.'

'స్టీఫెన్ మొదటిసారి, రెండవసారి బలపరచిన తీర్మానాల్లో యేదీ కూడా అమలు జరగలేదు. అందుచేత మూడవసారి అతను అదే తీర్మానాన్ని బలపరచవలసి వచ్చింది. కాబట్టి అందులో అతను యిదివరకు బలపరిచిన తీర్మానాలను గురించి గొప్పగా చెప్పవలసిన అవసరం యేమీ లేదు. కాని దానినే ఒక ప్రత్యేకతగా అతను చెప్పాడంటే అతని వివేకాన్ని మనం సందేహించవలసి ఉంది' అన్నాడు చూడామణి.

'దీనితో ఈ విషయాన్ని ఆపు. నువ్వు 'వివేకం' అనగానే నాకు యింకో విషయం గుర్తుకు వచ్చింది' అన్నాడు చంద్రరావు.


'ఏమిటి ఆ విషయం?

'కొంతమంది కొన్ని విషయాల్లో వివేక హీనంగా ప్రవర్తిస్తుంటారు. మరి కొంతమంది ముఖ్యమైన విషయాల్లో యే నియమాన్నీ పాటించరు కాని దాన్ని కప్పి పుచ్చుకొనడంకోసం చిన్నవిషయాల్లో చాలా నియమంగా ఉంటారు' అన్నాడు చంద్రరావు.

'అవును అదే కదా! ఆషాఢభూతి కథ'

'ఆషాఢభూతి కథ యేమిటి? అని చూడామణి ప్రశ్నించగా చిదంబరం చెప్పడం ప్రారంభించాడు.

'ఒక ఊళ్లో ఆషాడభూతి అనే ఆకతాయి ఉండేవాడు. ఆ ఊరికి ఒకప్పుడు ఒక స్వాములవారు వచ్చారు. ఆ స్వాములవారు తనకు శిష్యులు సమర్పించిన



'ఏ' నుంచి 'బి'కి ఎంత దూరం

(జవాబు 64 పేజీలో చూడండి)

డబ్బుతో కొంత బంగారాన్ని కొన్నారు. ఆ బంగారాన్ని స్వాములవారు తన దగ్గర ఉండే బొంతలో కుట్టి దాచారు.

'ఈ సంగతిని ఆషాఢభూతి గ్రహించాడు. ఎలాగైనా స్వాములవారి వద్ద నుంచి ఆ బొంతను అపహరించాలి అనే ఉద్దేశంతో ఆషాఢభూతి స్వాములవారి వద్ద శిష్యునిగా చేరాడు. స్వాములవారితో పాటు ఆషాఢభూతి కూడా దేశాటన చెయ్యడం ప్రారంభించాడు.

'ఎన్నాళ్ళు తిరిగినా కూడా స్వాములవారు యెప్పుడూ బొంతను ఆషాఢభూతికి అప్పగించలేదు. అందుచేత స్వాములవారికి తన మీద నమ్మకాన్ని కలిగించడానికి ఆషాఢభూతి ఒక ఉపాయాన్ని ఆలోచించాడు.

ఒకనాటి రాత్రి స్వాములవారు, ఆషాఢభూతి ఒక యింటి అరుగు మీద పడుకొన్నారు. తెల్లవారుజామునే లేచి వారు యిద్దరూ యింకో ఊరికి బయల్దేరారు. కొంచెం వెళ్ళిరు రాగానే ఆషాఢభూతి 'స్వామీ' నేను పెద్ద దొంగతనం చేశాను నన్ను క్షమించాలి' అంటూ స్వాములవారి కాళ్ళ మీద పడ్డాడు.

'లే, నాయనా! లే. ఇంతకూ యేమి జరిగింది! అని ప్రశ్నిస్తూ స్వాములవారు ఆషాఢ భూతిని లేవదీశారు.

'స్వామీ! మనం రాత్రి ఒక యింటి అరుగు మీద పడుకొన్నాం గదా! ఆ యింటివారి తాటాకు గడ్డి పరక ఒకటి నా బట్టల్లో ఉండిపోయింది. ఇదిగో ఆ గడ్డిపరక' అని ఆషాఢభూతి యేడ్వడం ప్రారంభించాడు.

'ఇంతకూ నీ బట్టల్లో ఉండిపోయినది గడ్డిపరకే గదా! దానికి యెందుకు అంతగా విచారించడం'? అని స్వాములవారు ఆషాఢ భూతిని ఓదార్చారు.

'స్వామీ! తమరే యిలాగ సెలవివ్వడం న్యాయమా? ఎదుటివారికి తెలియకుండా వారి తాటాకు గడ్డిపరకను తెచ్చినా, అది దొంగతనమే అవుతుంది. ఈ గడ్డిపరకను తిరిగి వారికి యిచ్చివేసేవరకు నా మనస్సు శాంతించదు. నా పాపానికి నిష్కృతి లేదు.' అన్నాడు ఆషాఢభూతి.

'సరే! గడ్డిపరకను ఆ యింటివారికి యిచ్చివేసి రా! నువ్వు తిరిగి వచ్చేవరకు నేను యిక్కడే ఉంటాను.' అన్నారు స్వాములవారు.

ఆషాఢభూతి జాగ్రత్తగా ఆ గడ్డిపరకను పట్టుకొని తాము గత రాత్రి పడుకొన్న ఊరివైపు బయల్దేరాడు. కొంత దూరం అలాగ వెళ్ళి, స్వాములవారు కనుమరుగు కాగానే ఆ గడ్డిపరకను పారవేశాడు. ఆషాఢభూతి తరువాత కొంచెం సేపు అక్కడే ఉండి అతను తిరిగి స్వాములవారి వద్దకు వచ్చాడు.

'ఈ సంఘటనతో స్వాములవారికి ఆషాఢ భూతి మీద చాలా నమ్మకం కుదిరింది. 'ఇతరుల గడ్డిపరకను కూడా తీసికొనడానికి ఆషాఢభూతి భయపడుతున్నాడు' అని స్వాములవారు అనుకొన్నారు.'

'తరువాత స్వాములవారు ఒక చెరువులో స్నానం చేయడానికి దిగుతూ, తన బొంతను ఆషాఢభూతికి అప్పగించారు. స్వాములవారు చెరువులో దిగగానే ఆషాఢభూతి ఆ బొంతను తీసికొని పారిపోయాడు' అని ఆషాఢ భూతి కథను చెప్పాడు చిదంబరం.

'నువ్వు ఆషాఢభూతి కథను చెప్పగానే భారత కమ్యూనిస్టుపార్టీ నాకు గుర్తుకు వచ్చింది.' అన్నాడు చూడామణి.

కమ్యూనిస్టుపార్టీ యెందుకు గుర్తుకు వచ్చింది?

27—5—1970 తేదీని కమ్యూనిస్టుపార్టీ భారత దేశీయాంగమంత్రి చవాన్‌కు యీ విధంగా తెలియచేసింది. 'మతతత్వ వాదానికి వ్యతిరేకంగా జరిపే ఉద్యమంలో యేస్థాయిలోను, కమ్యూనిస్టు పార్టీ జనసంఘంతో కలిసి పాల్గొనదు. జాతీయ సమైక్యతాసంఘం చేసే తీర్మానాలను కమ్యూనిస్టుపార్టీ తన శాఖలద్వారా ప్రచారం చేస్తుంది. సదరు తీర్మానాలను అమలు జరపడానికి అభ్యుదయ లౌకిక ప్రజాస్వామిక పక్షాలన్నింటితోను కమ్యూనిస్టుపార్టీ సహకరిస్తుంది' అన్నాడు చూడామణి.

'అవును. అందులో తప్పేముంది? కమ్యూనిస్టుపార్టీ పూర్తిగా సెక్యులర్ పార్టీ. కమ్యూనిస్టుపార్టీ దృష్టిలో జనసంఘం మతతత్వ పక్షం. అందుచేత

ముగ్గురుమహాత్ములు

మతతత్వ పక్షమైన జనసంఘంతో కలిసి యే ఉద్యమంలో పాల్గొన్నా, తన సెక్యులరిజం మైలపడి పోతుంది' అని కమ్యూనిస్టుపార్టీ భయపడుతుండ వచ్చును' అన్నాడు చిదంబరం.

'జనసంఘంతో కలిసి యే ఉద్యమంలో పాల్గొన్నా తన సెక్యులరిజం మైలపడి పోతుంది' అని కమ్యూనిస్టుపార్టీ భయపడు తుండవచ్చును' అని నువ్వు అననే భోజరాజు కాలంనాటి కథ ఒకటి నాకు గుర్తుకు వచ్చింది.'

ఏమిటి ఆ కథ? అని చంచల్రావు ప్రశ్నించగా చూడామణి చెప్పడం ప్రారంభించాడు.

'ప్రజల కష్టసుఖాలను తెల్సుకొనే నిమిత్తం భోజరాజు అప్పుడప్పుడు మారువేషంలో దేశంలో సంచారం చేస్తుండే వాడు. ఒకసారి భోజరాజు ఆలాగ మారు వేషంలో సంచారం చేస్తూ నర్మదానది ఒడ్డున ఉన్న ఒక పల్లెటూరికి వచ్చాడు. అక్కడ ఒక సంఘటనను భోజరాజు చూశాడు.

'అక్కడ ఒక యింటి ముందు ఆ యింటి యజమాని ఉన్నాడు. అప్పుడు కొన్ని కాకులు అరిచాయి. వెంటనే యింటిలోనుంచి అతని భార్య భయపడుతూ బయటకు వచ్చి భర్తను కౌగలించుకొంది.

'ఎందుకు భయపడుతున్నావు?' అని భర్త భార్యను ప్రశ్నించాడు.

'కాకుల అరుపులను వినగానే నాకు భయంవేసింది' అని భార్య సమాధానం యిచ్చింది.

'భయపడకు. దీనికి భయపడవలసిన అవసరం లేదు' అని ధైర్యం చెప్తూ భర్త, భార్యను యింటిలోనికి తీసికొని వెళ్లాడు.

భోజరాజు ఈ దృశ్యాన్ని చూడగానే, అతనికి ఒక సందేహం వచ్చింది. అతను యిలాగ అనుకొన్నాడు. 'కాకి అరవడం అనేది చాలా సామాన్యమైన విషయం. చిన్నప్పటినుంచి అందరూ కాకులను చూస్తుంటారు. వాటి అరుపులను వింటుంటారు. అందుచేత కాకి అరుపులకు యెవరూ భయపడరు. అయినా యీమె కాకి అరుపుకే భయపడుతున్నది అంటే యిందులో యేదో రహస్యం ఉండ వచ్చును.

భోజరాజు యిలాగ అనుకొని, ఆ యింటికి దగ్గరగా ఒక చోట ఆ రాత్రికి అతను ఉండిపోయాడు.

'అర్ధరాత్రి కాగానే ఆ యిల్లాలు ఒంటరిగా నర్మదానది వైపు బయల్దేరింది. ఆ నదిలో ఉన్న పడవను స్వయంగా నడుపుకొంటూ ఆమె అవతల గట్టుకు చేరుకొంది. అక్కడ ఉన్న తన ప్రియునితో కొంతసేపు గడిపి తెల్లవారుజామున మామూలుగా యింటికి తిరిగి వచ్చింది.'

భోజరాజు కూడా రహస్యంగా మరొక పడవలో ఆమెను అనుసరించి వెళ్లి ఈ దృశ్యాన్ని కూడా చూశాడు.

'మర్నాడు భోజరాజు సభలో కవులకు ఒక సమస్యను యిచ్చాడు. ఆ సమస్య యిది' 'దివా కాకరుతా భీతా' అంటే పగలు కాకి అరుపులకు భయపడుతుంది' అని అర్థం.

సభలో ఉన్న కవులు యెవ్వరికీ దీని అర్థం బోధపడలేదు. కాళీదేవి వరం వలన కాళిదాసుకు అన్నిసంగతులు తెలుస్తాయి కాబట్టి అతను ఈలాగ సమాధానం యిచ్చాడు 'రాత్రౌ తరతి నర్మదాం' అంటే 'రాత్రి నర్మదా నదిని దాటుతుంది' అని అర్థం.

ఈ సమాధానం విని భోజరాజు చాలా సంతోషించాడు' అని భోజరాజు కథను పూర్తిచేశాడు చూడామణి.

కమ్యూనిస్టు పార్టీకి ఈ భోజరాజు కథకు సంబంధం ఏమిటి? అని ప్రశ్నించాడు చిదంబరం.


ఈ కథలోని యిల్లాలు రాత్రిపూట ఒంటరిగా నర్మదానదిని దాటి తన ప్రియుణ్ని కలుసుకొంది. కాని తనను భర్త అనుమానించకుండా ఉండే నిమిత్తం పగటిపూట కాకి అరుపులకే భయపడినట్లుగా నటించింది.

ఇక్కడ కమ్యూనిస్టుపార్టీ ముస్లిం లీగుతో కలిసి కేరళలో ప్రభుత్వాన్ని యేర్పాటు చేసింది. దేశంలో ఉన్న మతతత్వ పక్షాలు అన్నింటిలోను మొట్ట మొదటిది ముస్లింలీగ్. తన మతతత్వ వాదంవలన భారతదేశాన్ని రెండు ముక్కలుగా చీల్చింది — ముస్లింలీగ్.

అటువంటి ముస్లింలీగుతో కలిసి కేరళలో ప్రభుత్వాన్ని యేర్పాటు చేస్తే కమ్యూనిస్టు పార్టీయొక్క సెక్యులరిజం మైలపడిపోలేదు కాని జనసంఘంతో కలిసియే ఉద్యమంలో పాల్గొన్నా తన సెక్యులరిజం మైలపడి పోతుంది, అని కమ్యూనిస్టుపార్టీ చెబుతున్నది.

ఈ పరిస్థితిలో కమ్యూనిస్టుపార్టీ సరిగ్గా నేను చెప్పిన కథలోని యిల్లాలు లాగే ప్రవర్తించడం లేదా?' అని ప్రశ్నించాడు చూడామణి.

'ఈవేళకు యిది చాలు' అంటూ చంచల్రావు లేవగానే మిగిలిన యిద్దరూ అతన్ని అనుసరించారు.





'ఇంటి గౌరవం'లో జానకి, నాగభూషణం, మాస్టర్ విశ్వేశ్వరరావు

చిత్రసమీక్ష

ఇంటి గౌరవం

మామూలుగా భూమ్మీద మనుషులకీ, వారి మనస్తత్వాలకీ — మన చలన చిత్రాలకీ ఎక్కడా సంబంధం వుండదు. అలా గాలిలో తేలిపోతున్న చిత్రాల పంథాని భూమ్మీదకి మళ్లించి 'ఇలా పడవండి' అని తోటివారిని హెచ్చరిస్తూ నచ్చచెప్పే చిత్రం మధు పిక్చర్స్‌వారి 'ఇంటి గౌరవం'. దర్శకుడుగా నిలబడ్డ 'బాపు' ప్రతిభకీ ఈ కథలో సమస్య (సవాలు) ఒక పరీక్ష! ఈ పరీక్షలో బాపూ అవలీలగా ఉత్తీర్ణుడు కాగలిగారూ అంటే అది మన చిత్రసీమ అదృష్టమనే చెప్పాలి!

తండ్రి అడుగుజాడల్లో నడిచిన కొడుకు ఒకానొక విషమ సంఘటనలో 'నువ్వు నాకు చేసిందేమిటి?' అని ప్రశ్నిస్తాడు. ఈ మాటే ప్రశ్న సరాసరి తండ్రి గుండెల్లో కసుక్కుమంటుంది. అదే సమయంలో ప్రేక్షకులుగా వున్న తల్లిదండ్రులూ గుండెలు తడుముకొంటారు. ముళ్లపూడి వెంకటరమణ సంభాషణలు సన్నివేశాలకి పదును పెడుతూ కథని జనానికి హత్తుకుపోయేలా మలిచాయి.

ఈ చిత్రంలో కొత్త నటి అరుణని పరిచయం చేశారు. ఆమెకి తెలుగుతో తియ్యదనం తెలియని కారణంగా నేమో— తల్లీ కూతుళ్ల సెంటిమెంటుకి పూర్తి న్యాయం చేకూరలేదు. భాష విషయంలో కొంచెం శ్రద్ధ తీసుకుంటే ఈ కొత్త నటి ఉత్తమ నటి అయ్యే అవకాశాలున్నాయి. కథని డామినేట్ చేసిన నటులు చంద్రమోహన్, నాగభూషణం. వీరిద్దరి నటనా చిత్రానికి గొప్ప ఆకర్షణ. జానకి నటన స్త్రీలను బాగా ఆకర్షిస్తుంది. పాత్ర చిన్నదయినప్పటికీ శోభన్‌బాబు నటన ఆద్యంతమూ రక్తి కట్టించింది. మాస్టర్ విశ్వేశ్వరరావు బాగా మెప్పించాడు. అశోక్‌కుమార్, సాక్షి రంగారావు మొదలైనవారు తదితర ముఖ్య పాత్రల్లో వున్నారు.

కోదండపాణి సంగీతం బాగున్నది. పి. యస్. ఆర్. కృష్ణారావు ఛాయాగ్రహణం సన్నివేశాలని రసభరితం చేసింది. '[illegible] దైవం' ఆధారంగా నిర్మించిన ఈ చిత్రం ప్రతి తల్లీ, తండ్రీ చూసి తీరాలి. నిర్మాత పి. మల్లికార్జునరావు ఉత్సాహాభిరుచికి ఉదాహరణ కాగల 'ఇంటి గౌరవం' నవయుగ విడుదల.

—సికరాజు

'ఆరాధన' రజతోత్సవం

శక్తి సామంత నిర్మించిన 'ఆరాధన' హిందీ చిత్రం మద్రాసులో రజతోత్సవం జరుపుకున్నది. ఈ సందర్భంగా నటీనటులు, టెక్నీషియన్లు కలిసి పత్రికా విలేఖరులకు ఒక విందు ఏర్పాటు చేశారు. శక్తిసామంత మాట్లాడుతూ—'ఆరాధన' కథని రచయిత సచిన్ భౌమిక్ పదేళ్ల క్రితం తమ వద్దకి తెచ్చారని, తర్వాత చాలమంది ప్రొడ్యూసర్లు కూడా దానిని నిరాకరించారని, చివరికి తనే మళ్లీ పునరాలోచించుకుని చిత్ర నిర్మాణానికి పూనుకున్నామని తెలియపరిచారు. ఇది ఉదాహరణగా తీసుకుంటే ఎన్ని సిల్వర్‌జూబిలీ కథలు చీకటిలో వున్నాయో అర్థమవుతుంది! అందులో కథానాయకుడుగా నటించి ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్న రాజేష్ ఖన్నా మాట్లాడుతూ—

సినిమా

టీమ్‌వర్క్ చిత్రం విజయవంతమవడానికి ముఖ్య కారణమన్నారు. హంసా పిక్చర్స్ భాభూభాయ్ నటీ నటులను టెక్నీషియన్లను పరిచయం చేశారు. ఆ సాయంత్రము హోటల్ అశోకాలో జరిగిన ఫంక్షన్‌లో మద్రాసు గవర్నరు సర్దార్ ఉజ్జల్‌సింగ్ షీల్డులను బహూకరించారు. ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షులు శ్రీ ఎ. ఎల్. శ్రీనివాసన్ సభకి అధ్యక్షత వహించారు.

సిల్వర్‌జూబిలీ చేసుకున్న ఈ చిత్రం ఇంకా 'లిటిల్ ఆనంద్'లో హౌస్‌ఫుల్‌గా నడుస్తుందీ అంటే - అదే ఆ చిత్రం గొప్పతనానికి నిదర్శనం —సి.

హిందీలో కథానాయకుడు

'కథానాయకుడు' చిత్రం తెలుగులో ప్రజాదరణ పొంది, 'నమ్‌నాడు'గా తమిళ ప్రజలను మెప్పించింది. ఇప్పుడు హిందీ ప్రేక్షకులకు దర్శనమివ్వబోతూంది. ఒరిం



'ఇద్దరమ్మాయిలు'లో నాగేశ్వరరావు, వాణిశ్రీ

సినిమా

పేక్ పిక్చర్స్ నిర్మిస్తున్న హిందీ 'కథానాయకుడు' చిత్రంలో ముంతాజ్, రాజేష్ ఖన్నా తెలుగులో జయలలిత, రామారావుగార్లు ధరించిన పాత్రల్లో కనిపిస్తారు. తమిళ వెర్షనుకు దర్శకత్వం నెరపిన జంబుగారే హిందీ చిత్రాన్నికూడా డైరెక్టు చేస్తున్నారు. మద్రాసు విజయస్టుడియోలో షూటింగు జరుగుతూ ఉంది.

* * *

ఇటీవలే 'రాక్షిరాణి' రష్ చూసాను. చూసినవారందరికీ నచ్చిన అంశాలు మూడు. కె. ఎస్. ఆర్. దాసు టేకింగ్+కృష్ణప్ప కెమెరావర్క్, విజయలలిత వెరైటీ యాక్టింగు. ఈ చిత్రంలో హీరోగా నటించిన విజయచంద్ర క్రయిం చిత్రాలకు బాగా సరిపోయాడనిపించింది. ఈ చిత్రానికి ఆట్లూరి శేషగిరిరావు నిర్మాత సత్యం సంగీత సారథి.

గెస్టుగా కృష్ణకుమారి

మాతాపిక్చర్స్ నిర్మిస్తున్న 'పెద్దలు మారాలి' చిత్రంలో కృష్ణకుమారి, జగ్గయ్యగార్లు అతిథిపాత్రల్లో కనిపిస్తారు. కృష్ణకుమారిని చాలాకాలం తర్వాత మళ్లీ తెరపై మనం చూడబోతున్నాం.



'ఒకే కుటుంబం'లో రాజశ్రీ, లక్ష్మి

బిజీ డాలీ

దక్షిణ భారత చిత్ర రంగంలో ఇప్పుడు అందరికన్నా బిజీగా వున్న ఆర్టిస్టు ఎవరో తెలుసా? మూడు సంవత్సరాల ముద్దుల పాపాయి డాలీయే. ఈ పాపలేని చిత్రం లేదనొచ్చు. ఏసెట్టుకెళ్లినా డాలీని చూస్తున్నాను. ఇంత చిన్న వయస్సులో ఎంతనేర్పు, ఏంత ఓర్పు, ఎంత ట్యాలెంటు? ప్రస్తుతం డాలీ 'పవిత్ర బంధం' మాధవీ ఆర్టు ప్రొడక్షన్స్, విజయ—సురేష్ కంబైన్స్, సెల్విపిక్చర్స్‌వారి చిత్రాల్లో నటిస్తూంది. ఈ పాపకు ఆగస్టు 7 వ వాహినీలో పుట్టినరోజు పండుగ మహా వైభవంగా జరిగింది.

దర్శకుని కుమార్తె వివాహం

మద్రాసు అబాట్స్బరీ భవనం ఆగస్టు 6న గ్లామర్ ప్రపంచంగా విరాజిల్లింది. చలనచిత్రపరిశ్రమ అక్కడికి తరలివచ్చింది. పందలకొద్దీ కార్లు, వేల సంఖ్యలో ప్రజలు అక్కడ సమావేశమయ్యారు. ఏమిటి విశేషం? అని మీకు తెలియాలిగా. ప్రముఖసినీదర్శకుని కుమార్తె పెండ్లి సంరంభమే ఆ దర్శకుడు మనందరికీ చిరపరిచితుడే 'ఇల్లరికం' చిత్ర దర్శకుడయిన శ్రీతాతినేని ప్రకాశరావే. ఆయన హిందీ మార్కెట్టులో టాప్ డైరెక్టరుగా ప్రకాశిస్తున్నారు. అందుకే ఆయన కూతురి వివాహానికి హిందీ, తమిళ, ఆంధ్ర, కన్నడ, మళయాలచిత్ర రంగప్రముఖులు, మద్రాసు ముఖ్యమంత్రి, పాత్రికేయులు నగరంలోని తదితర పెద్దలు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

శ్రీ ప్రకాశరావు కుమార్తె సౌ. లీలకు ఎం. ఏ (ఫైనల్), శ్రీ సి. అప్పయ్య చౌదరి (బృందావన్ హోటల్, హైదరాబాదు) కుమారుడు చి సుభాకరరావుకు (ఎం. బి. బి, ఎస్ డి. పిహెచ్. ఎం. డి ఫైనల్)

ఆరవతేదీ నేకవన మూడు నాలుగుగంటల మధ్య వివాహం వైభవంగా జరిగింది. ఆనాటి సాయంకాలం చలపతిరావుగారి సంగీతం, వేణు మాధవ్ మిమిక్రీ, రాగిణి నృత్యం, షడ్రసోపేతమయిన విందు ఆహూతులను అలరించింది.


ప్రముఖ గాయకుల బొంబాయి పయనం

ప్రముఖ నేపథ్య గాయకులు సుశీల, బాలసుబ్రహ్మణ్యం, వసంతలు గత



బేబీ డాలీతో షావుకారు జానకి.

వారం బొంబాయికి వెళ్ళారు. నవశక్తి ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న 'జీవితచక్రం' చిత్రంలో వినిపించే కామెడీ డ్యూయెట్‌ను అఖిలభారత ప్రశస్తి పొందుతున్న శంకర్ జైకిషన్ల సంగీత సారథ్యంలో పాడి వచ్చారు. నిర్మాత గంగాధరరావును 'అక్కడ ట్రాక్ తీసి మద్రాసులో వాయిస్ మిక్స్ చేయొచ్చుగదా' అని ప్రశ్నించాను. బొంబాయిలో రికార్డింగు పి[illegible]



'ఎవరిని నమ్మాలి'లో హరనాథ్, రాజశ్రీ.

మద్రాసులో వరిపడదు. అక్కడ నాలుగు వాల్యూలున్నాయి. ఇక్కడ రెండేవున్నాయి. అందువల్ల ట్రాన్స్‌పోజ్ చేసేప్పుడు కాస్త వ్యత్యాసం వస్తుందనే అభిప్రాయమే నన్ను అక్కడే రికార్డు చేయించడానికి పురికొల్పింది' అని చెపుతూ బొంబాయిలో మనవాళ్ళు పాడిన పాటను విని పించారు. ఆ పాటను వింటుంటే మన మనస్సులో ఏదో చెప్పలేని ఆనందం యేర్పడి తీరుతుంది. కవి నారాయణరెడ్డి వ్రాసిన ఆపాటను పిక్చరులో పద్మనాభం, శ్యామలపై చిత్రీకరిస్తారు.

సినిమా

పద్మనాభం: సువ్వీ, సువ్వీ, సువ్వీ,
సువ్వీ, చూడే వోలమ్మీ
మువ్వే కావాలిన్నా! హాయో! హాయో!
శ్యామల: సువ్వీ, సువ్వీ, సువ్వీ,
సువ్వీ, చూడర చిన్నోడా!
మువ్వే కావాలిరా! హాయో! హాయో!

ఈ చిత్రం మూడు వంతులు పూర్తయింది. ముఖ్య పాత్రలను ఎస్వీ రామారావు, వాణిశ్రీ, శారద, రేలంగి, రమణారెడ్డి, హేమలత, శ్రీరంజని పోషిస్తున్నారు. నవశక్తి యూనిట్ రూపొందించిన కథకు ఆత్రేయ, విద్వాన్ కణ్వశ్రీలు మాటలను సమకూర్చారు. ఈ చిత్రాన్ని పి. ఎస్. రావ్ డైరెక్టు చేస్తున్నారు.

వ్రతభంగంచేసిన వనిత

హీరో నాగేశ్వరరావుకు విద్యా సంస్థలకు విరాళా లివ్వడం, పేద విద్యార్థులకు ఉపకార వేతనాలను యేర్పాటు చెయ్యడం అలవాటు అని మనందరికి తెలుసు ఆయనకు ఒక ఆప్తమిత్రుడు వున్నాడు.

మీకు తెలుసా?

తమిళ హాస్య నటి మనోరమకు భూపతి అని ఒక కుమారుడు వున్నాడు. అతడు క్రికెట్టు ప్రియుడు. అందుకని ఆమె తన కొడుకును 'హాయ్ క్రికెట్ భూపీ' అని పిలుస్తుందట.

ప్రముఖ విద్వాంస చిన్నప్పదేవర్ ఒక సింహాన్ని పెంచుతున్నారు. దానికి ఆహారంగా పదిసేర్ల ఆవు పాలును యిస్తున్నారట.

హిందీ నటుడు రాజేంద్రకుమార్ భార్య శుక్లాకు పేకాటలో ఎప్పుడూ విన్నింగ్ హ్యాండ్ అట.

ప్రేమ్‌నజీర్, షీలా జంటగా యింతవరకు 70 చిత్రాల్లో నటించినా, మలయాళ ప్రేక్షకులకు వాళ్ళ చిత్రాలపై బోర్ కలగడం లేదు ఎందుకో!

ఆయన యెవరో కాదు 'పసిడి మనసులు' హీరో శోభన్‌బాబే తన స్నేహితుడ్ని తన డబ్బుతో అక్కినేని చదివించారు. శోభన్‌బాబుకు ఆడవాళ్ళంటే చెడ్డసిగ్గు! వాళ్ళను చూస్తే ఆమడదూరం తొలగి వుంటాడు. తను యావజ్జీవితం బ్రహ్మచారిగా వుంటానని ప్రతిజ్ఞ చెయ్యడాన్ని పల్లెపుల మిఠారి వాణిశ్రీ వినింది. అతనికి వ్రతభంగం చెయ్యడానికి పూనుకుంది. ఒకరోజు శోభన్ ఒంటరిగా

సినిమా డైరీ

- శ్రీస్వరాజ్యలక్ష్మి ప్రొడక్షన్స్‌వారి చిత్రానికి "రైతేరాజు" అని పేరు పెట్టారు.
- మాతాపిక్చర్స్‌వారి "పెద్దలు మారాలి" చిత్రంలో హీరోగా కృష్ణ నటిస్తున్నారు.
- విజయరాణి కంబైన్స్‌లో లక్ష్మి నాయికగా హీరో కృష్ణ ప్రక్కన ప్రప్రథమంగా నటిస్తోంది.
- శ్రీపద్మావతి ఫిలింస్ వారి అవుట్‌డోర్ షూటింగు నంద్యాలలో జరిగింది. ఈ చిత్రానికి దర్శకుడు మల్లికార్జునరావు.
- మాధవీ కంబైన్స్ నిర్మిస్తున్న చిత్రం సగానికి పైగా పూర్తయింది. తాతినేనిరామారావు దర్శకుడు. హీరో నాగేశ్వరరావుకు తల్లి తండ్రులుగా అంజలీదేవి, జగ్గయ్యలు నటిస్తున్నారు.
- ఉత్తమచిత్ర వారి షూటింగు సారథి స్టుడియోలో ఆగస్టు 1 నుండి 16 వరకు ప్రత్యగాత్మ దర్శకత్వంలో జరిగింది. ఈషెడ్యూలుతో చిత్రంపూర్తయినట్లే. ఈ చిత్రానికి "మనసూ—మాంగల్యం" అని పేరు పెట్టారు.

మీకు ఏ కారణము వల్ల తల నొప్పి వచ్చినా అది ఒకే ఒక సారిడన్‌తో మటుమాయమై పోతుంది

ఒకే ఒక సారిడన్ నొప్పిని త్వరగా పోగొట్టుతుంది. అంతేగాక, అందులో వున్న ప్రత్యేక పదార్థముల వలన సారిడన్ తల నొప్పి, ఒంటి నొప్పి లేక పళ్ల నొప్పితోబాటు కలిగే భారమును పోగొట్టును మరియు మీకు హాయి నవోత్సాహమును కలిగించును. అదే సారిడన్ ప్రత్యేకత!

సారిడన్

'రోష్'



HTA-VT 8481 'రోష్' తయారీ ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్లాస్ లిమిటెడ్

సెన్సారు విధానాలపట్ల ఆందోళన!

సెన్సారు బోర్డువారి కొత్త విధానాలపట్ల పలువురు నిర్మాతలు ఆందోళన వెలిబుచ్చుతున్నారు. ఇటీవల విడుదలయిన 'ఇంటి గౌరవం', త్వరలో విడుదలకాబోతున్న 'ఆడజన్మ' చిత్రాలు—సెన్సారు కత్తెరకు విశేషంగా గురికాబడినట్లు తెలుస్తున్నది. ఈ రెండు చిత్రాలలోను నృత్యం చేసిన ఇద్దరు నర్తకీమణుల (విజయలలిత, జ్యోతిలక్ష్మి గారు) దుస్తుల అభ్యంతరం చెప్పారుట! రీ షూట్ చెయ్యమన్నారుట! 'ఇదివరలో ఇలాంటి దుస్తులలో నృత్యాలు అనేక చిత్రాల్లో వచ్చాయి. ఇపుడు కొత్తగా యీ ఆక్షేపణ ఏమిటి, రీ—షూట్ చెయ్యమంటే మాటలా?' అంటూ పరిశ్రమలోని పలువురూ పలురకాలుగా అనుకుంటున్నారు.

దుస్తుల విషయంలోనే కాదు; సైట్‌లో కూడా అభ్యంతరం తెలిపారని దర్శకుడు శ్రీ బి. ఎస్. మూర్తి చెప్పారు. ఇంటి గౌరవం, ఆడజన్మ—కుటుంబ కథా చిత్రాలు. వాటిలో ఎంటర్‌టెయిన్‌మెంటు పార్ట్ కోసం ఒక్క నృత్యం ప్రవేశపెట్టి ఉండచ్చు. ఆ చిత్రాలలోని నృత్యాల దుస్తులకే అంత అభ్యంతరం చెబితే—ఇక యీ కొత్త సెన్సారు విధానాలు క్రయిమ్ చిత్రాలు తీసేవారికి గొడ్డలిపెట్టుగా ఉండగలవని అనుకుంటున్నారు. క్రయిమ్ చిత్రాలు తీస్తున్నవారు యీ పరిస్థితికి భయపడుతున్నారు.

'ఈ తరహాకు చెందిన చిత్రాలలో నృత్యాలు, ఫైట్స్ ఎంతో ప్రాముఖ్యాన్ని కలిగి ఉంటాయి. అవి కాస్తా సెన్సారువారి కత్తెరకు గురి కాబడితే—ఇక ఆ చిత్రాలలో చూడటానికి ఏం మిగులుతుంది?... కొత్తగా మొదలు పెట్టేవారయితే మానుకుంటారు గాని, నిర్మాణం పూర్తి కావస్తున్న కొన్ని క్రయిమ్ చిత్రాల మాటేమిటి?' అని ఆందోళన చెందుతున్నారు.

* * *

ఇటీవల 'ఆరాధన' చిత్రానికి జూబ్లీ ఫంక్షన్ జరిగిన సందర్భంలో ఆ చిత్ర నిర్మాత, దర్శకుడు శక్తి సామంతా మద్రాసు వచ్చినపుడు మాట్లాడుతూ 'చిత్రాలలో వాస్తవికత ఉండాలి. సెంటిమెంటు పేరుతో నాటకీయతను ఎక్కువగా ప్రవేశపెట్టకూడదు. సహజత్వం ఉట్టిపడాలి. అందుకే 'ఆరాధన' జూబ్లీ చేసుకుంది' అన్నారు...వాస్తవికత ఉట్టిపడే విధంగా స్నాన దృశ్యాలను తీసినా, పోష్ హోటల్స్‌లో ప్రజల వినోదార్థం ఏర్పాటు చేసే స్ట్రిప్‌టీజ్ నృత్యాలను (సరిగ్గా అదే విధంగా) చిత్రీకరించినా—దక్షిణాదిన సెన్సారు అనుమతించదు శక్తి సాబ్!

* * *

'ఒక భాషకు ఒకలాగ, ఒక ప్రాంతానికి ఒక విధంగాను సెన్సారు చేయరాదు. అన్ని భాషల చిత్రాలకీ సెన్సారు పద్ధతులు ఒకేలా ఉండటం సముచితం.' అంటూ ప్రసిద్ధ నటుడు, దర్శకుడు, నిర్మాత అయిన శ్రీ ఎం. జి. ఆర్—సెన్సారు విధానాలపట్ల తమ అసమ్మతిని తెలియజేసినట్లు 'చిత్రాలయ' (14—8—70) వార పత్రిక పేర్కొన్నది.

—మోహన్ కుమార్

వాణిశ్రీ యెదుట వద్దాడు. ఆమె ఇదే అదను అనుకుంది. ఏం చేసిందో తెలుసా! కవి ఆరుద్ర కలం చిందించిన భావాన్ని గాయని సుశీల ఇలా పాడింది.


'హో మిష్టర్ బ్రహ్మచారి
ఒకటో రకం బ్రహ్మచారి
నా వోర వోర చూపులో
వయ్యారాల కైపులో
పడగానే అవుతావు సంసారి'

అంటూ శోభన్‌బాబును ముప్పు తిప్పలు పెట్టి మూడుచెరువుల నీళ్లను త్రాగించింది. ఇదంతా ప్రొడ్యూసర్స్ కంబైన్స్ వారి 'ఇద్దరమ్మాయిలు' చిత్రంలో కనిపిస్తుంది. ఈ చిత్రానికి ఎస్. ఆర్. పుట్టన్న దర్శకత్వాన్ని, మహదేవన్ సంగీతాన్ని, మారుతీరావు ఛాయా గ్రహణాన్ని నిర్వహిస్తున్నారు. ఈ చిత్రంలో వాణిశ్రీ ద్విపాత్రాభినయం ఒక హైలైటు. హీరో నాగేశ్వరరావు ఇరవై సంవత్సరాల యువకుడిలాగా కనిపించడం మరొక హైలైటు. కలర్‌లో నిర్మింపబడడం మూడో హైలైటు. ఈ చిత్రానికి డి. వి. నరసరాజు సంభాషణలను సమకూర్చారు. ముఖ్యపాత్రలను అక్కినేని, ఎస్వీ రంగారావు, గుమ్మడి, నాగయ్య, రాజబాబు, వాణిశ్రీ, రుక్మిణి, సూర్యకాంతం, రమాప్రభలు ధరించారు. సెప్టెంబరులో సవయుగ విడుదలచేస్తారు.

* * *

ఒకప్రక్క జానపద చిత్రాలను ప్రజలు వద్దంటున్నా, కొంతమంది నిర్మాతలు ధైర్యంగా జానపద కథలను నిర్మించడం మనం గమనిస్తూనే వున్నాం. ఈ కథలు విజయవంతమయితే, మరికొందరు మళ్ళా జానపదాలకు ఎగబడతారు. ఏ కథ అయినా ఎప్పుడు వచ్చినా, ఆ చిత్రంయొక్క జాతకం ఆ నిర్మాత అదృష్టంపైన, ప్రజల అభిమానంపైన ఆధారపడి వుంటుంది. ప్రస్తుతం కాంతారావు హీరోగా నటిస్తున్న రెండు జానపద చిత్రాలు విడుదలకు వురకలు వేస్తున్నాయి,

—శ్రీనివాస్


Ramalaa Arts
బి.యస్.మూవీస్
పచ్చని సంసారం
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం:పి.లక్ష్మీదీపక్ - నిర్మాత:బి.నారాయణ
సంగీతం:కోదండపాణి ఫొటోగ్రఫీ:యస్.వెంకటరత్నం
లక్ష్మీ పిలింస్
LAKSHMI

పుస్తకాలు

అంబేడ్కర్ ప్రసంగాలు సంపుటి - 1

బుద్ధుడు కారల్ మార్క్స్, ధర్మదీక్ష—అనువాద తారకం. ప్రచురణ—డాక్టరు అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ, హైదరాబాద్, వెల 0—50 పైసలు.

భారతదేశంలో బౌద్ధమతం దాని అభ్యుదయమూ, పతనమూ, బౌద్ధ మతమూ—కమ్యూనిజమూ, మహాదీక్ష సందర్భంగా....అనే శీర్షికలను డాక్టరు అంబేడ్కర్ ఆంగ్లంలో చేసిన ప్రసంగాలు—తెలుగులో వ్రాసిన వ్యాసాలున్నవి. భారతదేశంలోని మేధావులలో ఒకరయిన డాక్టరు అంబేడ్కర్ దృష్టి విశిష్టమయింది. సమస్యలను హేతువాదదృష్టితో సమూలంగా పరిశీలించగలిగిన మేధావి డాక్టరు అంబేడ్కర్. అందుకు కొన్ని ఉదాహరణలు.

"ప్రాతిపదిక తెలుసుకోవడంకోసం బౌద్ధులు కారల్ మార్క్స్ దగ్గరకు వెళ్ళనక్కరలేదు. పునాది అనేది చక్కగా వేసివుంటేడనే వున్నది. 'ధర్మచక్ర ప్రవర్తన" సూత్రంతో బుద్ధుడు తన మొదటి ఉపదేశం ప్రారంభించాడు. అందుకని కారల్‌మార్క్స్ అంటే ఆకర్షింపబడిన వారందరికీ ధర్మ చక్ర ప్రవర్తన సూత్రం పరిశీలించమని మనవి చేస్తున్నాను.....ప్రజలు బాధతో జీవిస్తున్నారనే జీవిత సత్యంపై ఆయన దృష్టి నిలిపాడు. అందువల్ల మార్క్సిజంలో లేదా కమ్యూనిజంలో వున్నదంతా బౌద్ధమతంలో ఉంది. ఇదంతా మార్క్స్ పుట్టుకపూర్వం 2,400 సంవత్సరముల క్రితమే బుద్ధుడు చెప్పియున్నాడు.

'ఆస్తి విషయానికి సంబంధించినంతవరకు బుద్ధుడు చెప్పిన సిద్ధాంతానికీ కారల్ మార్క్స్ బోధించిన సిద్ధాంతానికీ మళ్ళీ చాలా దగ్గర సంబంధం మీకు కనిపిస్తుంది" [9 వ పుట]

'కమ్యూనిజంని తీసుకు రావడానికి [అంటే నా ఉద్దేశంలో దుఃఖం ఉన్నదని గ్రహించడం, ఆస్తిని లేకుండా చేయడం] కమ్యూనిస్టులు ఉపయోగించాలనుకునే విధానం హింస, ఎదురు నిలిచేవారిని చంపివేయడం. బుద్ధుడికి, కారల్ మార్క్స్‌కి మధ్య ప్రాథమికమైన వ్యత్యాసం ఇక్కడే వున్నది. బోధన నైతికశిక్షణ ద్వారా, ప్రేమద్వారా, ప్రజలు ఆదర్శాలను అవలంబించేలా చేయడం బౌద్ధ మతవిధానం. అధికారం కాదు—ప్రేమేదేన్నయినా జయించగలదనే సిద్ధాంతాన్ని ఎదుటివానికి ఉపదేశించడం ద్వారా అతన్ని జయించాలని చూస్తాడు బుద్ధుడు.". [11 వ పుట].

'నా కమ్యూనిస్టు మిత్రుల్ని రెండు మూడు ప్రశ్నలడుగుతూండేవాణ్ణి ఎప్పుడూ.... కార్మిక నియంతృత్వం అనే దానిని వారు హింసద్వారా స్థాపిస్తారు.

'ప్రజలను పరిపాలించడానికి ఆ రకమైన నియంతృత్వం మంచి మార్గమని మీరు అంగీకరిస్తారా?" అని నేను వారిని అడిగినప్పుడు 'కాదు. నియంతృత్వం మేము ఇష్టపడం" అని అంటారు వారు. 'మరి ఎందుకు దానిని రానిస్తారు?" అని మనం అంటే 'ఇది మధ్యంతర కాలం. ఇందులో నియంతృత్వం వుండి తీరాలి" అని అంటారు. ఇంకా తర్కించి ఈ మధ్యంతర కాలం అనేది ఎంత కాలం వుంటుంది? ఎన్నాళ్ళు? ఇరవై ఏళ్ళా? యాభై ఏళ్ళా? ఏభై ఏళ్ళా?" అని అడిగితే దానికి సమాధానం రాదు.

'నియంతృత్వం అదృశ్యమయి పోయినప్పుడు ఏమి జరుగుతుంది? దాని స్థానంలో ఏమి జరుగుతూంది?....." దీని వారి దగ్గర సమాధానం లేదు [13 వ పుట]. ఈ ప్రశ్నకు ఇప్పుడయినా కమ్యూనిస్టులు సమాధానం చెబుతారా?

మతం అవసరం

'మానవాళి పురోగతికి మతం— మరీ స్పష్టంగా చెప్పాలంటే "ధర్మం" ఎంతో అవసరం. కారల్ మార్క్స్ అనుయాయులు కొందరు మతం నల్లమందు లాంటిదని నమ్ముతారు. ఈ కారల్ మార్క్స్ వ్యాఖ్యను పూర్తిగా అంగీకరించలేం". [30 వ పుట].

'ఉత్సాహం, ఉత్తేజం వుండాలంటే అందుకు చక్కటి ఆరోగ్యకరమైన మనస్సు కావాలి....

'దురదృష్టవశాత్తు, అసమానత్వం, అధర్మం, అనే ఆదర్శాల మీద నిర్మించబడిన హిందూ మతంలో ఉత్సాహాన్ని పెంపొందించుకునే అవకాశమే లేదు. [32 వ పుట].

'మానవాభ్యుదయానికి అనువైన ఉత్సాహపూరితమైన వాతావరణం లేకపోగా హిందూ మతంలో సమానత్వం లేదు. క్షత్రియుడి కంటే బ్రాహ్మణుడు ఎక్కువని, వైశ్యుడి కంటే క్షత్రియుడు ఎక్కువనీ, శూద్రుడి కంటే వైశ్యుడు ఎకురావని లెక్క. సర్వమానవ సమానత్వం మీద ఆధారపడి లేదు ఈ మతం [36 వ పుట.]

'హిందూమతం ఎవరినీ రక్షించ లేదు. హిందూ మతంలో ఎవరికీ మోక్షం లేదు. హిందూమత సూత్రాల ప్రకారం అగ్రవర్ణస్థులనబడే వారికే ప్రయోజనం లభించింది. నా వ్యాఖ్యానంలో అతిశయోక్తి ఏమీ లేదు. శూద్రులూ, అస్పృశ్యులూ యేమి బావుకున్నారు? [37 వ పుట].

'డబ్బున్న వాళ్ళకు మతం అనేది అవసరమా? కాదేమో? బహుశా కాదు. 40 వ పుట.]

'బౌద్ధమతానికి ప్రాతిపదిక ఏమిటి? జాగ్రత్తగా మీరు పరిశీలిస్తే హేతువు ప్రాతిపదికగా బౌద్ధమతం ఆవిర్భవించిందని తెలుస్తుంది. దేనినయినా గ్రహించే స్వభావం— అంటే మార్పుకు అనుకూలత. ఈ మతంలో వుంది. ఈ గుణం మరే మతంలోనూ లేదు. [45 వ పుట].

'బుద్ధుని కంటే కారల్‌మార్క్స్ ఎంతో వెనుకబడి వున్నాడని నేను నమ్ముతున్నాను. ఎందుకంటే మార్క్స్ పుట్టుకముందు సుమారు రెండువేల నాలుగు వందల ఏళ్ళ క్రితం బుద్ధుడు బయట పెట్టిన దానికంటే కొత్తగా మార్క్స్ ఏమీ చెప్ప లేదు [46 వ పుట].

ఇవన్నీ సర్వజనామోదమయిన అభిప్రాయాలు కాకపోవచ్చు. గానీ హేతువాదులూ, జిజ్ఞాసులూ పరిశీలించదగిన అంశాలే కదా!

—వి. ఎస్. అవధాని

ప్రత్యేక సంచిక

కరీంనగర్ జిల్లాపరిషత్ ద్వితీయ సాంస్కృతికోత్సవము సంచిక విద్యాసంబంధమైన వ్యాసాలు, కార్యకలాపాలు వున్నాయి.

ముగ్గురు మూర్తులు - 1

రచయిత మహేష్. ఆంధ్రసచిత్రవారపత్రికలో వరుసగా ప్రచురింపబడిన వ్యాససంపుటి. వెల: మూడు రూపాయలు. మహేష్, 13 శివజ్ఞానంరోడ్డు మద్రాసు—17.

తెలుగు వెలుగు

వ్రాతపత్రిక. సంపాదకుడు: కాశీభట్ల కృష్ణమూర్తి, సెక్టరు IV/830 రామకృష్ణాపురం, న్యూఢిల్లీ—22.

పిచ్చివాడు

నాటిక. రచయిత: శ్రీ సుంకర సత్యనారాయణ. వెల: రూపాయి. అరుణా పబ్లిషింగ్‌హౌస్, ఏలూరు రోడ్డు, విజయవాడ—2.

శ్రీ సత్యసాయి కథాసుధా

బొమ్మలకథలు. రచన: బొమ్మలు బి. వి. సత్యమూర్తి, వెల: రూపాయిన్నర. సనాతన సారథి కార్యాలయము, ప్రశాంతి నిలయం.

సర్వజ్ఞదర్శనము

ఆంధ్రానువాదము. రచయిత: శ్రీ బి. భీమరాజా. వెల: రెండురూపాయలు. ప్రకాశకులు: శ్రీ ఎల్. భీమకుమార్, బెంగుళూరు—12.

సరళి

త్రైమాస పత్రిక. రెండవ సంచిక. సంపాదకుడు: ఈశ్వర్. వెల: 75 పైసలు. 34, సామి పిళ్ళై వీధి, మూర్బై, మద్రాసు—7.

సుడిగాలి

నాటకం. రచయిత: శ్రీ ఆర్. వి. యస్. రామస్వామి. వెల: 2—50 పైసలు. కొండపల్లి వీర వెంకయ్య అండ్ సన్స్, రాజమండ్రి—1.

రసశ్రీ

మాసపత్రిక. ప్రధాన సంపాదకులు: వి. సి. ఆర్. కస్తూరి. గౌరవసంపాదకులు. శ్రీ సోమంచియజ్ఞన్న శాస్త్రి, వాగ్దేవు పతంజలి. వెల: 50 పైసలు. 25 ప్లాస్టిక్ చాంబర్స్, కార్నాక్‌రోడ్డు, క్రాఫోర్డ్ మార్కెట్, బొంబాయి—1.

(54 వ పేజీ తరువాయి)

జవాబు

రెండూ ఒకటే

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press; 6 & 7 Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

మన రంగస్థల చరిత్రలో మరపురాని మధుర ఘట్టం

సాంఘిక ఇతివృత్తాన్ని మొట్టమొదటిసారిగా

సంగీత నృత్య నాటకంగా మలచి

సగర్వంగా

శ్రీ నవకళానిలయం సమర్పించు



పైరుగాలి





ప్రదర్శన స్థలం:
రవీంద్రభారతి, హైదరాబాదు
తేది: **29-8-70**
సమయం: **రాత్రి 7గం**

నటీనటులు
ఆర్.వి. ప్రమీల
యల్. విజయలక్ష్మి
ఆర్. రాజేశ్వరి
పి.వి. రామారావు
జె. సీతారామయ్య
జె.బి. నరసింహారావు
వి. మధుసూదనరావు
కె. గోపాలకృష్ణ
మొదలగువారు

కళాదర్శకత్వం
సత్యమూర్తి
నిర్వహణ
పి.వి. రామారావు
జె.బి. నరసింహారావు
రచన, దర్శకత్వం
పి.వి. రాజేంద్రకుమార్

సంగీతం
ఓగిరాల నరసింహామూర్తి
నృత్య దర్శకత్వం
చిరంజీవి
నేపథ్యగానం
కె.బి.కె. మోహనరాజు
మానాప్రగడ నరసింహమూర్తి
బి. సీతారత్నం
కె. రామలక్ష్మి
పుష్పలత & **ఓగిరాల**
ఆర్కెస్ట్రా నిర్వహణ
ఎ. యస్. రామానుజులు
ఎ. నారాయణరావు


నేడే చూడండి!
రామ విజేతా ఫిలింస్
తల్లితండ్రులు
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: కె. బాబూరావు నిర్మాత: కె. ఎ. ప్రభాకర్
విడుదల: ఆంధ్ర: జోతీ. సీడెడ్: నవభారత్. నైజాం: ఉషా. మైసూర్: విజయా
JOTHEE
STUDIO Ketha